
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి ®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:256 హైదరాబాద్, మంగళవారం, 13 మే 2025 పేజీలు: 12 వెల: 1.00

# హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారండి..





హైదరాబాద్: మే 12: నానక్ రామ్ గూడలో సొనాటా సాఫ్ట్ వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ( సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి (మంత్రి శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించుకున్న సందర్భంగా యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక AIని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణ మన్నారు.

హైదరాబాద్ మహానగరం సాఫ్ట్‌వేర్ రంగంలో, లైఫ్ సైన్సెస్ రంగంలో ఇంకా అనేక రంగాల్లో జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)కు హబ్‌గా మారిందని, అలాగే AI-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, HCL టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే. పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు.

# రష్యా మరో ఆఫర్..

# భారత్‌కు ఎస్-500?

భారత గగనతల రక్షణ వ్యవస్థకు ఎస్-400 సిస్టమ్ కీలకంగా మారింది. పాక్ ప్రయోగించిన మిసైళ్లు, మొదలు అనేక గగనతల దాడులను ఎస్-400 సమర్థవంతంగా తిప్పికొట్టింది. అయితే, ఇంతకు మించిన సామర్థ్యం గల ఎస్-500 క్షిపణి విధ్వంసక వ్యవస్థను కూడా అందించేందుకు రష్యా ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. దేశీయంగా వీటిని తయారు చేద్దామని ప్రతిపాదించినట్టు సమాచారం.



ఎస్-400 కంటే ఎక్కువ సామర్థ్యంతో ఎస్-500ను రూపొందించారు.. నిపుణులు చెప్పేదాని ప్రకారం, బహుళ దశలు కలిగిన ఈ వ్యవస్థ శత్రుదేశ అస్త్రాలను ధ్వంసం చేయగలదు. అటు అంతరిక్షంలోని టార్గెట్స్ కూడా ధ్వంసం చేయగలదు. భూవాతావరణంలో వచ్చే దాదాపు అన్ని రకాల టార్గెట్స్‌ను నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం.

ఫైటర్‌జెట్స్, క్రూయిజ్ మిసైల్స్, హైపర్‌సానిక్ మిసైల్స్, శత్రుదేశ నిఘా శాటిలైట్స్‌ను కూడా తుత్తునియలు చేయగలదు. భూఉపరితలం నుంచి 200 కిలోమీటర్ల పైన ఉన్న టార్గెట్స్‌ను కూడా నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం. మొత్తం 600 కిలోమీటర్ల పరిధిలోని శత్రుదేశ మిసైళ్లు మొదలు విమానాల వరకూ ఏవీ దీని ధాటి ముందు నిలువలేవు. మాక్ 20 వేగంతో వస్తున్న 10 టార్గెట్స్‌ను ఏకకాలంలో ధ్వంసం చేయగల సత్తా దీనికి ఉంది.

ఎస్-500ను అల్మాజ్ ఆంటే సంస్థ డిజైన్ చేసింది. 2021లో దీన్ని రష్యా అంతరిక్ష భద్రతా దళంలో ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన తొలి రెజిమెంట్ ఇప్పటికే అందుబాటులో ఉంది. ఒక వేళ ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే భారత్ దీన్ని సరిహద్దు రాష్ట్రాలైన పంజాబ్, రాజస్థాన్, ఈశాన్య రాష్ట్రాలు, లద్దాఖ్ అరుణాచల్ ప్రదేశ్‌లతో పాటు తీర ప్రాంతాలై ముంబై, చెన్నై, వైజాగ్ నగరాలకు రక్షణగా మోహరించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా, పాక్ దాడులను తిప్పి కొట్టేందుకు వీలుగా వీటి మోహరింపు ఉంటుందని చెబుతున్నారు.

# ఆ లింక్స్ తో జాగ్రత్త

హైదరాబాద్, మే 12,

భారత్ పాక్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గినా భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు హైదరాబాద్ పోలీసులు. ముఖ్యంగా సైబర్ వార్ విషయంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. భారత పౌరులను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో పాక్ సైబర్ దాడులు చేస్తోందని నగర పోలీసులు తెలిపారు. కాబట్టి ప్రజలు, మరీ ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.పాక్ ఈ సైబర్ యుద్ధానికి మాల్వేర్‌లో 'డాన్స్ ఆఫ్ ది హిల్లరీ' అనే వైరస్‌ను వినియోగిస్తోంది. ఈ వైరస్‌ను వీడియో ఫైల్స్ లేదా డాక్యుమెంట్ రూపంలో పంపిస్తోంది. ఒకసారి ఇది యాక్టివేట్ అయితే మన మొబైల్స్, కంప్యూటర్స్ శత్రువుల ఆధీనంలోకి వెళ్లినట్టేనని హైదరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజల వ్యక్తిగత సమాచారంతో పాటు బ్యాంకింగ్ డేటాను చోరీ చేయడమే లక్ష్యంగా పాక్ ఈ సైబర్ అటాక్స్‌ను ప్లాన్ చేస్తోందని పోలీసులు అధికారులు చెబుతున్నారు. మాల్వేర్ అటాక్స్ ముప్పు ఉంటడంతో నగర పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. అనుమానాస్పద ఫైల్స్, లింక్స్, అటాచ్‌మెంట్స్ ఓపెన్ చేయొద్దని సూచించారు. మరీ ముఖ్యంగా .జీజూని, .వలీవ ఫైల్స్ ఓపెన్ చేయోద్దని చెబుతున్నారు. టెలిగ్రామ్, వాట్సాప్‌లో తెలియని నెంబర్స్ నుంచి లింక్స్ వస్తూ ఉంటాయి. అలాంటి వాటిని పట్టించుకోవద్దని సూచించారు.ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు మరిన్ని సూచనలు చేస్తున్నారు. తెలియని వ్యక్తులే కాదు.. తెలిసిన వ్యక్తుల నుంచి వచ్చే ఫార్వాడెడ్ లింక్స్ ఓపెన్ చేయొద్దు, వాటిని మళ్లీ ఫార్వాడ్ చేయొద్దని సూచించారు. మెసేజింగ్ యాప్‌ల ద్వారా వచ్చిన ంఖఐ ఫైల్‌లను ఇన్‌స్టాల్ చేస్తే ప్రమాదం కొని తెచ్చుకున్నట్టేనని హెచ్చరించారు. అత్యవసరం అనుకుంటే ఉనీనీణశ్రీవ ఖశ్రీజీఎ ూబినీతీవ లేదా అధికారిక యాప్ స్టోర్‌ల నుంచి మాత్రమే ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. ూఖలు కూడా ఎవరికీ షేర్ చేయొద్దని చెబుతున్నారు సైబర్ క్రైమ్ అధికారులు. ఇక వాట్సాప్ లో వచ్చే ఫోటోలు, వీడియోలు ఆటోమేటిక్‌గా డౌన్ లోడ్ అయ్యే సెట్టింగ్స్ ఆఫ్‌లో ఉంచుకోవాలని చెబుతున్నారు పోలీసులు. అనుమానాస్పదమైన లింక్స్, అటాచ్ మెంట్స్ వస్తే ఇఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని లో తెలియజేయాలని వినియోగదారులను హైదరాబాద్ పోలీసులు అలర్ట్ చేశారు.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత..

హైదరాబాద్: హైదరాబాద్ అడ్డాగా మరోసారి భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా నిందితులు వేర్వేరు దారుల్లో తరలిస్తునే ఉన్నారు. తాజాగా ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఇవాళ(సోమవారం) మీడియాకు ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. ఉప్పల్‌లో 106 కిలోల గంజాయి సీజ్ చేసుకున్నామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఉప్పల్ హెచ్‌సీఎల్ ప్రాంతంలో ఒక గోదాంలో నిందితులు గంజాయి నిల్వ చేశారని చెప్పారు.పక్కా సమాచారంతో గంజాయి సీజ్ చేశామని.. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. 106 కేజీల గంజాయిని 56 ప్యాకెట్‌లలో నిందితులు ప్యాక్ చేశారని అన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.53 లక్షలు ఉంటుందని తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌లో రెండు కేజీల గంజాయిని నింపారని చెప్పారు. ఈ కేసులో కట్ల వివేక్ రెడ్డి, మధు కిరణ్‌లను అరెస్టు చేశామని అన్నారు. వివేక్‌రెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి చెప్పారు.

ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారం మేరకు మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన రాంబాబును ప్రధాన నిందితుడిగా గుర్తించామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. రాంబాబు పరారీలో ఉన్నాడని.. అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు. రాంబాబు మల్కాన్‌గిరి నుంచి నిందితులకు గంజాయి పంపుతారని తెలిపారు. కట్ల వివేక్‌రెడ్డి, మధు కిరణ్ ఈ గంజాయిని హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు చేర వేస్తారని చెప్పుకొచ్చారు. తాను పంపిన గంజాయి స్టాక్‌ను క్లియర్ చేసినందుకుగాను రాంబాబు ఇద్దరు నిందితులకు రూ.50 వేలు ఇస్తాడని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు.రాంబాబును ఇంకా అదుపులోకి తీసుకోలేదని.. ఆయనను విచారించిన తర్వాత కీలక సమాచారం వెలుగులోకి వస్తుందని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. వివేక్‌పై ఆల్రెడీ రెండు కేసులు ఉన్నాయని.. రాంబాబుపై భద్రాచలంలో రెండు కేసులు ఉన్నాయని వివరించారు. మల్కాన్‌గిరి అటవి ప్రాంతంలో గంజాయిని ప్రత్యేకంగా ప్యాక్ చేస్తారని తెలిపారు. మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు వివిధ మార్గాల్లో గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నారని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు.

# ఈడీ తరహాలో హైడ్రా

హైదరాబాద్, మే 12, (



హైడ్రా.. ఈ పేరు మళ్లీ మారుమోగుతోంది. ఇటీవలే దీనికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా కూడా ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తుందని స్పష్టం చేశారు.హైదరాబాద్ నగరంలో కబ్జాలు చేస్తే.. కఠిన చర్యలు ఉంటాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పార్కులు కబ్జాచేస్తే.. ఈడీ తరహాలో వారి ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తామని హెచ్చరించారు. హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో నేరుగా కేసులు నమోదు చేయరన్న రంగనాథ్.. ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ జరిపిన తర్వాతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాంపల్లి ఏసీజే ప్రత్యేక కోర్టులో.. హైడ్రా కేసులను విచారణ చేస్తారని వివరించారు. కబ్జా చేసినట్టు నిరూపణ అయితే జైలు శిక్ష పడుతుందని.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 8వ తేదీన హైదరాబాద్‌లో మొట్టమొదటి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. దీన్ని ముఖ్యంగా చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఆస్తులు వంటి ముఖ్యమైన ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'పేద, బలహీన వర్గాల పట్ల మానవత్వం, దయతో వ్యవహరించాలి. అదే సమయంలో నీటి వనరులు, ప్రభుత్వ భూములపై అనధికారిక ఆక్రమణలను తొలగించాలి. పేదలకు సంబంధించిన కేసులను ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి' అని సీఎం సూచించారుహైడ్రా సిబ్బంది వినియోగం కోసం కొత్త వాహనాలను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో డీసీఎంలు, స్కార్పియో కార్లు, బైక్‌లు ఉన్నాయి. హైడ్రా కేవలం కూల్చివేతల సంస్థ కాదని, చట్టవిరుద్ధమైన ఆక్రమణల వల్ల నాలాలు మూసుకుపోవడం, స్వల్ప వర్షాలకే వరదలు రావడం వంటి సమస్యలను నివారించడానికి, ప్రజల ఆస్తులను రక్షించడానికి ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి వివరించారుహైదరాబాద్ నగరంలో వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ప్రజలు, ఆస్తులను రక్షించడానికి హైడ్రా త్వరగా స్పందిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్డీఎంఏ) వంటి ఇతర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటుంది. భవిష్యత్తులో సంభవించే విపత్తులను అంచనా వేయడానికి రిస్క్ అసెస్‌మెంట్ డేటాబేస్‌ను కూడా హైడ్రా నిర్వహిస్తుంది.నీటి నిలుపుదల, రోడ్లు దెబ్బతినడం, ఇతర విపత్తుల సమయంలోనూ హైడ్రా యాక్టివ్‌గా ఉంటుంది. ఆయా సమయాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి.. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటుంది. తద్వారా ట్రాఫిక్ జామ్‌లను తగ్గించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూస్తుంది. హైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం అని చాలామంది ప్రచారం చేస్తున్నారని.. కానీ హైడ్రా అనేక విధులు నిర్వర్తిస్తోందని అధికారులు వివరిస్తున్నారు.

=================

# యూపీలో డిఫెన్స్ కారిడార్

లక్నో, మే 12,

భారత్?పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ తన సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో, యూపీ డిఫెన్స్ కారిడార్‌లోని ఆరు నోడ్‌లలో ఒకటిగా, బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి తయారీ యూనిట్‌ను స్థాపించింది. రూ.300 కోట్ల పెట్టుబడితో నిర్మితమైన ఈ యూనిట్ ప్రారంభమైంది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ యూనిట్, రక్షణ రంగంలో స్వావలంబనను సాధించాలన్న భారత్ లక్ష్యానికి ఒక సంచలనాత్మక ముందడుగుగా పరిగణించబడుతోంది.లక్నోలోని ఈ బ్రహ్మోస్ తయారీ యూనిట్ నిర్మాణం కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో పూర్తయింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం, బ్రహ్మోస్ ఏరోస్పేస్ సమర్థతను ప్రదర్శిస్తుంది. డిసెంబర్ 2021లో ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ప్రాజెక్ట్ కోసం 80 హెక్టార్ల భూమిని ఉచితంగా కేటాయించింది.శ్రీహరి ప్రతాప్ షాహి ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను నిశితంగా పర్యవేక్షించి, రికార్డు సమయంలో పూర్తి చేసింది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణులతో పాటు ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తికి కూడా వేదికగా మారనుంది, లక్నోను రక్షణ తయారీ రంగంలో కొత్త గుర్తింపును సాధించే కేంద్రంగా నిలిపే అవకాశం ఉంది.బ్రహ్మోస్ క్షిపణి భారత్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రష్యాకు చెందిన ఎన్‌పీఓ మాషినోస్ట్రోయెని సంయుక్త సహకారంతో రూపొందిన అత్యంత శక్తివంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి. ఈ జాయింట్ వెంచర్‌లో భారత్ 50.5%, రష్యా 49.5% వాటాను కలిగి ఉంది, ఇది భారత ప్రభుత్వం విదేశీ ప్రభుత్వంతో చేపట్టిన తొలి రక్షణ సహకార సంస్థగా నిలిచింది. 'బ్రహ్మోస్' పేరు భారత్ యొక్క బ్రహ్మపుత్ర నది (బలం), రష్యా మోస్క్వా నది (శాంతి) నుంచి ఉద్భవించింది. 290?400 కిలోమీటర్ల పరిధి, మ్యాక్ 2.8 వేగం, 200?300 కిలోల వార్‌హెడ్‌తో, బ్రహ్మోస్ శత్రు రక్షణ వ్యవస్థలను ఛేదించగల సామర్థ్యంతో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన క్షిపణులలో ఒకటిగా పరిగణించబడుతుంది.భారత్?పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో, లక్నోలో బ్రహ్మోస్ యూనిట్ స్థాపన భారత్ జాతీయ భద్రతను బలోపేతం చేసే కీలక చర్యగా పరిగణించబడుతోంది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని వేగవంతం చేయడం ద్వారా భారత సైన్యం యొక్క సన్నద్ధతను మరింత పటిష్ఠం చేస్తుంది. అదనంగా, ఈ ప్రాజెక్ట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి ఊతం ఇస్తుంది. ఈ యూనిట్ సుమారు 500 మంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది, అలాగే వేలాది నైపుణ్యం కలిగిన, సాధారణ కార్మికులకు పరోక్ష ఉపాధిని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ యూపీలో ఏరోస్పేస్ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి, ఆధునిక తయారీ సాంకేతికతలను రాష్ట్రంలోకి తీసుకురావడానికి దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.లక్నోలోని బ్రహ్మోస్ యూనిట్ ఉత్తరప్రదేశ్‌లో అధునాతన రక్షణ తయారీ రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ యూనిట్ రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమలకు కొత్త ఊపును అందిస్తుంది. స్థానిక సంస్థలకు సాంకేతిక అభివృద్ధి, వ్యాపార అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా యూపీ డిఫెన్స్ కారిడార్ భారత్ యొక్క రక్షణ తయారీ రంగంలో కీలక కేంద్రంగా రూపొందుతోంది, ఇది జాతీయ భద్రత, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. అదనంగా, ఈ యూనిట్ భవిష్యత్తులో ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తిని కూడా చేపట్టే అవకాశం ఉంది, ఇది రాష్ట్రాన్ని రక్షణ ఆవిష్కరణల కేంద్రంగా మార్చవచ్చు.

# మిత్రులు ఎవరు... శత్రువులు ఎవరు

భారత్?పాకిస్థాన్ మధ్య జరిగిన పరిమిత యుద్ధం, ఆపరేషన్ సింధూర్, భారత్‌కు అనేక రాజకీయ, దౌత్యపరమైన సత్యాలను వెల్లడించింది. ఈ యుద్ధం భారత్‌కు తన సన్నిహిత మిత్రులు, దాగి ఉన్న శత్రువుల గురించి స్పష్టమైన అవగాహనను అందించింది. ముఖ్యంగా, భారత్ గతంలో ఆర్థిక, రాజకీయ సహాయం అందించిన టర్కీ, ఈ సంక్షోభంలో పాకిస్థాన్ వైపు చేరడం భారత్‌కు ఒక పెద్ద ఆఘాతంగా పరిగణించబడింది. అదే విధంగా, అజర్‌బైజాన్ కూడా పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం గమనార్హం. ఇది భారత పర్యాటకుల నుంచి గణనీయమైన ఆదాయాన్ని ఆర్జిస్తున్న దేశం. ఈ రెండు దేశాలు భారత ఆర్థిక సహాయాన్ని పొందుతూ పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం భారత దౌత్య విధానాలను పునర్విమర్శించేలా చేసింది. ఈ పరిమిత యుద్ధంలో చైనా పాకిస్థాన్‌కు మద్దతుగా నిలిచినప్పటికీ, దాని వైఖరి భారత్‌కు కొంత ఊరటనిచ్చింది. చైనా పాకిస్థాన్‌కు సరఫరా చేసిన ఆయుధాలు తక్కువ నాణ్యత (ః?గ్రేడ్) కలిగినవిగా ఉన్నాయని తెలిసింది. చైనా వద్ద అత్యాధునిక ఆయుధాలు ఉన్నప్పటికీ, వాటిని పాకిస్థాన్‌కు అందించకపోవడం వెనుక ఒక వ్యూహాత్మక ఆలోచన ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పాకిస్థాన్‌పై చైనాకు పూర్తి నమ్మకం లేకపోవడం, అలాగే అమెరికాతో పాకిస్థాన్ సంబంధాలను దృష్టిలో ఉంచుకుని, తన అత్యాధునిక సాంకేతికత బయటపడకుండా జాగ్రత్తపడిందని అంచనా. ఈ విషయం భారత్‌కు చైనా యొక్క నిజమైన ఉద్దేశాలను అర్థం చేసుకోవడానికి సహాయపడింది, దీని ఫలితంగా పాకిస్థాన్ యొక్క సైనిక సామర్థ్యం భారత్‌కు పెద్ద ముప్పుగా మారలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు అనుకూలంగా ఉంటారని భావించినప్పటికీ, ఈ యుద్ధంలో అమెరికా నిష్పక్షపాత వైఖరి భారత్‌కు కీలకమైన పాఠంగా నిలిచింది. ట్రంప్ పాకిస్థాన్‌కు అందించే ఆర్థిక సహాయంలో కోతలు విధించినప్పటికీ, యుద్ధ సమయంలో రెండు దేశాల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి సిద్ధపడ్డారు. ఈ వైఖరి భారత్‌కు అమెరికా దౌత్యపరమైన విధానాలను స్పష్టంగా అర్థం చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. ముఖ్యంగా కీలక సమయాల్లో అమెరికా తన స్వప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నడుచుకుంటుందని తెలిసింది. గతంలో జో బైడెన్ అధ్యక్షత్వంలో పాకిస్థాన్‌కు మరింత మొగ్గు చూపిన నేపథ్యంలో, ట్రంప్ ఈ వైఖరి భారత్‌కు ఊరటనిచ్చినప్పటికీ, అమెరికాపై అతిగా ఆధారపడకూడదనే సందేశాన్ని కూడా ఇచ్చింది. ఇక ఈ యుద్ధంపై జీ7 దేశాలు భారత్‌తో సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నప్పటికీ, ఈ యుద్ధంలో శాంతి స్థాపనకు పిలుపునివ్వడంతోపాటు నిష్పక్షపాతంగా వ్యవహరించాయి. ఇది భారత్‌కు అంతర్జాతీయ రాజకీయాల్లో సమతుల్యతను అర్థం చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. అయితే, ఒక సానుకూల అంశం ఏమిటంటే, ఏ ప్రముఖ ముస్లిం దేశం కూడా పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ఇవ్వలేదు. గత దశాబ్దంగా ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన విదేశీ యాత్రలు. దౌత్యపరమైన విధానాలు ఈ విషయంలో కీలక పాత్ర పోషించాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలతో భారత్ బలమైన సంబంధాలు ఈ సంక్షోభంలో పాకిస్థాన్‌ను ఒంటరిగా నిలబెట్టడంలో సహాయపడ్డాయి. ఈ పరిమిత యుద్ధం ద్వారా పాకిస్థాన్ సైనిక సామర్థ్యం, రాజకీయ వ్యూహాల గురించి ప్రపంచానికి స్పష్టమైన చిత్రం అందింది. 'సరుకు తక్కువ, చప్పుడు ఎక్కువ' అనే సామెత పాకిస్థాన్‌కు సరిగ్గా సరిపోతుందని ఈ యుద్ధం నిరూపించింది. యుద్ధ సమయంలో పాకిస్థాన్ ప్రచార యంత్రాంగం అతిశయోక్తి కథనాలను వ్యాప్తి చేసినప్పటికీ, దాని సైనిక చర్యలు భారత్‌కు తీవ్రమైన నష్టం కలిగించలేకపోయాయి. ఈ యుద్ధం పాకిస్థాన్ ఆర్థిక బలహీనతలను, సైనిక పరిమితులను, అంతర్జాతీయ ఒంటరితనాన్ని బహిర్గతం చేసింది. ఈ పరిణామాలు భారత్‌కు భవిష్యత్తులో పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో మరింత దృఢమైన వైఖరిని అవలంబించే అవకాశాన్ని ఇచ్చాయి యుద్ధం భారత్‌కు అనేక పాఠాలను నేర్పించింది. ముఖ్యంగా, దౌత్యపరమైన సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రక్షణ సామర్థ్యాలను మెరుగుపరచడం, అంతర్జాతీయ సమాజంలో తన ప్రభావాన్ని పెంచడం అవసరమని స్పష్టమైంది. భవిష్యత్తులో పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించినా లేదా సరిహద్దు ఉద్రిక్తతలను సృష్టించినా, భారత్ దృఢమైన సైనిక, దౌత్యపరమైన చర్యలతో స్పందించేందుకు సిద్ధంగా ఉంది. ఈ యుద్ధం భారత్‌కు తన శక్తిని ప్రదర్శించే అవకాశాన్ని ఇచ్చింది, అదే సమయంలో అంతర్జాతీయ రాజకీయాల్లో సమతుల్యతను నేర్చుకునే అవకాశాన్ని కూడా అందించింది.

# రాజకీయాలకు గల్లా ఫ్యామిలీ దూరమేనా


గుంటూరు, మే 12, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ లో గల్లా కుటుంబం రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్నట్లే కనిపిస్తుంది. ఇక ఆ కుటుంబం నుంచి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యే వారు కూడా కనిపించడం లేదు. గల్లా అరుణ కుమారి వృద్ధాప్యంతో ఆమె రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇక ఆమె కుమారుడు గల్లా జయదేవ్ కూడా గతంలో గుంటూరు ఎంపీగా రెండు సార్లు గెలిచి తర్వాత 2024 ఎన్నికలకు ముందు తాను రాజకీయాలకు కొంతకాలం విరామం ఇస్తున్నట్లు ప్రకటించారు. 2024 జరిగిన ఎన్నికల్లోనూ కూటమికి వీచిన బలమైన గాలిలో గల్లా జయదేవ్ ఖచ్చితంగా విజయం సాధించే వారు. మరోసారి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యేవారు. అంతా బాగుంటే కేంద్ర మంత్రిగా కూడా అయ్యేవారు. కానీ తనంతట తానే తప్పుకోవడంతో ఆయన స్థానంలో గుంటూరు ఎంపీగా పోటీ చేసి గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్రమంత్రి అయ్యారు. 2024 ఎన్నికలకు ముందు గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పారు. అయితే కొద్దికాలమేనని, తాను మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ఆయన తెలిపారు. వ్యాపారాలను గాడినపెట్టేందుకు వాటిని విస్తరించేందుకే గల్లా జయదేవ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు రాజకీయాల్లో ఉండి వ్యాపారాలు చూసుకోవడం కష్టమని భావించి ఆయన వ్యాపారాలకే ప్రాధాన్యత ఇచ్చారు. రాజకీయాల్లోకి ఎప్పుడైనా మళ్లీ ఎంట్రీ ఇవ్వవచ్చుని, వ్యాపారాలు ఒకసారి దెబ్బతింటే అన్ని రకాలుగా కోలుకోలేకుండా పోతామని ఆయన అంచనా వేసి ఈనిర్ణయం తీసుకున్నారు. ఆయన నిర్ణయంలో వాస్తవాలు చాలా ఉన్నాయనే అనుకోవాలి. కానీ ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చినా ఆయన పోటీచేయడానికి ఎక్కడా ఖాళీలేదు. గుంటూరు నియోజకవర్గానికి టీడీపీ నేతగా పెమ్మసాని చంద్రశేఖర్ వచ్చారు. ఆయన కూడా వ్యాపారవేత్త. ఎంపీలలోనే అత్యంత సంపన్నుడు కూడా. గుంటూరు జిల్లాకు స్థానికుడు. ఆర్థికంగా బలవంతుడు. ఇక గుంటూరు నియోజకవర్గం మాత్రం గల్లా జయదేవ్ చేతుల్లోకి మళ్లీ రాదన్నది కూడా అంతే వాస్తవం. పెమ్మసానిని కాదని గల్లా జయదేవ్ కు భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇచ్చే అవకాశం అస్సలు ఉండదు. అందుకే ఇక గుంటూరు నియోజకవర్గం గల్లా రాజకీయ డైరీ నుంచి కొట్టి వేయక తప్పదని ఆయనకు అర్థమయింది. అందుకే రాజకీయాలకు దూరంగా ఉన్నారు. పరిస్థితుల్లో గల్లా జయదేవ్ కు 2029 ఎన్నికల్లో ఏ నియోజకవర్గం ఖాళీ లేదు. కూటమి పార్టీలు మళ్లీ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండటంతో అన్ని ప్రధానమైన పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ ఆ పార్టీలకు చెందిన నేతలున్నారు. ఇక శాసనసభకు పోటీ చేసే ఆలోచన లేదు. వారి కుటుంబానికి అడ్డాగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో కూడా ఇప్పుడు పులవర్తి నాని ఉన్నారు. పైగా శాసనసభకు పోటీ చేసే ఆలోచనలో గల్లా జయదేవ్ లేరు. ఇక ఏదైనా ఛాన్స్ ఉంటే రాజ్యసభకు మాత్రమే ఆయన వెళ్లాల్సి ఉంటుంది. సామాజికవర్గం పరంగా చూసినా ఇప్పట్లో ఆఅవకాశం లేదన్నది కూడా అంతే నిజం. అందుకే గల్లా కుటుంబానికి రాజకీయానికి దాదాపుగా దూరమయినట్లేనన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.



# కేశినేని యూ టర్న్...

విజయవాడ, మే 12

బెజవాడ పాలిటిక్స్ మళ్లీ హీటెక్కుతున్నాయి. మాజీ ఎంపీ కేశినేని నాని తిరిగి యాక్టివ్ అవుతున్నారు. రాజకీయంగా ఆయన త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. తిరిగి వైసీపీలో యాక్టివ్ అవ్వాలని ఆయన యోచిస్తున్నారని సమాచారం. విజయవాడ పార్లమెంటుకు 2024, 2019 ఎన్నికల్లో గెలిచిన కేశినేని నానిని పార్టీ నాయకత్వం పక్కన పెట్టింది. ఆయన సోదరుడు కేశినేని చిన్నిని పార్టీలోకి తీసుకు వచ్చి మంచి స్థానం ఇచ్చింది. అయితే ఆగ్రహించిన కేశినేని నాని టీడీపీని వీడి వైసీపీలోకి వెళ్లిపోయారు 2024 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కేశినేని నాని సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే ఆయన తిరిగి రాజకీయంగా యాక్టివ్ అవుతున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. తనకు విజయవాడ అంటే ప్రేమ అని పిచ్చి అని కేశినేని నాని గతంలో ఒక సందర్భంలో తెలిపారు. విజయవాడ అంటే ప్రేమతోనే తాను రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ సేవ చేయడానికి ముందుంటానని తెలిపారు. అయితే సేవ చేయాలంటే రాజకీయాలు అవసరమని గుర్తించిన కేశినేని నాని త్వరలోనే తిరిగి వైసీపీ జెండా పట్టుకుని తిరిగే అవకాశాలున్నాయంటున్నారు. కేశినేని నాని రాజకీయంగా రీ ఎంట్రీ ఇవ్వాలంటూ ఆయన సన్నిహితులు కూడా వత్తిడి తెస్తున్నారు. పదేళ్ల పాటు అనుభవించిన దర్పం, రాజకీయానికి దూరం కావడం ఇష్టం లేని నాని తిరిగి ఫ్యాన్ వైపు చూస్తారంటున్నారుకేశినేని నాని తొలుత బీజేపీ చేరాలనుకున్నా కూటమిలో టీడీపీతో కలసి ఉండటంతో తనకు బెజవాడ టిక్కెట్ దొరకదని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. అందుకే బీజేపీ వైపు కాకుండా తిరిగి వైసీపీలోనే యాక్టివ్ కావాలని భావిస్తున్నారు. మంచి సమయం చూసుకుని ఆయన తిరిగి వైసీపీలో యాక్టివ్ అవుతారని బెజవాడలో టాక్ బలంగా వినిపిస్తుంది. కూటమి ప్రభుత్వం పై ఏడాది పాలనలో ఏర్పడిన అసంతృప్తి ఈసారి



తన గెలుపునకు ఖచ్చితంగా కారణమవుతుందని భావిస్తున్నారు. తనను నమ్ముకున్న వారికి కూడా న్యాయం చేయాలంటే రాజకీయాలలో కొనసాగాలని నిర్ణయించుకున్నారని, అందుకే త్వరలోనే కేశినేని భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడే అవకాశముందని తెలిసింది. అందుకే ట్రయల్ లో భాగంగా తన సోదరుడు, ప్రస్తుత విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై రోజూ ఆరోపణలు చేస్తున్నారు. నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ట్యాగ్ చేస్తూ రోజుకొక పోస్టు పెడుతున్నారు. విశాఖలో అర్సా సంస్థలకు భూముల కేటాయింపు నుంచి విమర్శలు మొదలుపెట్టిన కేశినేని నాని తాజాగా మద్యం కుంభకోణంలో కూడా చిన్ని ప్రమేయం ఉందన్నట్లు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఇదంతా తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి వచ్చిన స్క్రిప్ట్ అంటూ టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. అయినా వెనక్కు తగ్గని కేశినేని నాని విజయవాడ ఎంపీపైన, తన సోదరుడినే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుండటంతో బెజవాడ ఎంపీగా పోటీ చేయడానికేనని విశ్లేషకులు కూడా అంటున్నారు. మరి ఎప్పుడు ప్రకటన వస్తుందన్నది చూడాలి. ఈ నేపథ్యంలోనే బెజవాడ పాలిటిక్స్ హీటెక్కాయి.

# ఏపీ నుంచి అబుదాబికి...

విజయవాడ, మే 12


: ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు ప్రత్యేక విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర పౌర, విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. వీటిలో ఓ అంతర్జాతీయ సర్వీస్ కూడా ఉంది. విశాఖపట్నం – అబుదాబి మధ్య ఈ సర్వీస్ ప్రారంభమవుతుంది. జూన్ 13 నుంచి ఈ సర్వీస్ ప్రారంభం అవుతుంది. విశాఖపట్నం నుండి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని అబుదాబి ఎయిర్ పోర్టుకు ఈ సర్వీస్ ఉంటుంది. ఇండిగో ఎయిర్‌లైన్స్ నడిపే అంతర్జాతీయ సర్వీసు ఇది. ఈ విమానం వారంలో నాలుగు రోజులు నడుస్తుంది. ఈ సర్వీసు విశాఖపట్నాన్ని అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంతో అనుసంధానిస్తుంది, వ్యాపారం పర్యాటకాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంది. విశాఖపట్నం – భువనేశ్వర్ మధ్య మరో ఇండిగో సర్వీస్ ప్రారంభం కానుంది. జూన్ పన్నెండు నుంచి ఈ సర్వీస్ ప్రారంభిస్తారు. విశాఖపట్నం నుండి ఒడిశాలోని భువనేశ్వర్‌కు ఇండిగో ఎయిర్‌లైన్స్ కొత్త సర్వీసు రెండు తూర్పు భారత నగరాల మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది, విద్య, వ్యాపారం,పర్యాటకానికి ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు. విజయవాడ ఎయిర్ పోర్టు నుండి ఓ కొత్త సర్వీస్ ప్రారంభం కానుంది. జూన్ 2 విజయవాడ నుండి బెంగళూరుకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ నడిపే కొత్త సర్వీసు ప్రారంభమవుతుంది. ఈ సర్వీసు ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశ ఐటీ హబ్‌తో అనుసంధానిస్తుంది, వ్యాపార ప్రయాణికులకు , విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుంది. విశాఖ–విజయవాడ మధ్య సర్వీసులు పెద్దగా లేవని మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కారణమంగా విజయవాడ – విశాఖపట్నం మధ్య జూన్ 1 నుంచి ఓ సర్వీస్ ను ప్రారంభిస్తున్నారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ నడిపే ఉదయం విమాన సర్వీసు, విజయవాడ నుండి 7:15 ఒంటికి బయలుదేరి 8:25 ఒంటికి విశాఖపట్నంలో ల్యాండ్ అవుతుంది. తిరిగి విశాఖపట్నం నుండి 8:45 ఒంటికి బయలుదేరి 9:50 ఒంటికి విజయవాడ చేరుకుంటుంది. ఈ సర్వీసు రాష్ట్రంలోని రెండు కీలక నగరాల మధ్య వేగవంతమైన రవాణాను సులభతరం చేస్తుంది

స్తుంది

# మద్యం కుంభకోణంలో తవ్వేకొద్ది విస్తుపోయే నిజాలు

నెల్లూరు మే 12(

వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన వెంటనే సిఐడి ప్రాథమిక స్థాయి విచారణ చేపట్టింది. అటు తరువాత ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటయింది. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి దర్యాప్తు బృందం విచారణను కొనసాగించింది. దాదాపు 3,500 కోట్ల రూపాయల కుంభకోణం జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యంతో చాలామంది అనారోగ్యానికి గురైనట్లు నిపుణుల కమిటీ సంచలన నివేదిక ఇచ్చింది. కాలేయంతో పాటు నాడీ సంబంధిత వ్యాధులు భారీగా పెరిగాయని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ జరిగిందన్న ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈడి ఎంట్రీ ఇచ్చింది. సిట్ దర్యాప్తు నివేదిక అనుగుణంగా విచారణ చేపట్టేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణం పై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోంది. అదే సమయంలో నిపుణుల కమిటీ సైతం అప్పటి మద్యంతో జరిగిన అనారోగ్య అనర్థాలను గుర్తించే పనిలో పడింది. అయితే నిపుణుల విచారణలో సంచలన అంశాలు బయటపడ్డాయి. 2019 నూతన మద్యం పాలసీ అందుబాటులోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. అయితే ఈ దుకాణాల్లో లభించిన మద్యం తాగిన వారిలో కాలేయవ్యాధులు రెట్టింపు అయ్యాయి. సాధారణంగా మద్యం తాగితే కాలేయ వ్యాధులు సంక్రమిస్తుంటాయి. 2014 నుంచి 2019 మధ్య 14 వేల వరకు ఉన్న మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధులు.. 2019 తర్వాత రెట్టింపు అయ్యాయి. రికార్డు స్థాయిలో 29,369 కి పెరిగాయి. ఐదేళ్లతో పోలిస్తే ఏకంగా 100% రుగ్మతలు పెరిగాయి. నాడీ సంబంధిత వ్యాధుల పరిస్థితి కూడా అలానే ఉంది. ఏకంగా నాడీ వ్యాధులు 892 శాతానికి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. మద్యం తాగిన వారిలో 2014 నుంచి 2019 మధ్య నాడి సంబంధిత వ్యాధిగ్రస్తులు 1276 మంది ఉంటే.. 2019 తర్వాత ఆ సంఖ్య 12,663 కు చేరడం విస్మయ



పరుస్తోంది. కిడ్నీ వ్యాధులు, మానసిక రుగ్మతలకు అప్పటి మద్యం కారణమని తాజా విచారణలో వెల్లడయ్యింది. 2019 అక్టోబర్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం దుకాణాలను ప్రారంభించింది. అయితే అంతకుముందు అన్ని రకాల ప్రీమియం బ్రాండ్లు అందుబాటులో ఉండేవి. కానీ దేశంలో ఎక్కడా చూడని, వినని మద్యం బ్రాండ్లు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో లభించేవి. అప్పట్లో నాసిరకం మద్యం అమ్మకాలపై విపక్షాలు గట్టిగానే ప్రశ్నించాయి. కానీ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పెడచెవిన పెట్టింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మద్యం డిస్టలరీలన్నీ వైయస్సార్సీపీ నేతల వేనని ఆరోపణలు ఉన్నాయి. ఏ కంపెనీ కమిషన్లు ఎక్కువగా ముట్టచెబితే వాటి సరఫరాకు అప్పటి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేది. మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన రాజ్ కసిరెడ్డి నేతృత్వంలో అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు హైదరాబాదులో ఈ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రతి మద్యం సీసా పై 50 రూపాయల కు తగ్గకుండా కమిషన్లు దండుకున్నారని సిట్ దర్యాప్తులో తేలినట్లు తెలుస్తోంది. నాసిరకం మద్యం సరఫరా చేసి.. ప్రజారోగ్యానికి భంగం వాటిల్లినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. చాలా రుగ్మతలతో ప్రజలు చనిపోయారు. కానీ అవన్నీ నాసిరకం మద్యం వల్లేనని ఆరోపణలు వచ్చినా.. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కనీస స్థాయిలో కూడా స్పందించలేదు. ఇప్పటివరకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణ చేపట్టింది. విచారణలో తేలిన అంశాలను.. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈడి మరోసారి దర్యాప్తును ముమ్మరం చేసింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా దర్యాప్తులో పలు అంశాలపై దృష్టి పెట్టింది. అప్పట్లో జాతీయ ప్రీమియం బ్రాండ్లను పక్కనపెట్టి.. వైయస్సార్ కాంగ్రెస్ నేతలకు చెందిన కంపెనీల నుంచి, కమిషన్లు ఎక్కువగా ఇచ్చిన సంస్థల నుంచి మద్యం ఆర్డర్ చేసినట్లు పక్కా ఆధారాలు సేకరించినట్లు సమాచారం. జాతీయస్థాయిలో పేరుమోసిన ప్రీమియం మద్యం బ్రాండ్లను పక్కనపెట్టి.. ఆంధ్ర గోల్డ్ విస్కీ, గుడ్డు ఫ్రెండ్స్ విస్కీ, డేర్ హౌస్ బ్రాందీ, ఛాంపియన్ స్పెషల్ విస్కీ, హాట్స్ డిజైర్ విస్కీ వంటి కొత్త, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన ప్రాణులను నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేశారని తాజాగా తేలింది. కేవలం నాసిరకం మద్యంతో ఏపీ ప్రజల ఆరోగ్యానికి భంగం వాటిల్లిందని తెలియడం సంచలనం కలుగుతోంది. ఈడి ఎంట్రీ తో మద్యం కుంభకోణం లో అసలు సిసలైన నిజాలు వెలుగు చూసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# ఎండలకు అల్లాడిపోతున్న రామభక్తులు

భద్రాచలం ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం దక్షిణ అయోధ్యగా బాసిల్లుతోంది. వేసవి సెలవులు నేపథ్యంలో రాములవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకోవడానికి వస్తున్నారు. మే నెల ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండటంతో రామయ్య దర్శనానికి వచ్చిన భక్తుల పాదాలు మాత్రం నిప్పుల్లో నడుస్తున్నట్లు మారిన పరిస్థితులు నిశ్శబ్ద ఆవేదనగా మారాయి. దేవస్థానం పరిధిలో ప్రధాన మార్గాలలో కార్పెట్లు కేవలం పడమర మెట్ల నుండి అన్నదాన సత్రం వరకు మాత్రమే పరిమితం కావడంతో మిగిలిన మార్గాలలో భక్తులు కాలినడకన వెళ్లే సమయంలో తీవ్రమైన వేడి తాళలేక ఆగిపోవాల్సి వస్తుంది. ముఖ్యంగా ప్రసాదాల కౌంటర్ నుండి, అన్నదాత సత్రం అక్కడి నుండి పడమర మెట్లు వరకు నడవవలసిన భక్తులు కాలినడక నిప్పుల మీద నడుస్తున్నట్లు బాధను అనుభవిస్తున్నారు. మట్టి నేల, రాళ్లు, టైల్స్, అన్ని ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు ఈ వేడి నడకను తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారు. దేవస్థానం అధికారులు ఇప్పటికే కొంత మేరకు కార్పెట్లు వేసినప్పటికీ పూర్తి మార్గంలో ఏర్పాటు చేయాలని భక్తులు వేడుకుంటున్నారు.

# ఆర్థిక కష్టాల్లో పాకిస్తాన్

లాహోర్, మే 12,

ప్రస్తుత కాలంలో ఇంటర్నెట్ మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయింది. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియాను మనం ప్రతిరోజూ ఉపయోగిస్తాం. కానీ భారతదేశంలో ఇంటర్నెట్ చాలా చౌకగా లభిస్తుంది. అదే మన పొరుగు దేశం పాకిస్తాన్‌లో రెండింతల ధర పలుకుతుంది. ఆశ్చర్యంగా ఉంది కదూ? మరి పాకిస్తాన్‌లో ఇంటర్నెట్ ఎంత ఖరీదైనదో, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటివి వాడటానికి ఎంత ఖర్చవుతుందో వివరంగా తెలుసుకుందాం.పాకిస్తాన్‌లో 1 జీబీ ఇంటర్నెట్ డేటా సగటు ధర దాదాపు రూ.30. అదే భారతదేశంలో ఈ డేటా రూ.12–రూ.14కి లభిస్తుంది. అంటే పాకిస్తాన్‌లోని ప్రజలు వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి యాప్‌లను ఉపయోగించడానికి భారతదేశం కంటే రెండింతల కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు.పాకిస్తాన్‌లో ప్రతి ఒక్కరూ రోజుకు 1 జీబీ డేటాను ఉపయోగిస్తే నెలకు వారికి దాదాపు రూ.900 వరకు ఖర్చు అవుతుంది. అదే భారతదేశంలో ఈ ఖర్చు రూ.300–రూ.400లో ముగుస్తుంది. దీని కారణంగా పాకిస్తాన్‌లోని ప్రజలు సోషల్ మీడియా, వీడియో యాప్‌లను కొంచెం ఆలోచించి వాడుకుంటారు.భారతదేశమే కాకుండా, బంగ్లాదేశ్ కూడా పాకిస్తాన్ కంటే చౌకగా ఉంది. బంగ్లాదేశ్‌లో 1 జీబీ డేటా ధర దాదాపు రూ.26, ఇది పాకిస్తాన్ కంటే రూ.4 తక్కువ. దీని అర్థం దక్షిణ ఆసియాలో పాకిస్తాన్ అత్యంత ఖరీదైన ఇంటర్నెట్ ఉన్న దేశాలలో ఒకటి.పాకిస్తాన్‌లో ఖరీదైన ఇంటర్నెట్ ప్రభావం అక్కడి ప్రజలపై స్పష్టంగా కనిపిస్తుంది. అక్కడి చాలా మంది యువకులు ఆన్‌లైన్ క్లాసులు, ఫ్రీలాన్సింగ్ లేదా డిజిటల్ మార్కెటింగ్ వంటి పనులకు దూరంగా ఉంటున్నారు. ఎందుకంటే వారికి డేటా కొనడం కష్టంగా ఉంటుంది. అదే భారతదేశం వంటి దేశంలో చౌకైన ఇంటర్నెట్ డిజిటల్ ఇండియాను ప్రోత్సహిస్తోంది.అత్యంత చౌకైన ఇంటర్నెట్ ఎక్కడ లభిస్తుందో తెలుసా.. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత చౌకైన ఇంటర్నెట్ డేటా ఇజ్రాయెల్‌లో లభిస్తుంది. ఇక్కడ 1జీబీ డేటా సగటు ధర 0.04 యూఎస్ డాలర్లు (సుమారు రూ.3.42). రెండవ అత్యంత చౌకైన డేటా కలిగిన దేశం ఇటలీ. ఇటలీలో 1 జీబీ డేటా కేవలం రూ.9.91కి లభిస్తుంది.

# ఆపదల ఆదుకునే వారే నిజమైన దేవుళ్ళు.

కమాన్ పూర్

ఆపదల ఆదుకునే వారే నిజమైన దేవుళ్ళు అని కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు.కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రం వైష్ణవి అనే చిన్నారి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతుంది. వారిది పేద కుటుంబం కావడంతో వైష్ణవి తల్లి రమ్య సుధా.. వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారాగోని సతీష్ ను కోరారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు రూ,1, 33, 400 ల డబ్బులు జమ చేశారు. ఎస్. ఐ కొట్టె ప్రసాద్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బాధితురాలు తల్లికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ఐ కొట్టె ప్రసాద్ మాట్లాడుతూ.. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి వైద్య సహాయం కోసం ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికే చాలా కుటుంబాలకు అండగా నిలిచినట్లు ఇక పై ముందుకూడా మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులునారగోని సతీష్ గౌడ్ , జబ్బార్ ఖాన్,ఇనగంటి రోహిత్ రావు, మెడగోని విజయ్ గౌడ్, గుర్రం లక్ష్మిమల్లు, మల్యాల విజయ్ గౌడ్, నారగోని సరిత, గీసగోని శ్రీనివాస్ ,సయ్యద్ జాకీర్, ఎండి అఫ్సర్, చెన్నూరి అభిలాష్,పొన్నం రమేష్, కోలేటి మహేష్, నల్లెల్లి ఈశ్వర్, దయ్యాల రమేష్, సంద వంశీ, ఎండి అఫ్రోజ్ , సాజన్ పాటు తదితరులు పాల్గొన్నారు

# హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన యస్. సదానందం:

హుస్నాబాద్ మే 12

హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన యస్. సదానందం, మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కలసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపి. అభినందించి హుస్నాబాద్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు మరియు గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మరియు అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు.

ఏసిపి వ్యక్తిగత వివరాలు:

1996 బ్యాచ్, ఎస్ఐ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పనిచేయడం జరిగింది.

సీఐగా వరంగల్ పిటిసి, ఉట్నూర్, అదిలాబాద్ జిల్లాలో పనిచేయడం జరిగింది.

ఏసీపీగా ప్రమోషన్ పొంది కరీంనగర్ ఇంటలిజెన్స్ లో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని, సోమవారం హుస్నాబాద్ ఏసిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

==========================================

# మహానాడుకు తలనొప్పిగా మారిన తమ్ముళ్ల తగువులు

కడప, మే 12

తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు రంగం సిద్ధం అయింది. ఈసారి కడపలో మహానాడు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు ఊపు మీద ఉన్న తెలుగుదేశం పార్టీ జగన్మోహన్ రెడ్డికి ఓటమి రుచి చూపించింది. చివరకు ఆ కుటుంబానికి ఏకపక్షంగా అండగా నిలిచే కడప జిల్లాలో సైతం సత్తా చాటింది. అదే ఊపును కొనసాగించాలని భావిస్తూ కడపలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించింది. ఉమ్మడి ఏపీలో ఇంతవరకు కడపలో మహానాడు నిర్వహించలేదు. కానీ ఈసారి కనీ వినీ ఎరుగని రీతిలో మహానాడు నిర్వహించి సవాల్ విసరాలని భావిస్తోంది తెలుగుదేశం పార్టీ. ఈనెల 27, 28, 29 తేదీల్లో మహానాడును అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

వాస్తవానికి మూడు నెలల కిందటే కడపలోమహానాడు నిర్వహించాలని నిర్ణయించారు. తొలుత పులివెందులలో నిర్వహించేందుకు కడప జిల్లా నేతలు చాలా ఆసక్తి చూపారు. కానీ చివరకు కడప అయితే బాగుంటుందని ఒక అభిప్రాయానికి వచ్చారు. రాష్ట్ర నాయకత్వం సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తో పాటు రాయలసీమ జిల్లాకు చెందిన మంత్రులు, కీలక నేతలు మహానాడు ఏర్పాట్లలో భాగస్వామ్యం అయ్యారు. అయితే ఆదిలో కడప జిల్లా నేతలు ఐక్యంగా ముందుకు సాగారు. కానీ ఇప్పుడు కొందరు నేతలు ముఖం చాటేస్తున్నారు. అంతర్గత విభేదాలతో కడప జిల్లా నాయకులు మహానాడు ఏర్పాట్లలో పాలుపంచుకోవడం లేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.బీటెక్ రవి (నుంచి ఎమ్మెల్యే మాధవి వరకు పలువురు నాయకులు మహానాడు ఏర్పాట్లకు దూరంగా ఉన్నారు. కమలాపురం ఎమ్మెల్యే సతీష్ రెడ్డికి మహానాడు నిర్వహణ బాధ్యతలు అప్పగించడాన్ని మిగతా నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. నిజానికి మహానాడు జరుగుతోంది కమలాపురం నియోజకవర్గం పరిధిలోనే. దీంతో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సతీష్ రెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించారు. అయితే తమకు ఎలాంటి బాధ్యతలు అప్పగించకపోవడాన్ని మిగతా నేతలు సహించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా బీటెక్ రవి వర్గం అసహనంతో ఉంది. ఇక కడప ఎమ్మెల్యే మాధవి సైతం ఏర్పాట్లకు దూరంగా ఉన్నారు. కడపలో జరుగుతున్న మహానాడులో తన భాగస్వామ్యం లేకపోవడాన్ని ఆమె జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర నాయకులు వెంట కేవలం కమలాపురం ఎమ్మెల్యే సతీష్ రెడ్డి మాత్రమే కనిపిస్తున్నారు. మిగతా నేతలు అంతా ముఖం చాటేస్తున్నారు.మరోవైపు కమలాపురం ఎమ్మెల్యే సతీష్ రెడ్డి మాటలు కాక రేపుతున్నాయి. మహానాడు ఏర్పాట్లలో ఎవరు కలిసి వచ్చినా కలుపుకొని వెళ్తామని.. ఎవరు రాకపోయినా పనులు ఆగబోవని ఆయన మీడియా ముఖంగా తేల్చి చెప్పడం మరింత వివాదానికి ఆజ్యం పోసింది. కడప జిల్లాలో మహానాడు విజయవంతంగా పూర్తి చేసి జగన్మోహన్ రెడ్డికి సవాల్ విసరాలని భావించింది టిడిపి నాయకత్వం. కానీ క్షేత్రస్థాయిలో కడప జిల్లా టిడిపి నేతలు పెద్దగా ఆసక్తి చూపకపోవడం మైనస్ గా మారుతోంది. దీనిపై హై కమాండ్ కు సైతం ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. మరి అధి నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# కరెంట్ షాక్ తప్పదా

ఒంగోలు, మే 12,

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వచ్చే నెలతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది కావస్తుంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. అనేక హామీలు పెండింగ్ లో ఉన్నప్పటికీ నిధుల కొరత కారణంగానే అమలు చేయలేకపోతున్నామని చంద్రబాబు ప్రజలకు చెప్పడానికి ఏమాత్రం సంకోచించడం లేదు. ప్రజలు కూడా గత ప్రభుత్వం చేసిన అప్పుల నుంచి బయటపడాలంటే ఇచ్చిన హామీల కోసం మరికొంత కాలం వెయిట్ చేయాల్సి ఉంటుందని మానసికంగా సిద్ధమయ్యారు. చంద్రబాబు ప్రజలకు పదే పదే చెబుతూ వారిని హామీల విషయంలో పెద్దగా వ్యతిరేకత రాకుండా చూసుకోగలిగారు.ఒకే ఒక విషయంలో మాత్రం చంద్రబాబు చేయి దాటి పోయిందనే చెప్పాలి. అదే విద్యుత్తు బిల్లులు. ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు బిల్లులు భారీగా వస్తున్నాయి. గతంలో రెండు వందల రూపాయలు వచ్చిన బిల్లు నేడు ఎనిమిది వందల రూపాయలకు చేరుకోవడంతో సామాన్యుల నుంచి వ్యాపారుల వరకూ విద్యుత్తు బిల్లుల విషయంలో మాత్రం అసంతృప్తిగా ఉన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగానే ట్రూ అప్ ఛార్జీలను విధించాల్సి వచ్చిందని ప్రభుత్వం పదే పదే చెబుతున్నప్పటకీ ప్రజల చెవుల్లోకి ఎక్కడం లేదు. ప్రతి నెలా విద్యుత్తు బిల్లులు అధిక మొత్తంలో చెల్లించాల్సి రావడంతో కూటమి ప్రభుత్వం పై కొందరు బహిరంగంగానే నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు.కేవలం ట్రూ అప్ ఛార్జీలు మాత్రమే కాదు అనేక ఛార్జీలు వేయడంతో తాము వినియోగించిన విద్యుత్తు కొంతఅయినా ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుందని భావిస్తున్నారు. ఇటీవల ఒక సర్వే సంస్థ గ్రామీణ, అర్బన్ ఏరియాల్లో ప్రజల అభిప్రాయాలను సేకరించినప్పుడు విద్యుత్తు సమస్యలపైనే ఎక్కువగా ప్రభుత్వ వ్యతిరేక కామెంట్స్ చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇక చిరు వ్యాపారులు కూడా తమకు వచ్చే రోజు వారి ఆదాయం కంటే నెలవారీ వచ్చే విద్యుత్తు బిల్లులే అధికంగా ఉన్నాయని చెబుతున్నారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్తు ఛార్జీలను పెంచబోమని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ ఆ హామీని అమలు చేయడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంటే కూటమి ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీల విషయంలో మేలుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరికలు మాత్రం బాగానే అందుతున్నాయి.

# చిత్తూరు జల్లా నేతల్లో దడే దడ

తిరుపతి, మే 12, (

ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వైసీపీ నేతలు గత ప్రభుత్వం హయాంలో ప్రధాన పాత్ర పోషించారు. ప్రభుత్వం మారిపోవడంతో..ఇప్పుడా పార్టీ సీనియర్ నేతలకు కేసుల టెన్షన్ పట్టుకుందట. జిల్లాలో ఏ మూలకు వెళ్లినా?సీఐడీ కేసుల గురించే చర్చ జరుగుతోంది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక వైసీపీ కేడర్ తలలు పట్టుకుంటోందట. ప్రస్తుతం జిల్లాలో ఏ ఇద్దరు ముగ్గురు కార్యకర్తలు కలిసినా?సిఐడి ఎలా ముందుకు వెళుతుంది ? ఆ కేసులు నాయకుల మెడకు చుట్టుకుంటుందా ? అనే చర్చ జరుగుతోంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డికి ఊహించని షాక్ తగిలింది. మదనపల్లి ఫైల్స్ దగ్ధం కేసులో?తమ తప్పేమీ లేదని ఏం పీక్కుంటారో పీక్కోండి అంటూ సవాల్ విసిరారు పెద్దిరెడ్డి. సీనియర్ అసిస్టెంట్ కస్టడీలో ఉండగానే?పెద్దిరెడ్డి అనుచరుడు మాధవరెడ్డిని అరెస్టుతో షాక్ తగిలిందట. పెద్దిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి తుకారాం ప్రస్తుతం విదేశాల్లో ఉన్నాడు. ఆయనపై సీఐడీ లుక్ఔట్ నోటీసులు జారీ చేయడంతో పెద్దిరెడ్డికి టెన్షన్ పట్టుకుందట.మదనపల్లి పరిసర ప్రాంతల్లో గద్దల్లా భూములు కాజేసిన వారంతా?భయంతో వణికిపోతున్నారట. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫ్యామిలీపై మంగళంపేట అటవీ భూములతో పాటు తిరుపతి బుగ్గమఠం భూముల ఆక్రమణ కేసులు ఉన్నాయి. ఈ భూములపై సర్వే కూడా పూర్తయింది. అటు నకిలీ ఎపిక్ కార్డుల వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డి పాత్ర ఉన్నట్లు సీఐడీ ప్రాథమిక విచారణలో బయటపడిందట. దీనికి తోడు తుడా నిధులను సొంతానికి వాడారన్న దానిపై విజిలెన్స్ విచారణ సాగుతోంది. దీంతో ఈ రెండు కేసుల్లో చెవిరెడ్డికి చిక్కులు తప్పవని పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఈ కేసులో ఐఎఎస్ గిరీషాతో పాటు మరో అధికారి సస్పెండ్ అయ్యాడు.మరోవైపు ఆడుదాం ఆంధ్రా కేసు?మాజీ మంత్రి రోజాకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందట. ఆడుదాం ఆంధ్రాలో నిధుల దుర్వినియోగం, టూరిజం శాఖలో దందాలు, ఏపిఐఐసి భూముల కొనుగోలు వ్యవహారంపై సీఐడీ విచారణ చేస్తోంది. శాప్ ప్రధాన కార్యాలయంలో సీఐడీ కీలక వివరాలు సేకరించిందట. ఈ కేసులో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయం?వైసీపీ నేతలను వెంటాడుతోంది. ఇక తిరుపతిలో టీడీఆర్ బాండ్స్‌పై విజిలెన్స్ విచారణ జరుగుతూనే ఉంది. టీడీఆర్ బాండ్లతో తిరుపతి నగర పాలక సంస్థ వంద కోట్లకుపైగా నష్టపోయిందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై త్వరలోనే కేసు నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది. మాస్టర్ ప్లాన్ మార్పులో భూమన కరుణాకర్‌రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్‌రెడ్డి కీలకపాత్ర పోషించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ కేసుల్లో స్పీడు పెరిగితే మరింత మంది నిందితులుగా మారే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది.జిల్లాలోని పెద్దిరెడ్డి ఫ్యామిలీ మదనపల్లి ఫైల్స్, అటవీ భూములు, బుగ్గమఠం భూముల అక్రమణ కేసుల్లో ఇరుక్కుపోయింది. చెవిరెడ్డిని నకిలీ ఓటర్ల జాబితా, తుడా నిధుల దుర్వినియోగం కేసులు, భూమన కుటుంబంపై నకిలీ ఎపిక్ కార్డులు, టిడిఆర్ బాండ్స్ కుంభకోణం కేసులు, కల్తీ నెయ్యి వ్యవహారంలో ఆరోపణలున్నాయి. మాజీ మంత్రులు రోజాపై ఆడుదాం ఆంధ్రాతో పాటు?టూరిజం శాఖలో అక్రమాల కేసులు వెంటాడుతున్నాయి. ఇలా జిల్లాకు చెందిన ప్రముఖులంతా సిఐడి టార్గెట్‌లో ఉన్నారట. దీంతో ఎప్పుడూ ఏం జరుగుతుందోననే ఆందోళన సదరు నేతలకు ఉందట. ఇప్పటి దాకా కేసులు పెట్టిన సీఐడీ?మరో అడుగు ముందుకు వేస్తే వాట్ నెక్స్ట్ అన్నది అంతుపట్టక తలలు పట్టుకుంటున్నారట జిల్లా నేతలు.

# భారత్ కు మద్దతుగా బెలుచిస్తాన్ ఆర్మీ

ఇస్లామాబాద్, మే 12,

భారత్ ? పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది.. సోమవారం ఇరు దేశాల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ క్రమంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. భారత్‌కు మద్దతు ప్రకటించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ .. పాకిస్తాన్ పై దాడి చేయాలని విజ్ఞప్తి చేసింది. పశ్చిమ సరిహద్దు నుండి మద్దతు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పాక్‌పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే.. పాక్‌పై దాడి చేస్తామని పేర్కొంది.. భారత్ చర్యను మేం స్వాగతిస్తున్నామని.. భారత్‌కు సైనిక శక్తిగా నిలుస్తామని ప్రకటించింది.. పాక్‌ను ఉగ్రవాద దేశంగా గుర్తించాలంటూ కోరింది.పాకిస్తాన్ సైన్యంతో యుద్ధం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ భారతదేశం నుంచి సహాయం కోరుతూ.. ఆదివారం లేఖ రాసింది.. భారతదేశం పాకిస్తాన్ పై దాడి చేయాలని కోరింది. భారతదేశం ఒక అడుగు ముందుకు వేయాలి.. పశ్చిమ దేశాల నుండి దానిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఏ దేశానికీ కీలుబొమ్మ కాదని, ప్రాంతీయ సైనిక.. రాజకీయ సమీకరణాలలో నిర్ణయాత్మక పార్టీగా ఎదిగిందని స్పష్టం చేసింది.పాకిస్తాన్ శాంతి ? కాల్పుల విరమణ ప్రకటనలను తప్పుడు ప్రచారం.. మోసంగా అభివర్ణించింది. ఇది పాకిస్తాన్ వ్యూహాత్మక చర్య మాత్రమే అని లేఖలో పేర్కొంది. పాకిస్తాన్ మాటలకు బలైపోవద్దని, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని తాము భారతదేశం, ప్రాంతీయ శక్తులకు విజ్ఞప్తి చేస్తున్నామని కోరింది.. పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా అభివర్ణించిన , పాకిస్తాన్ నిఘా సంస్థ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొంది.ఎలాంటి బాహ్య మద్దతు లేకుండా, బలూచిస్తాన్ గడ్డపై పాకిస్తాన్ లాంటి అణ్వాయుధ శక్తిని అనేక రంగాల్లో ఓడించామని బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. పాకిస్తాన్‌ను దాని మూలాల నుండి నిర్మూలించడానికి భారతదేశం తమకు రాజకీయ, దౌత్య, సైనిక మద్దతు ఇవ్వాలి. పాకిస్తాన్ ఉన్నంత కాలం ఈ ప్రాంతంలో ఉగ్రవాదం, అస్థిరత కొనసాగుతాయని బిఎల్ఎ తెలిపింది.భారతదేశం పాకిస్తాన్‌ను నాశనం చేయాలని నిర్ణయించుకుంటే, పశ్చిమ సరిహద్దు నుండి సైనిక మద్దతు అందించడానికిసిద్ధంగా ఉందని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది. ప్రపంచం ఈ అవకాశాన్ని గుర్తించకపోతే, బలూచ్ ప్రజలు ఈ పోరాటాన్ని స్వయంగా కొనసాగిస్తారని చెప్పింది. స్వతంత్ర బలూచిస్తాన్ మాత్రమే ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి, సమతుల్యత, ఉగ్రవాదాన్ని అంతం చేయగలదని పేర్కొంది.

# కార్మికుల పక్షపాతి ఎర్రన్న.

కమాన్ పూర్

కార్మికుల పక్షపాతి అడిషనల్ జనరల్ మేనేజర్ ఎం ఎర్రన్న అని కార్మిక సంఘం నాయకులు తాళ్లపల్లి నారాయణ అన్నారు. ఆర్ జి టు వర్క్ షాప్ లో డీజీఎంగా పనిచేసి ఏజి ఎం గా పదోన్నతి పై భూపాల్ పల్లి కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు వేర్వేరుగా శాలువలతో పూలదండలతో సన్మానాలునిర్వహించారు. ఎర్రన్న కార్మికులతో మమేకమై స్నేహశీలి గా ఉండి ఒక అధికారి ఉండి కూడా చిన్న కార్మికులతో కలుపుగోలుగా వ్యవహరించి వర్క్ షాప్ కు సింగరేణిలో ఉత్తమ వర్క్ షాప్ గా తీసుకువచ్చిన ఘనత ఎర్రన్నకే దక్కిందని పేర్కొన్నారు. అలాగే ఆయన స్ఫూర్తితోనే కార్మికుల సైతం బాగా పనిచేసి సింగరేణిలో వర్క్ షాప్ కు మంచి పేరు తెచ్చారని పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు సంజయ్ కుమార్ ఈశ్వర్ రెడ్డి ఫోర్ మెన్ రామారావు మరియు సంజీవ్, పిడుగు రమేష్ పాల్గొన్నారు.

# మే 15 నుంచి టీచర్ల ట్రాన్స్‌ఫర్స్

విజయవాడ, మే 12

ఏపీలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదలయ్యాయి. మే 15 నుంచి ఆన్‌లైన్‌లో ఉపాధ్యాయుల బదిలీలకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ, బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే విడుదల చేయనుంది.ఏపీలో ఉపాధ్యాయులకు ఈ ఏడాది బదిలీల చట్టం ప్రకారం తొలిసారి



నిర్వహించనున్నారు. బదిలీ చట్టాన్ని అంధులైన ఉపాధ్యాయులు హైకోర్టులో సవాలు చేశారు. వారి బదిలీలపై స్టేటస్‌కో విధించింది. ఆ పోస్టులను మినహాయించి, మిగిలిన వాటికి బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని విద్యాశాఖ భావిస్తోంది.ఉపాధ్యాయులు బదిలీల కోసం ఆప్షన్స్ పెట్టుకునేందుకు అవకాశం కల్పిస్తారు. కోర్టు తీర్పుకు లోబడి ఆ తర్వాత అంధులైన ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహిస్తారుఉపాధ్యాయుల బదిలీలకు మే 15 నుంచి దరఖాస్తులు స్వీకరించాలని విద్యా శాఖ అధికారులు నిర్ణయించారు. బదిలీల్లో భాగంగా ప్రధానోపాధ్యాయులను మొదట బదిలీ చేస్తారు. ఆ తర్వాత ఖాళీ అయిన స్థానాలు, కొత్తగా అవసరమయ్యే వాటిల్లో స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పిస్తారు.స్కూల్ అసిస్టెంట్ పోస్టులలో ఖాళీల మేరకు సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు కల్పిస్తారు.ఈ పోస్టుల అవసరం తక్కువగా ఉన్నట్లు విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.బదిలీల్లో భాగంగా ఎస్జీటీలకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులుగా పదోన్నతులు కల్పిస్తారు. సబ్జెక్టు టీచర్లకు ఆదర్శ పాఠశాలల హెడ్ మాస్టార్లుగా అవకాశం ఇస్తారు.ఉమ్మడి జిల్లాల వారీగా ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టను విద్యాశాఖ సిద్ధం చేసింది. జీఓ–117కు ప్రత్యామ్నాయంగా ఇప్పటికే పోస్టులను హేతుబద్ధీకరణ పూర్తిచేశారు.ఈ ఏడాది బదిలీలను ఆన్లైన్లోనే నిర్వహిస్తారు. మే 31 నాటికి 8 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులు, అయిదేళ్ల సర్వీసు పూర్తయిన హెచ్‌ఎంలకు తప్పనిసరిగా బదిలీ ఉంటుంది.ఉపాధ్యాయులుగా రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. గరిష్ఠ సర్వీసు పూర్తయినా ఆప్షన్లను నమోదు చేయకపోతే బదిలీ ప్రక్రియ పూర్తయిన తర్వాత మిగిలిన స్థానాలకు వారిని బదిలీ చేస్తారు.ఇద్దరు ఉపాధ్యాయులకు ఒకే పాయింట్లు ఉంటే సీనియారిటీని ప్రామాణికంగా తీసుకుంటారు. ఆ తర్వాత వయసును పరిశీలిస్తారు.అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులకు నెలకు ఒకటి చొప్పున గరిష్ఠంగా 10 మైనస్ పాయింట్లు ఉంటాయి.

ఖాళీల గుర్తించేది ఇలా?

మే 31 నాటికి పదవీ విరమణ చేసిన పోస్టులతో సహా ఖాళీలను భర్తీకి ప్రాతిపదికగా తీసుకుంటారు. ఏడాదికి మించి అనధికారికంగా గైర్హాజరైన టీచర్ల స్థానాలతో పాటు ఉన్నత చదువుల కోసం టీచర్లు సెలవులు తీసుకుంటే వాటిని ఖాళీగా చూపుతారు.

===============

## హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ మే 12,

హుస్నాబాద్ ఎల్లమ్మ ఉత్సవాలు బోనాలు ప్రారంభమయ్యాయిమళ్ళీ పౌర్ణమి వరకు జరిగే ఉత్సవాలు లక్షలాది మంది పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.హుస్నాబాద్ నాయకులు ప్రజలంతా మీకు ఆతిథ్యం ఇచ్చి ఇందులో భాగస్వామ్యం అవుతున్నారుప్రభుత్వం పక్షాన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.ఈ ప్రాంత ప్రజలకు కొంగు బంగారం గా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఇస్తుందిఅమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాం.కాకతీయుల కాలం నాటి నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ కీ చరిత్ర ఉంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నాంహుస్నాబాద్ నియోజకవర్గం అంతా మంచిగా ఉండాలని కోరుకున్న ఎల్లమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామనిబోనాలు పట్నాలు, ఒడిబియ్యం కార్యక్రమాలు జరుపుకుంటారు.అందరూ సుభిక్షంగా ఉండాలని ఎల్లవ్వ తల్లి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని వేసుకుంటున్న.

## డివైడర్ ను ఢీకొన్న కారు?ఇద్దరికి తీవ్ర గాయాలు

రంగారెడ్డి

మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. పల్లెచెరువు సమీపంలో డివైడర్ నుకారు ఢీకొంది. కారులో బెలూన్లు తెరుచుకున్నాయి. ఘటనలో ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. ఆరంగర్ నుంచి చాంద్రాయణగుట్ట వైపు కారు వెళు ్తంది.

## ఆలయ భూముల్లో జిన్నారం మదర్సా నిర్మాణం

సంగారెడ్డి మే 12,

జిన్నారం మత ఘర్షణ లో అరెస్ట్ అయిన బీజేపీ కార్యకర్తను సంగారెడ్డి సెంట్రల్ జైలు లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పరామర్శించారు. తరువాత రఘునందన్ మాట్లాడుతూ జిన్నారంలో అరెస్ట్ చేసిన వారి పట్ల ప్రభుత్వం కక్ష్య పూరితంగా వ్యవహరిస్తోంది. మదర్సాలలో ఉంటున్నది ఎవరు. జిన్నారంలోని కోదండ రామాలయం భూముల్లో అక్రమంగా మదర్సా నిర్మించారు. జిన్నారం లో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలి. జిన్నార వ్యవహారంపై జిల్లా ఎస్పీ కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదు. జిన్నారంలో ఏం జరుగుతుందో విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను నాలుగుసార్లు ఎంపీగా అడిగినా సరైన సమాధానం లేదు. దేశద్రోహులను వెంటనే పంపించాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు ఇచ్చిన ఇప్పటికి అధికార యంత్రాంగం స్పందించడం లేదు. దేశద్రోహులకు, కాంగ్రెస్కు ఉన్న సంబంధం బయటపడింది. హిందూ బంధువులను జైల్లో పెట్టి వేదిస్తున్నారు. జిన్నారం, పటాన్చెరు లో మదర్శ లలో చదువు చెప్పేందుకు ఎక్కడి నుంచి తీసుకువచ్చారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి వివరణ ఇవ్వకపోతే హిందూ బంధువులు విడుదలైన తర్వాత పోలీస్ స్టేషన్ నందు ధర్నా కు దిగుతాం. జిన్నారం మదర్సాపై జిల్లా, ఎస్పీ సరైన సమాధానం ఇవ్వకపోతే డి వో పి టీ కి పిర్యాదు చేస్తా. మీరు దేశ ద్రోహులకు మద్దత్తు ఇస్తున్నారా అని ప్రశ్నించారు.

## భారత సైన్యానికి సంఘీభావంగా కరీంనగర్ లో విశేష పూజలు, అభిషేకాలు...

### హనుమాన్ భక్తులు, ఉద్యోగులు భారీ ర్యాలీ

కరీంనగర్భారత సరిహద్దులో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత సైన్యానికి దైవిక బల రక్షణ, ఆశీస్సులు ఉండాలని కరీంనగర్ జిల్లాలో విశేష పూజలు, అభిషేకాలు, హనుమాన్ భక్తులు ర్యాలీ నిర్వహించారు.

కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో భారత సైనకులకు మద్దతుగా వారి క్షేమం కొరకు శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.108 లీటర్ల పాలతో 108 కొబ్బరి కాయలతో విశేష అభిషేకం చేశారు. హుజూరాబాద్ లో హనుమాన్ భక్తులు భారీ ర్యాలీ నిర్వహించి పాలాభిషేకం చేశారు. శౌర్యానికి ధైర్యానికి ప్రతీకలైన భారత సైనికుల భద్రత ఆరోగ్యం శ్రేయస్సు కోసం అలాగే దేశవ్యాప్తంగా శాంతి, సామరస్యం నెలకొనాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## యుద్ధభూమి లో మరణించిన మురళి నాయక్ తల్లిదండ్రులను ఓదార్చిన మంత్రి సవిత

శ్రీ సత్యసాయి యుద్ధభూమి లో మరణించిన మురళి నాయక్ తల్లిదండ్రులను మంత్ఇర ఓదార్చారు. గత రెండు రోజులుగా తల్లిదండ్రులు ఇద్దరు భోజనం కూడా చేయకపోవడంతో దగ్గరుండి మంత్రి తల్లిదండ్రులకు ఇద్దరికీ భోజనం తినిపించారు. మంత్రి సవిత చేసిన పనికి సోషల్ మీడియాలో ప్రశంసలు కురిసాయి. ధలో ఉన్న తల్లిదండ్రులని ఓదార్చడమే కాకుండా మూడు రోజులుగా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ చివరికి తల్లిదండ్రులకు భోజనం చేపిస్తున్న వీడియో సోషల్ మీడియాలో హల్ చల్ అయ్యాయి.

## వాతావరణం... కోస్తాలో ఓలా... రాయలసీమలో మరోలా

ఏలూరు, మే 12,

రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఓవైపు వడగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. మరోవైపు అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మే 13న ఉత్తరాంధ్ర ప్రాంతంలో వడగాలులు, రాయలసీమ ప్రాంతంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. కొన్ని ప్రాంతాలలో 42 నుంచి 43.5 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.. అని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. 29 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 41 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని స్పష్టం చేసింది. సోమవారంప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల, శ్రీకాకుళం జిల్లా జగ్గిలిబొంతులో 42.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 144 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని తెలిపింది. అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని.. విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఉరుములు, మెరుపులు వచ్చినప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండొద్దని స్పష్టం చేశారు.రాష్ట్రంలో మొత్తం 670 మండలాలు ఉన్నాయి. వాటిల్లో 8 మండలాల్లో ఆదివారం తీవ్ర వడగాలులు వీచాయి. 15 మండలాల్లో వడగాలుల ప్రభావం ఉంది. 647 మండలాల్లో సాధారణ కంటే కాస్త ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 12వ తేదీన 29 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉంది. 41 మండలాల్లో వడగాలుల ప్రభావం ఉంటుందని.. విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

ఉత్తరాంధ్రపై ప్రభావం..

మే 13వ తేదీన 65 మండలాల్లో తీవ్ర వడగాలుల ప్రభావం ఉంటుందని.. విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. 107 మండలాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వడగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. గ్రేటర్ రాయలసీమ ప్రాంతంలోని జిల్లాలపై వడగాలుల ప్రభావం పెద్దగా లేదు. సాధారణం కంటే కాస్త ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది.వడగాలుల సమయంలో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు తాగాలి. దాహం వేయకపోయినా సరే నీరు తాగడం ముఖ్యం. లేత రంగు దుస్తులు ధరించాలి. నలుపు వంటి ముదురు రంగు దుస్తులు వేడిని ఎక్కువగా గ్రహిస్తాయి. కాబట్టి లేత రంగు, వదులుగా ఉండే దుస్తులు ధరించడం మంచిది. ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రంగా ఉంటుంది. కాబట్టి ఈ సమయంలో బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. అత్యవసరమైతే గొడుగు, టోపీ, సన్ గ్లాసెస్ ఉపయోగించాలి.

ఆల్కహాల్ వద్దు..

శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలి. చల్లటి నీటితో స్నానం చేయడం, తడి గుడ్డతో శరీరాన్ని తుడుచుకోవడం ద్వారా శరీరాన్ని చల్లబరుచుకోవచ్చు. ఆల్కహాల్, కెఫీన్ కు దూరంగా ఉండాలి. ఇవి శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి. బరువుగా ఉండే పనులు మానుకోవాలి. ఎక్కువ శ్రమతో కూడిన పనులు ఎండలో చేయకూడదు. ఇంట్లో చల్లని వాతావరణం ఉండేలా చూసుకోవాలి. ఫ్యాన్, కూలర్ లేదా ఏసీ ఉపయోగించి చల్లని వాతావరణాన్ని మెయిన్‌టెయిన్ చేయవచ్చు. వృద్ధులు, పిల్లలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వారిని జాగ్రత్తగా చూసుకోవాలి.

## బలం...బలగం... రంగనాథే...

హైదరాబాద్, మే 12,

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి బలం, బలగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చి పెట్టారు. హైడ్రాకు ఇప్పటికే చట్టబద్ధత కల్పించిన రేవంత్ రెడ్డి దానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించారు. ప్రత్యేక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయడమే కాకుండా సిబ్బందితో పాటు అన్ని రకాల వాహనాలను సమకూర్చారు. దీన్ని బట్టి హైడ్రాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంత ప్రయారిటీ ఇస్తున్నారన్నది అర్థం చేసుకోవచ్చు. హైడ్రా కూల్చివేస్తుందని గగ్గోలు పెడుతున్న వారంతా ఆక్రమించుకున్న వారే. నాలాలు, చెరువులను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడంతో హైదరాబాద్ నగరానికి మంచి భవిష్యత్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాకు శ్రీకారం చుట్టారు.ఇందులో ధనికులు, పేదలు అన్నది తేడా లేకుండా హైడ్రాకూల్చివేతలను ప్రారంభించింది. ప్రారంభంలో హైడ్రా మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఎన్నో విమర్శలు వచ్చాయి. విపక్షాలు మాత్రమే కాదు. స్వపక్షం నుంచి కూడా హైడ్రా ఏర్పాటు తో పాలకవర్గం ఘాటైన విమర్శలు ఎదుర్కొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే హైడ్రాను వ్యతిరేకించారు. ఇక ఎటూ ప్రతిపక్షాలు కూడా సహజంగా హైడ్రా కేవలం పేదల ఇళ్లను కూల్చివేయడానికే ఏర్పాటు చేసిందంటూ విమర్శలకు దిగింది. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా దానికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇటీవల హైడ్రా పోలీస్ స్టేషన్ ను స్వయంగా ప్రారంభించి తనపై వచ్చే విమర్శలకు ఆయన చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. హైడ్రాకు తాను అండగా ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ గట్టిగా సిగ్నల్స్ పంపగలిగారు.హైదరాబాద్ మరో బెంగళూరు, చెన్నై, ముంబయి నగరాలతో పోటీ పడకుండా ఉండాలంటే.. మనం కొన్ని కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. నిజమే బెంగళూరు, చెన్నై, ముంబయి వంటి నగరాలు చిన్నపాటి వర్షం కురిస్తే చాలు మునిగిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఇకవేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడుతుంది. అలాగే హైదరాబాద్ లో 960 చెరువులు ఉండగా, ఇందులో 461 చెరువుల్లో ఆక్రమణలు చోటు చేసుకోవడంతో ముందు వాటిని తొలగించే ప్రయత్నం హైడ్రా చేస్తుంది. మరొక వైపు ఆక్రమించిన ప్రభుత్వ భూములను తిరిగి సర్కార్ పరం చేయగలిగింది. దీనివల్ల ప్రభుత్వానికి లాభం చేకూర్చడమే కాకుండా హైదరాబాద్ నగర భవిష్యత్ కు కూడా హైడ్రా ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక హైడ్రా జూలు విదిలిస్తుందని, వరసగా ఆక్రమణలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేస్తుందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

## ప్రతి 1000 మందికి 922 మందే ఆడపిల్లలు

హైదరాబాద్, మే 12,

ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి అంటారు .. వారి రాకతో ఇల్లు కళకళలాడుతుంది. సంతోషంతో నిండిపోతుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య క్రమంగా తగ్గిపోతుండటం నిజంగా ఆందోళన కలిగించే విషయం. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతోంది? ఎందుకు ఆడపిల్లల సంఖ్య తగ్గుతోంది?కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలోని జనగణన విభాగం తాజాగా విడుదల చేసిన ఒక నివేదిక తెలంగాణ రాష్ట్రం గురించి కొన్ని ఆందోళనకరమైన విషయాలను వెల్లడించింది. రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య క్రమంగా తగ్గిపోతోందని ఈ నివేదిక స్పష్టం చేస్తుంది. 2019లో ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు 953 మంది ఆడ శిశువులు జన్మించగా, 2021 నాటికి ఈ సంఖ్య గణనీయంగా పడిపోయింది. 2021లో ప్రతి వెయ్యి మంది అబ్బాయిలకు కేవలం 922 మంది అమ్మాయిలు మాత్రమే జన్మించారు. ఇది నిజంగా కలవరపరిచే విషయం.మరోవైపు, తెలంగాణలో జననాల రేటు గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉన్నట్లు ఈ నివేదిక తేల్చింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1,96,166 మంది పిల్లలు జన్మిస్తే, పట్టణ ప్రాంతాల్లో ఏకంగా 4,15,485 మంది జన్మించారు. అంటే, పట్టణాల్లో జననాల సంఖ్య గ్రామీణ ప్రాంతాల కంటే రెండింతలు ఎక్కువగా ఉంది. 2021లో మొత్తం పుట్టిన పిల్లల్లో 3.18 లక్షల మంది మగ శిశువులు ఉండగా, ఆడ శిశువుల సంఖ్య 2.93 లక్షలుగా నమోదైంది.ఇక మరణాల విషయానికి వస్తే.. 2021లో కోవిడ్ మహమ్మారి కారణంగా తెలంగాణలో మరణాల సంఖ్య 15.4శాతం పెరిగినట్లు ఈ నివేదిక వెల్లడించింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1.08 లక్షల మంది మరణిస్తే, పట్టణ ప్రాంతాల్లో 1.26 లక్షల మంది చనిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా 2021లో మొత్తం 2.34 లక్షల మంది మరణించగా, వారిలో పురుషులు 1.35 లక్షలు, మహిళలు 98 వేల మంది ఉన్నారు. నవజాత శిశువుల మరణాల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా శిశువులు మరణించడం గమనార్హం.మరణించిన వారి వయస్సుల ప్రకారం చూస్తే.. 2021లో మరణించిన 2.34 లక్షల మందిలో 76 శాతం మంది 55 ఏళ్లకు పైబడిన వారే ఉన్నారు. వివిధ వయస్సుల వారిలో మరణాల సంఖ్యను పరిశీలిస్తే, 35-44 ఏళ్ల మధ్య వయస్సు వారు 12 వేల మంది, 45-54 మధ్య వయస్సు వారు 22 వేల మంది, 55-64 మధ్య వయస్సున్న వారు 42 వేల మంది, 65-69 ఏళ్ల మధ్య వయస్సు వారు 85 వేల మంది, 70 ఏళ్లు పైబడిన వారిలో 51 వేల మంది మరణించారు. నవజాత శిశు మరణాల్లో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉండగా, పెద్దపల్లి జిల్లా రెండో స్థానంలో నిలిచింది.2021లో తెలంగాణలో మొత్తం 6.11 లక్షల మంది పిల్లలు జన్మించగా, అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 95,666 మంది జన్మించారు. అతి తక్కువగా ములుగు జిల్లాలో కేవలం 3,868 మంది పిల్లలు మాత్రమే జన్మించారు. జననాల విషయంలో హైదరాబాద్ తర్వాత మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, వరంగల్ అర్బన్, నల్గొండ, ఖమ్మం జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## పౌర్ణమి సందర్భంగా కొండగట్టులో కన్నుల పండువలా గిరి ప్రదక్షిణ

భారీగా తరలివచ్చిన భక్తులు...

29వ గిరి ప్రదక్షిణలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు

జై శ్రీరామ్, జై హనుమాన్, రామనామ స్మరణతో మారుమ్రోగిన కొండగట్టు

అరుణాచలం మాదిరిగా ప్రతిరోజు గిరిప్రదక్షణ జరిగేలా ఏర్పాట్లు

చిలుకూరి బాలాజీ శివాలయం అర్చకులు సురేష్ ఆత్మ రామ్ శర్మ ఆధ్వర్యంలో రెండేళ్ల క్రితం ప్రారంభమైన గిరి ప్రదక్షణ

పౌర్ణమి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో గిరి ప్రదక్షణ నిర్వహించారు. గిరి ప్రదక్షణలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. రెండేళ్ల క్రితం చిలుకూరి బాలాజీ శివాలయం అర్చకులు సురేష్ ఆత్మ రామ్ శర్మ ఆధ్వర్యంలో ప్రారంభమైన గిరి ప్రదక్షణ ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహిస్తున్నారు. 29వ గిరి ప్రదక్షణకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. జైశ్రీరామ్, జై హనుమాన్ వీర హనుమాన్ జయజయ హనుమాన్ అంటూ రామనామస్మరణతో కొండగట్టు మారుమ్రోగింది. గిరి ప్రదక్షిణలో దారిలో సీతమ్మ బావి, సంతానలొద్ది మందు వేసవిలో జలకళను సంతరించుకోవడం చూసి భక్తులు పవిత్ర జలంగా సేవించి తలపై చల్లకున్నారు. వేసవిలో బావుల్లో జలాలు అడుగంటగా సీతమ్మ బావిలో తెల్లని పాలవలె నీళ్లు ఉండడం చూసి భక్తులు పవిత్ర జలంగా భావిస్తు దైవభక్తిని చాటుకున్నారు. కొండగట్టు స్టేజి వద్ద ప్రారంభమైన గిరి ప్రదక్షణ మళ్ళీ అక్కడికి వచ్చే భక్తులు ముగించారు. ప్రస్తుతం ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహిస్తున్న గిరి ప్రదక్షణ రాబోయే రోజుల్లో అరుణాచలం మాదిరిగా గిరి ప్రదక్షణ ప్రతిరోజూ నిర్వహించేలా ఏర్పాటు చేస్తున్నామని సురేష్ ఆత్మ రామ్ శర్మ తెలిపారు.

## జగిత్యాల మాతాశిశు కేంద్రంలో పసికందు మృతి

జగిత్యాల మే 12,

జగిత్యాల మాతాశిశు కేంద్రంలో పసికందు మృతి చెందింది. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే బాబు మృతిచెందాడని ఆసుపత్రి ఎదుట బంధువులు ఆందోళనకు దిగారు. పెగడపల్లి మండలం సుద్దపల్లికి చెందిన రాజు, జ్యోత్స్న దంపతులకు శనివారం బాబు జన్మించాడు. శిశువు అనారోగ్యంతో ఉండడంతో, మెరుగైన వైద్యం అందించాలని ప్రైవేటు ఆసుపత్రికి మాతాశిశు ఆసుపత్రికి వైద్యులు తరలించారు. ఆసుపత్రికి తరలించేలోపే శిశువు మృతి చెందాడు. వైద్యులపై చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ తో పాటు బంధువులు ఆందోళనకు దిగారు. చివరకు పోలీసుల జోక్యంతో శిశువు బందువులు ఆందోళన విరమించారు.

## దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలని కరీంనగర్ లో దళితుల ఆందోళన

కలెక్టరేట్ ముందు బైఠాయించి ధర్నా చేసిన హుజురాబాద్ నియోజకవర్గ దళితులునిధులు ఫ్రీజింగ్ పెట్టి ఇబ్బంది పెడుతున్నారని ఆవేదనవారం రోజుల్లో దళిత బంధు నిధులు విడుదల చేయకుంటే 5 వేల మంది దళితులతో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరిక

కరీంనగర్ లో దళిత బంధు నిధుల కోసం హుజురాబాద్ నియోజకవర్గ దళితులు ఆందోళనకు దిగారు. కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి ధర్నా చేశారు. పైలట్ ప్రాజెక్ట్ కింద గత ప్రభుత్వం బిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గం లో దళితులకు పది లక్షల చొప్పున అర్థిక సహాయం మంజూరు చేసింది. మొదటి విడతగా 5 లక్షల చొప్పున సహాయం అందించారు. అంతలోనే ప్రభుత్వం మారడంతో దళిత బంధు నిధులు విడుదల కాకపోవడంతో దళిత బందు నిధుల సాధన కమిటీగా ఏర్పడి పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా దళిత బందు నిధులు విడుదల కాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి దళిత బంధుమిత్రులు విడుదల చేయాలని లేచి వచ్చే సోమవారం 5 వేల మంది దళితులతో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

## వానా కాలం వస్తోంది...రిపేర్ ఎప్పుడు

ఖమ్మం, మే 12,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం--చల్ల మండలాల సరిహద్దు ప్రాంతం లోని తాళి పేరు ప్రాజెక్టు ఆర్ సి సి ఛానల్ లక్ష్యం నేరుగారితోంది. సుమారు 3100 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1998 లో ప్రారంభించిన తల్లి పేరు ఆర్సిసి ఛానల్ లీకులమయంగా మారి రైతులకు సాగునీరు అందించడం లేదుఆసియా ఖండంలోనే అతిపెద్ద నిర్మాణంగా పేరుగాంచిన మారేడు బాకా లో ఆర్ సి సి ఛానల్ శిథిలావస్థకు చేరి రైతుల పాలు శాపంగా మారింది. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలోని ఎల్డి 4పై నిర్మించిన ఈ ఆర్ సి సి ఛానల్ ఆయకట్టు చివర ఉన్న సింగారం, గంగా రం ,నిమ్మలగూడెం, ఎన్ లక్ష్మీపురం, పాలూరిపేట ప్రాంతాల్లో మూడు వేల ఒక వంద ఎకరాలకు సాగునీరు అం దించాల్సి ఉంది.1998లో చేపట్టిన నిర్మాణం పట్టుమని రెండు సంవత్సరాలు మాత్రమే కాలువల ద్వారా సాగునీరు అందింది.

ఆ తర్వాత 2019లో కాలువలకు గండ్లు పడటం ద్వారా సాగునీరు సరఫరా నిలిచిపోయింది. ఆ సమయంలో తవ్విన కాలువలు కేవలం అలంకారప్రాయంగా మిగిలాయి.తాళి పేరు ఎడమ కాలువలో భారీగా పోడిక ఏర్పడడం తోపాటు ఆ యకట్టు పెరగడంతో ఎల్డి 4లో ఆర్ సి సి ఛానల్ కలిపే ప్రాంతం వరకు సాగునీరు అందడం లేదు. కాలువ ఎగువన వానాకా లం పంట పూర్తి అయిన తర్వాత మాత్రమే ఆర్ సి సి ఛానల్ వరకు సాగునీరు అందుబాటులోకి వస్తుంది. ఆర్ సి సి ఛానల్ శిధి లమై నేరు వృధాగా పోతున్న అధికార యం త్రాంగం పట్టించుకోవడం లేదని, మన మతలపై దృష్టి సారించడం లేదని లేదని రైతుల ఆరోపిస్తున్నారు.

వచ్చే వర్షాకాలం నాటికైనా ఆర్సీసీ ఛానల్ మరమ్మతులు పూర్తి చేసి కా లవ చివరి వరకు ఉన్న భూములకు సాగునీ రు అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై తాళి పేరు ప్రాజెక్టు ఈ ఈ ఎస్ డి అహమ్మద్ జానీ ని వివరణ కోరగా నెలరోజుల క్రితమే తాను బాధ్యతలు చేపట్టానని, దుమ్ముగూడెం మండల కు చెందిన ఆర్సీసీ కెనాల్ అంశం తన దృష్టిలో లేదన్నారు. తెలుసుకొని పరిస్థితిని పర్యవేక్షిస్తానన్నారు.

=============

## ఆపదల ఆదుకునే వారే నిజమైన దేవుళ్ళు

కమాన్ పూర్ మే 12,

ఆపదల ఆదుకునే వారే నిజమైన దేవుళ్ళు అని కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు.

కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రం వైష్ణవి అనే చిన్నారి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతుంది. వారిది పేద కుటుంబం కావడంతో వైష్ణవి తల్లి రమ్య సుధా.. వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారాగోని సతీష్ ను కోరారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు రూ,

1, 33, 400 ల డబ్బులు జమ చేశారు. ఎస్. ఐ కొట్టె ప్రసాద్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బాధితురాలు తల్లికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ఐ కొట్టె ప్రసాద్ మాట్లాడుతూ.. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి వైద్య సహాయం కోసం ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికే చాలా కుటుంబాలకు అండగా నిలిచినట్లు ఇక పై ముందుకూడా మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు

నారగోని సతీష్ గౌడ్ , జబ్బార్ ఖాన్,ఇసగంటి రోహిత్ రావు, మెడగోని విజయ్ గౌడ్, గుర్రం లక్ష్మిమల్లు, మల్యాల విజయ్ గౌడ్, నారగోని సరిత, గీసగోని శ్రీనివాస్ ,సయ్యద్ జాకీర్, ఎండి అఫ్సర్, చెన్నూరి అభిలాష్,పొన్నం రమేష్, కోలేటి మహేష్, నల్లెల్లి ఈశ్వర్, దయ్యాల రమేష్, సంద వంశీ, ఎండి అఫ్రోజ్ , సాజన్ పాటు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షపాతి ఎర్రన్న

కమాన్ పూర్ మే 12

కార్మికుల పక్షపాతి అడిషనల్ జనరల్ మేనేజర్ ఎం ఎర్రన్న అని కార్మిక సంఘం నాయకులు తాళ్లపల్లి నారాయణ అన్నారు. ఆర్ జి టు వర్క్ షాప్ లో డీజీఎంగా పనిచేసి ఏజి ఎం గా పదోన్నతి పై భూపాల్ పల్లి కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు వేర్వేరుగా శాలువాలతో పూలదండలతో సన్మానాలునిర్వహించారు. ఎర్రన్న కార్మికులతో మమేకమై స్నేహశీలి గా ఉండి ఒక అధికారి ఉండి కూడా చిన్న కార్మికులతో కలుపుగోలుగా వ్యవహరించి వర్క్ షాప్ కు సింగరేణిలో ఉత్తమ వర్క్ షాప్ గా తీసుకువచ్చిన ఘనత ఎర్రన్నకే దక్కిందని పేర్కొన్నారు. అలాగే ఆయన స్ఫూర్తితోనే కార్మికులు సైతం బాగా పనిచేసి సింగరేణిలో వర్క్ షాప్ కు మంచి పేరు తెచ్చారని పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు సంజయ్ కుమార్ ఈశ్వర్ రెడ్డి ఫోర్ మెన్ రామారావు మరియు సంజీవ్, పిడుగు రమేష్ పాల్గొన్నారు.

## రాజ్యసభ తన మొట్టమొదటి సమావేశం నిర్వహించింది ఈ రోజే

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

రాజ్యసభ అంటే రాష్ట్రాల సభ అని అర్థం. రాజ్యసభ సభ్యులను వివిధ రాష్ట్రాల శాసనసభల సభ్యులు ఎన్నుకుంటారు. అందుకే దీన్ని రాష్ట్రాల సభ అంటారు. దీని సభ్యుల సంఖ్య 250. ఇందులో రాష్ట్రాల నుండి 229,కేంద్రపాలిత ప్రాంతాల నుండి 9, 12 స్థానాలకు వివిధ రంగాల్లో ప్రసిద్ధులైన వారిని రాష్ట్రపతి నామినేటు చేస్తారు.అయితే ప్రస్తుతం సభ్యుల సంఖ్య 245. ఇందులో రాష్ట్రాల నుండి 229, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 4, వివిధ రంగాల్లో ప్రసిద్ధులైన వారిని రాష్ట్రపతి 12 మందిని నామినేటు చేస్తారు. సభ్యుల పదవీ కాలం 6 సంవత్సరాలు. ప్రతి రెండేళ్ళకు ఒకసారి మూడో వంతు సభ్యుల పదవీకాలం పూర్తవుతుంది. ఈ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు.

రాజ్యసభకు సభాపతి (ఛైర్మను) గా ఉపరాష్ట్రపతి వ్యవహరిస్తారు. సభ్యుల నుండి ఒకరిని ఉపసభాపతిగా ఎన్నుకుంటారు. లోక్‌సభ వలె రాజ్యసభ రద్దు కావడం అనేది ఉండదు. లోక్‌సభ వలెనే రాజ్యసభకు కూడా శాసనాధికారం ఉంటుంది. అయితే ఆర్థిక బిల్లులకు సంబంధించి, రాజ్యసభ నిర్ణయాన్ని తోసిరాజనే అధికారం లోక్‌సభకు ఉంది. ఇతర బిల్లులకు సంబంధించి ఇరు సభల మధ్యా వివాదం తలెత్తినపుడు రెండు సభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తారు. అయితే రాజ్యాంగ సవరణకు సంబంధించిన విషయాల్లో రెండు సభల్లోనూ అంగీకారం పొందితేనే అది సాధ్యపడుతుంది. రాజ్యసభలో ఏదైనా విషయంపై ఓటింగు జరిపినపుడు, సమాన సంఖ్యలో ఓట్లు వచ్చినపుడు, సభాపతి తన నిర్ణాయక ఓటును వేస్తారు.రాష్ట్రపతి నామినేట్ చేసిన సభ్యులకు ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఓటు వేసే అధికారం ఉంది. అయితే రాష్ట్రపతి ఎన్నికలో మాత్రం వీరికి ఓటేసే అధికారం లేదు.రాజ్యసభ తన మొదటి సమావేశాన్ని 1952 మే 13 న నిర్వహించింది. ఈ సమావేశం న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో జరిగింది.

## 310 ఫోన్లు రికవరీ చేసిన సైబరాబాద్ పోలీసులు

సైదరాబాద్‌సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ఎల్.సీ. నాయక్ మీడియాతో మాట్లాడారు. సైబరాబాద్ పోలీసులు 310 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు వెల్లడించారు. ఫోన్ థెఫ్ట్ అయినా, మిస్ అయినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి.. సైబరాబాద్ పరిధిలో ఇప్పటివరకు 5400 ఫోన్లు రికవరీ చేసి ఇచ్చాము. ఏడవ విడత లో 310 ఫోన్లు అందజేశాం. సీఈఐఆర్ పోర్టల్ 2023 నుండి అందుబాటులోకి వచ్చింది.. దీని ద్వారా ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం జరుగుతుంది. ఫోన్ పోయిన వెంటనే స్థానిక పీఎస్ లో ఐఎంఈఐ నెంబర్ బ్లాక్ చేయించాలని అన్నారు.

# మాకో పదవి... నేతల కోసం నిరీక్షణ

కరీంనగర్, మే 12,

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం నాయకులు గాంధీభవన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్ష, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి పదవులు దక్కించుకునేందుకు ఎవరిస్థాయిలో వారు పైరవీలు ప్రారంభించారు.ఎలాగైనా అవకాశం కల్పించాలని పార్టీ అగ్రనేతలను ప్రసన్నం చేసుకునేందుకు గాంధీభవన్, మినిస్టర్ క్వార్టర్లకు పరుగులు తీస్తున్నారు. పదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉండి పోరాటాలు చేసిన తమకు ఇప్పుడు తప్పకుండా అవకాశం కల్పించాలని కోరుతున్నారు. కష్టకాలంలో పార్టీలో కొనసాగిన తమకు అవకాశమిస్తే పార్టీని మరింత లోపేతం చేస్తామని ధీమాగా ఉన్నారు.అధ్యక్షుడిగా ఉన్న మనకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పదవీకాలం పూర్తయింది. కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్రావు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, హౌజ్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మెన్నేని రోహిత్ రావు, పత్తి కృష్ణారెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆశావహుల జాబితాలో ఉన్నారు.వీరితోపాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూడా ఈ పదవి చేపట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ క్రమశిక్షణ సంఘం ఇటీవలే సస్పెండ్ చేసింది. తరచుగా అగ్రనేతలపై విమర్శలు గుప్పిస్తున్నారన్న కారణంతో ఆయనపై వేటు వేసిన సంగతి తెలిసిందే.దీంతో ఈ పోస్టు ఖాళీ అయింది. ఈ స్థానం కోసం అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు, ఆకారపు భాస్కర్ రెడ్డి పోటీ పడుతున్నారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇటీవలి గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో స్వల్ప వ్యత్యాసంతో ఓడిపోయిన నేపథ్యంలో తనకు డీసీసీ ప్రెసిడెంట్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పదవుల్లో ఏదో ఒకటి ఇవ్వాలని పట్టుదలగా ఉన్నారు.గత ఎన్నికల సమయంలో తనకు అసెంబ్లీ టికెట్ ఇవ్వలేదని, కనీసం పార్టీ అసెంబ్లీ పార్టీ బాధ్యతలు అప్పగించాలని కోరుకున్నారు. కరీంనగర్ పార్టీకి నగర అధ్యక్షుడిగా కొనసాగుతున్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తనకు పదవి కావాలని అధిష్టానాన్ని కోరకున్నా బాధ్యతలు అప్పగిస్తే చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. పార్టీ అధికారంలో లేని కాలంలో నగర అధ్యక్షునిగా సేవలందించిన పేరు ఆయనకు ఉంది.ఇదిలా ఉంటే పార్టీ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్రావుకు కరీంనగర్ అసెంబ్లీకి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సిద్ధం చేసే బాధ్యతను అప్పగించినట్లు తెలిసింది. ఆయన పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఆశిస్తున్న క్రమంలో ఈ బాధ్యతలు అప్పగించడంతో ఆయనకు పదవి ఖాయమన్న ప్రచారం జరుగుతుంది.ఇటీవల గాంధీ భవన్ వద్ద ఆయన అనుచరులు పార్టీ అగ్రనేతల ఎదుట బలప్రదర్శన కూడా చేశారు. పోటీ తీవ్రంగా నెలకొన్న నేపథ్యంలో పార్టీ పదవులు ఎవరికి దక్కుతాయన్న ఆసక్తి కాంగ్రెస్ పార్టీలో నెలకొంది.==================

# ఇసుక అక్రమాలకు చెక్

మహబూబ్ నగర్, మే 12

ఇసుక అక్రమ తవ్వకాలు, ఇసుక రవాణాతో పాటు విక్రయాల్లో జరిగే అక్రమా లకు అడ్డుకట్ట వేసేందుకు టీజీఎండీసీ ముందుకెళు తోంది. వేబిల్లులు లేకుండా ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడ్‌తో ఇసుకను తరలించకుండా నిరంతరం నిఘా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో..టీజీఎండీసీ ప్రక్రియను వేగవం తం చేసింది.అందులో భాగంగానే ఇసుకను తరలించే వాహనాలకు జీపీఎస్ విధానాన్ని పకడ్బందీగా అమలుచేస్తోం ది. దీంతోపాటు ఇసుక రీచ్‌ల వద్ద లారీ ల్లో అధిక లోడ్ వేయకుండా నియంత్రణ చర్యలు చేపట్టింది. గతంలో మాదిరి గా వాహనంలో ఇసుక లోడు చేయగా, అదనంగా రెండు, మూడు బకెట్లను లారీల్లో వేసుకుని..ఆ ఇసుకను బయట అధికధరకు విక్రయించేవారు.ఒక్కో లారీకి రెండు, మూడు బకెట్ల ఇసుక అదనంగా వేయడమంటే..రోజుకు వందల లారీలు ఇలా అదనంగా వేయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లేది. ఇప్పుడు అలాంటి చర్యలు జరగకుండా రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, రవాణా శాఖ అధికారులతో కలిసి టీజీఎండీసీ ఎప్పటికప్పుడు పటిష్ఠమైన చర్యలు తీసుకోవడంతో, ఇసుక ధరలు వినియోగదారులకు అందుబాటులోకి రావడ మే కాకుండా.. సర్కార్ ఖజానాకు అదనంగా ఆదాయం సమకూరుతోందని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలతో టీజీఎండీసీ నిఘాపెంచి..ఇసుక విక్రయాలను చేపడుతోంది. ఇసుక బజార్ల వద్దకు ఇసుకను తీసుకొచ్చే వాహనాలకు జీపీఎస్ యంత్రాలను అమర్చి వాటిని నిరంతరం ట్రాక్ చేయడంతో పాటు ఆ వాహనాల్లో ఎంత ఇసుక ఉంది.. ఇసుక బజారుకు వచ్చేసరికి తగ్గిందా..? పెరిగిందా..? అన్న విషయాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేసుకుంటున్నారు.అందుకు టీజీఎండీసీ అదనపు సిబ్బందిని కూడా నియమించింది. అంతేకాకుండా చెక్‌పోస్టుల్లోనూ తనిఖీలు చేస్తున్నారు. దీంతో ఓవర్‌లోడ్, వేబిల్లులు లేకుండా చేసే ఇసుక దందాకు దాదాపుగా అడ్డుకట్ట పడింది. గతంలో ఇసుక డీలర్లు కొనుగోలు కోసం పోటీపడి..అధిక ధరలకు కొనుగోలు చేసేవారు.ఇసుక బజార్లు సమృద్ధిగా ఇసుక అందుబాటులో



వస్తోంది. దీంతో రీచ్‌లు, ఇసుక బజార్ల నుంచి ఇసుకను కొనుగోలు చేయడానికి బిల్డర్లు, రియల్టర్లు, ప్రజలు, లారీడ్రైవర్లు ముందుకు వస్తున్నారు. దీంతో ఇసుక బజారులో సన్న ఇసుక ఎండ్ను రూ.1,800 దొడ్డు ఇసుకకు రూ.1,600లకు టీజీఎండీసీ విక్రయిస్తోంది. ఇంటి వద్దకే ఇసుక విక్రయిస్తామని చెప్పిన విధంగానే టీజీఎండీసీ అందుకు సంబంధించిన చర్యలు చేపట్టడంతో 24రీచ్‌ల నుంచి ప్రజలు ఇసుకను కొనుగోలు చేయడానికి టీజీఎండీసీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఇసుక బజార్లు, ఇసుక రీచ్‌ల నుంచి డైరెక్ట్‌గా ఇసుక విక్రయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ పద్ధతులను టీజీఎండీసీ అవలంబిస్తోంది.దీంతోపాటు ఇంటికే ఇసుక కావాలంటే వాహనాన్ని కూడా ఆ సంస్థ సమకూర్చుతోంది. 200 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరానికి రూ.3.75 పైసలు, 200 కిలోమీటర్ల కంటే తక్కువ దూరానికి కిలోమీటర్‌కు రూ.4.25 చొప్పున రవాణా చార్జీలను ఆ సంస్థ వసూలు చేస్తోంది. ఇలా నూతన విధానాలను అమలు చేస్తూ టీజీఎండీసీ వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.1,200 కోట్ల ఆదాయం ఆర్జించడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది.

## కొత్తవి వద్దు...పాతవి ముద్దు

హైదరాబాద్, మే 12

కరోనా తరువాత ప్రతి ఒక్కరి జీవితం పూర్తిగా మారిపోయింది. ఈ సమయం నుంచి ప్రతి ఒక్కరూ సొంతంగా ఇల్లు, వాహనం ఉండాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో చాలా మంది సొంత ఇల్లు నిర్మించుకోవడంతో పాటు అపార్టు మెంట్లలో ఫ్లాట్ కొనుగోలు చేస్తున్నారు. అయితే సరైన ఆదాయం లేనివారు పాత ఇళ్లను కొనుగోలు చేస్తున్నారు. 2018-19 సంవత్సరం కంటే 2024-25 సంవత్సరానికి 5 శాతం పెరిగినట్లు ఇంటిగ్రేటెడ్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్లేస్ స్క్వేర్ యార్డ్స్ నివేదిక తెలిపింది. ఈ కాలంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందినా.. మరోవైపు కొత్త ఇళ్లతో పాటు పాత ఇళ్లను కూడా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే కొత్త ఇళ్ల కంటే పాత ఇళ్లు ఎందుకు కొనుగోలు చేస్తున్నారంటే?2020 సంవత్సరం వరకు హైదరాబాద్ తో పాటు ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు అందుబాటులో ఉండేవి. కానీ కరోనా తరువాత పరిస్థితి మారిపోయింది. చాలా మంది సొంత ఇల్లు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు సొంతంగా ఇళ్లు నిర్మించుకోవడం కంటే.. రెడీమేడ్ గా ఉన్న ఇళ్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపారు. అయితే కొత్తగా అపార్ట్ మెంట్ లో ఇళ్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపినా.. వాటి ధరలు అమాంతం పెరిగాయి. దీంతో ఆదాయం తక్కువగా ఉన్న వారు సెకండ్ హ్యాండ్ ఇళ్ల కోసం ఆరా తీయడం మొదలు పెట్టారు. మరోవైపు చాలా మంది లగ్జరీ గృహాలను నిర్మించుకోవాలని అనుకోవడంతో మిడిల్ క్లాస్ పీపుల్స్ సెకండ్ హ్యాండ్ ఇళ్లను కొనుగోలు చేయాలని అనుకుంటున్నారు.ఈ పరిస్థితి హైదరాబాద్ లో కూడా ఉంది. రిజిస్ట్రేషన్ ప్రకారం 2024-2025 ఏడాదిలో మొత్తం 71వేల యూనిట్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. వీటిలో 35 వేలు కొత్త ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఉంటే.. 36 వేలు సెకండ్ హ్యాండ్ రిజిస్ట్రేషన్లుగా నమోదయ్యాయి. 2024-25 సంవత్సరంలో మొత్తం ప్రైమరీ యూనిట్లు 49 శాతంగా ఉంటే .. సెకండరీ యూనిట్ల శాతం 51 శాతంగా ఉంది. కొత్త ఇల్లు కంటే పాత ఇల్లు కొనుగోలు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే వీటికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కొత్త ఇళ్లు నిర్మించుకోవాలంటే అనువైన ప్రదేశం కావాలి. అంతేకాకుండా తాగునీరు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చూస్తున్నారు. అదే పాత ఇళ్లు సౌకర్యాలు ఉన్న ప్రాంతాల్లో కొనుగోలు చేయడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని అనుకుంటున్నారు. ఈ క్రమంలో పాత ఇళ్లకు డిమాండ్ పెరుగుతోంది.అయితే పాత ఇల్లు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు తెలుపుతున్నారు. రీసేల్ ప్రాపర్టీస్ లో ఎక్కువ శాతం మోసం జరుగుతూ ఉంటాయని అంటున్నారు. పాత ఇల్లు కొనుగోలు చేసే ముందు వాటర్ లీకేజ్ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఎందువల్ల పాత ఇల్లును వర్షా కాలంలో కొనుగోలు చేయడం వల్ల ఎలాంటి సమస్యలు ఉన్నా తెలిసిపోతుంది. పాత ఇల్లు కొనుగోలు చేసే సమయంలో మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా విక్రయదారుడిని నుంచి అసలు విషయాలు తెలుసుకోవాలి.

## రానున్న రోజులలో అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తాం

మంత్రి సీతక్క ములుగు మంగపేట మండలంలోని మల్లూరు గుట్టలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద రానున్న రోజులలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం మంత్రి సీతక్క,కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి సీతక్క మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల వసతులను కల్పించడం జరిగిందని తెలిపారు. ని

# మరో 20 వేల మందికి ఇందిరమ్మ ఇళ్లు

వరంగల్, మే 12 (

తెలంగాణలోని అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు రేవంత్ సర్కార్ దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి దశలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసింది. సర్వే అనంతరం 65వేల మంది లబ్ధిదారుల్లో ఇప్పటి వరకు 47వేల మంది లబ్ధిదారులకు కలెక్టర్లు ఇండ్లను సాంక్షన్ చేశారు. రీసర్వే పూర్తి అవుతున్నందున మిగతా వారికి కూడా త్వరలో కలెక్టర్లు ఇండ్లను సాంక్షన్ చేయనున్నారు. ప్రస్తుతం తొలి దశలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి.



దశలో ఇప్పటి వరకు 20వేల ఇండ్ల నిర్మాణం బేస్మెంట్ పనులు మొదలుకాగా.. ఇందులో 5వేల మంది బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేశారు. ప్రభుత్వం నుంచి రూ.1లక్ష ఆర్థిక సాయం అందుకుని గోడలు కూడా నిర్మిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పూర్తి చేస్తున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం తొలి దశ సాయం అందజేస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అందుకు అనుగుణంగా గత కొద్దిరోజుల నుంచి ప్రతి సోమవారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు తొలిదశ సాయాన్ని అధికారులు జమ చేస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 100మంది బేస్మెంట్, గోడలు, స్లాబ్, ప్లాస్టింగ్ పూర్తి చేశారు. ఈ నెలాఖరుకు మరో కొంత మంది స్లాబ్ పూర్తి చేయనున్నారు. ఈ నెల చివరిలో సీఎం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గృహ ప్రవేశం చేయించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.తొలి దశలో ఇండ్ల నిర్మాణం వేగంగా జరుగుతుండగా.. రెండో విడత లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ శనివారంతో ముగిసింది. 2.08లక్షల మందిని ఎంపిక చేసిన అధికారులు ఇందులో 1.05లక్షల మంది సర్వే పూర్తిచేసి కలెక్టర్లకు ఎంపీడీవోలు లిస్ట్ ను పంపించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదించగానే మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేయనున్నారు.

5 లక్షల్లో నిర్మాణం ఎలా

రాష్ట్రంలోని ఇల్లులేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే తొలి విడత 71వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా.. ఇందులో 65వేల మంది అర్హులుగా తేలారు. వీరిలో 3వేల మంది లబ్ధిదారులు బేస్ మెంట్ పూర్తి చేయగా.. మరో 20వేల మంది ఇండ్ల నిర్మాణం స్టార్ట్ చేశారుమరోవైపు రెండో దశలో లబ్ధిదారుల ఎంపిక చివరి దశకు చేరుకుంది. ఈ పథకం కింద ప్రభుత్వం దశల వారిగా రూ.5లక్షలు నగదు అందజేస్తుంది. అయితే, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే నిర్మించుకోవాలని ప్రభుత్వ షరతు విధించిన విషయం తెలిసిందే. మరోవైపు ప్రభుత్వం ఇచ్చే సొమ్ముకంటే ఇంటి నిర్మాణంకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుండటంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు వెనుకాడుతున్నారు. అయితే, ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు ఓ సంస్థ ముందుకొచ్చింది.కేవలం ఆరుగురు వర్కర్ల సాయంతో, 75చదరపు గజాల్లో ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షల్లోనే 15రోజుల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు ఓ ప్రైవేట్ కంపెనీ ముందుకొచ్చింది. అంతేకాదు.. షేర్ వెల్ టెక్నాలజీని ఉపయోగించి ఎలాంటి ఇటుక వాడకుండా కేవలం అల్యూమినియం ఫ్రేమ్ వర్క్ కాంక్రీట్ గోడలతో పక్కా ఇంటిని హౌసింగ్ డిపార్ట్ మెంట్ పర్యవేక్షణలో ఆ సంస్థ నిర్మించింది. ఇలా నాలుగు మోడల్ హౌస్ ల నిర్మాణాన్ని ఇప్పటికే పూర్తి చేసింది.రాష్ట్రంలోని నాలుగు నియోజకవర్గాల్లో హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారుల పర్యవేక్షణలో నాలుగు మోడల్ హౌస్ ల నిర్మాణాన్ని కంపెనీ పూర్తి చేసింది. ఆరుగురు కార్మికులు రోజుకు 16గంటలు పనిచేసి ఈ ఇండ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఈ ఇంటి నిర్మాణాలకు లైఫ్ టైం 30ఏండ్లుగా కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఆయా చోట్ల పూర్తయిన ఇండ్లను త్వరలో మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించేందుకు హౌసింగ్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ అధునాతన షేర్ వెల్ టెక్నాలజీతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లలో 400 ఎస్ఎఫ్టీలో బెడ్ రూమ్, కిచెన్, హాల్, రెండు బాత్ రూమ్స్ తో 75గజాల జాగలో నిర్మిస్తున్నారు. 400 ఎస్ఎఫ్టీ నుంచి 600 ఎస్ఎఫ్టీ వరకు నిర్మించుకోవచ్చని, ఇందుకు మరికొంత ఎక్కువ ఖర్చు అవుతుందని సంస్థ తెలిపింది. ప్రస్తుతం తాము 400 ఎస్ఎఫ్టీతో మోడల్ హౌస్ నిర్మించామని, ఈ ఇంటిలో కూడా సెల్ఫ్ లు, దాబా మీదకు వెళ్లేందుకు మెట్లు నిర్మించేందుకు ఎలాంటి అదనపు ఖర్చును త్వరలో ఖరారు చేస్తామని, లబ్ధిదారులు అంగీకరిస్తే వారికి నచ్చిన విధంగా నిర్మించి ఇస్తామని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.

# మంత్రి ఆనంకు ఘన స్వాగతం

ఒంగోలు మే 12

సోమవారం ఒంగోలు లో నిర్వహించనున్న డీఆర్సీ మీటింగ్కు వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి ఘన స్వాగతం లభించింది. అయన ప్రకాశం జిల్లా ఇన్చార్జ్ మంత్రి హోదాలో జిల్లా పర్యటన చేస్తున్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని జిల్లా శాసన సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సాదరంగా స్వాగతించారు.

# వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న మంత్రి అనిత

విశాఖపట్నం మే 12

సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఆమెకు అలయ అధికారులు ఆలయ మర్యాదలతో హోం మంత్రికి ఘన స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసారు. తరువాత అధికారులు మంత్రి అనితకు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేసారు.

# హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ మే 12

హుస్నాబాద్ ఎల్లమ్మ ఉత్సవాలు బోనాలు ప్రారంభమయ్యాయి.మళ్ళీ పౌర్ణమి వరకు జరిగే ఉత్సవాలు లక్షలాది మంది పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.హుస్నాబాద్ నాయకులు ప్రజలంతా మీకు ఆతిధ్యం ఇచ్చి ఇందులో భాగస్వామ్యం అవుతున్నారు.ప్రభుత్వం పక్షాన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.ఈ ప్రాంత ప్రజలకు కొంగు బంగారం గా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఇస్తుంది.అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాం.కాకతీయుల కాలం నాటి నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ కీ చరిత్ర ఉంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నాం.హుస్నాబాద్ నియోజకవర్గం అంతా మంచిగా ఉండాలని కోరుకున్నఎల్లమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామనిబోనాలు పట్నాలు, ఒడిబియ్యం కార్యక్రమాలు జరుపుకుంటారు.అందరూ సుభిక్షంగా ఉండాలని ఎల్లవ్వ తల్లి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని వేసుకుంటున్న.

# వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని నియోజకవర్గ సమన్వయకర్తలతో పరామర్శించిన డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి

## 50 వేల రూపాయలు సాయం చేసిన విజయ జ్యోతి

బద్వేలు మే 12

వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి శ్రీ సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలంలోని కళ్లి తాండా గ్రామానికి వెళ్లి దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె మురళి నాయక్ తండ్రి శ్రీ రాం నాయక్, తల్లి జ్యోతి భాయిని ఓదార్చి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.

తరువాత, కాంగ్రెస్ నాయకులు మురళి నాయక్ సమాధిని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విజయ జ్యోతి మురళి నాయక్ కుటుంబానికి తన ఒక నెల పెన్షన్ మొత్తం 50,000/- నగదు సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విజయ జ్యోతి , దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులు ఎప్పటికీ మరచిపోలేనివారని, మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పులివెందుల, ప్రొద్దుటూరు, కమలాపురం అసెంబ్లీ సమన్వయకర్తలు ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ భాష ,అశోక్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ డాక్టర్ అన్వర్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, మైనార్టీ నగర అధ్యక్షులు ముబారక్ భాషా, హరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న మేయర్ డాక్టర్ శిరీష.

తిరుపతి మే 12

శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లిని సోమవారం ఉదయం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష దర్శించుకున్నారు.

సోమవారం సున్నపు కుండలు వేషాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ఈఓజయకుమార్,

అర్చకులు ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మన గ్రామ దేవత గంగమ్మ జాతర భక్తుల సంతోషాల మధ్య కోలాహాలంగా జరగాలని కోరుకుంటున్నాను. భక్తులకు, తిరుపతి నగర ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలని ఆలయ అధికారులను కోరారు.

# ఏపీలో మాలలకు నాయకత్వం అవసరం: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

తిరుపతి మే 12

ఆంధ్రప్రదేశ్?లో ఎక్కువ సంఖ్య ఉన్న కులం మాల కులమని.. హక్కుల కోసం ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. "మాలల సంఖ్య అంత ఉందా.. వారికి అంత ధైర్యం ఉందా.. ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తారా" అని ప్రభుత్వాలు, నాయకులు చూస్తున్నారని.. మాలలను ఏకథాటిపైకి తీసుకొచ్చి సత్తా ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. 'తిరుపతి మాలల ఆత్మీయ సభ'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో.. ఈ ప్రాంతంలో మాలల సంఖ్య ఎక్కువగాఉందని.. ఇలాంటి మీటింగ్ లలో అందరూ పాల్గొని.. ప్రభుత్వాలకు బలమైన మెసేజ్ పంపాల్సిన అవసరం ఉందని చెప్పారు ఎమ్మెల్యే వివేక్. అప్పుడే మాలలకు అన్యాయం చేయవద్దు అని ప్రభుత్వాలు భావిస్తాయని అన్నారు. మాలలు ఐక్యంగా ఏకథాటిపైకి రావాల్సిన అవసరం ఉందని, నాయకత్వ బాధ్యత ఎవరైనా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల స్పందన ఉన్నప్పుడే నాయకత్వం వస్తుందని చెప్పారు. మాలల హక్కులు, ఆత్మ గౌరవం కోసం కొట్లాడుతుంటే తనను సస్పెండ్ చేయమని చాలా మంది డిమాండ్ చేశారని.. కానీ మాల జాతి కోసం బయటికి వస్తానని చెప్పి బయలుదేరానని అన్నారు. జాతి కోసం కొట్లాడేందుకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని అన్నారు. మాలలు ఐక్యంగా ఉండాలని.. ఐక్యంగా పోరాటం చేసి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వివేక్ సూచించారు. మాలలు చాలా అసోసియేషన్ లు పెట్టుకుని ఎవరికి వారే అన్నట్లుగా ఉన్నారని, అందరూ ఏకథాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో పరేడ్ గ్రౌండ్ మీటింగ్ తో అందరినీ ఏకథాటిపైకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఆ సభ ద్వారా మాలల సంఖ్య ఏంటో చూపించామని చెప్పారు.హైదరాబాద్ లో నిర్వహించిన 'మాలల సింహగర్జన సభ' స్పాన్సర్డ్ మీటింగ్ కాదని.. సొంత ఖర్చులతో మీటింగ్ కు వచ్చారని తెలిపారు. దేశంలో అంతటి భారీ ఎత్తున ఒక కులం మీటింగ్ ఈ మధ్య ఎక్కడా జరగలేదు.. కానీ హైదరాబాద్ లో జరిగిందని చెప్పారు.

ఎస్సీ, ఎస్టీల బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేయడం లేదు:

ఎస్సీ, ఎస్టీలకు 25 శాతం, 30 శాతం బడ్జెట్ కేటాయిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతాయని, కానీ బడ్జెట్ మొత్తాన్ని ఖర్చు చేయరని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంటకస్వామి అన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు 25 శాతం బడ్జెట్ ఇస్తామని చెప్పి.. బడ్జెట్ ను డైవర్ట్ చేస్తున్నారు. దళితులు నోరు విప్పడం లేదని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నాయి ప్రభుత్వాలు అని అన్నారు. అందుకోసం కొట్లాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వంలో ఉద్యోగాలు తగ్గిపోయాయని.. అన్నీ ఔట్ సోర్సింగ్ చేస్తున్నారని.. ప్రభుత్వ ఉద్యోగాల కోసం కొట్లాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. కొట్లాడినపుడే.. ఆర్థికంగా పైకి వచ్చినప్పుడే కుల వివక్ష పోతుందని ఈ సందర్భంగా చెప్కారు. రిజర్వేషన్ లతో బెనిఫిట్ అయిన వారు ప్రత్యేక ఆర్గనైజేషన్ లుగా ఏర్పడాలని.. ఒక్కో ఉద్యోగి ఒక పది మందికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. అందరినీ ప్రయోజకులను చేయాలని సూచించారు. తమ తండ్రి వెంకటస్వామి కూడా అప్పట్లో దళితులందరి కోసం కొట్లాడారని తెలిపారు. రేపటి తరాల భవిష్యత్తు మన పోరాటాలపైనే ఆధారపడి ఉందని అన్నారు వివేక్. ఎంతో కులవివక్ష ఉన్నప్పటికీ డా.అంబేడ్కర్ 23 డిగ్రీలు సాధించారని చెప్పారు. అంబేడ్కర్ పోరాటాల ఫలితంగానే మనం ఇప్పుడు ఇలా ఉన్నామని.. మన పోరాటాలు మన భవిష్యత్ తరాలను నిర్ణయిస్తాయని చెప్పారు ఎమ్మెల్యే వివేక్.

# ఏపీలో ఉపాధ్యాయల బదిలీల ప్రక్రియకు సర్వం సిద్ధం

అమరావతి : మే 12

ఏపీలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియకు సర్వం సిద్ధమైంది.మే 15వ తేదీనుంచి ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం ప్రణాళిక చేస్తోంది. ముందుగా ప్రధానోపాధ్యాయుల బదిలీలు నిర్వహించే అవకాశం ఉంది. స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించే అంశం కూడా పరిశీలనలో ఉంది.

బదిలీల ప్రక్రియ:

ఏపీలో ఉపాధ్యాయుల బదిలీలు మే 15వ తేదీ నుంచి ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.

ప్రధానోపాధ్యాయుల బదిలీలు:

తొలుత ప్రధానోపాధ్యాయుల బదిలీలు జరిగే అవకాశం ఉంది, ఆ తర్వాత ఇతర ఉపాధ్యాయుల బదిలీలు చేపడతారు.

స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులు:

స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించే అంశం కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.

ఆదర్శ పాఠశాలలు

ఆదర్శ ప్రాథమిక పాఠశాలల విధానానికి అనుగుణంగా ఉపాధ్యాయుల బదిలీలు, పోస్టుల సర్దుబాట్లను కూడా చేయనున్నారు.

ప్రక్రియ:

బదిలీలు, పదోన్నతులు, ఇతర ప్రక్రియలు మే 31వ తేదీ లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

చట్టం:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయుల బదిలీల క్రమబద్ధీకరణ చట్టం-2025 ప్రకారం బదిలీలు చేయనున్నారు.

జీవో:

జీవో 117ను రద్దు చేసి, బదిలీల ప్రక్రియను ప్రారంభించనున్నారు.

# ప్రతి జిల్లాలో ఒక దేవాదాయ శాఖ కార్యాలయం: మంత్రి ఆనం

ఒంగోలు మే 12

ఒంగోలులో దేవాదాయ శాఖకి సంబంధించిన అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాన్ని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం మంత్రి ఆనం మాట్లాడుతూ ఒంగోలు నగరంలో దేవాదాయ శాఖకు సంబంధించినటువంటి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నూతన భవనాన్ని నేడు ప్రారంభించడం జరిగింది. దాదాపు కోటి రూపాయల ఖర్చుతో భవన నిర్మాణం చేయడం జరిగింది . ప్రతి జిల్లాలో ఒక దేవాదాయ శాఖ కార్యాలయం ప్రారంభం చేయాలి అనేది కూటమి ప్రభుత్వం యొక్క నిర్ణయం. దేవాదాయ శాఖకు సంబంధించి సొంత భవనం ప్రతి జిల్లాలో ఉండాలి అనేది చంద్రబాబు నాయుడు నిర్ణయం. ఈ మధ్యలోనే నెల్లూరులో ఒక కార్యాలయం ప్రారంభించడం జరిగింది. త్వరలో తిరుపతి జిల్లాలో రీజనల్ జాయింట్ కమిషనర్ కార్యాలయం మరియు అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం కూడా ప్రారంభం జరగబోతుంది. మా కూటమి ప్రభుత్వం వచ్చిన పది మాసాలలో దేవాదాయ శాఖకు సంబంధించి ఎన్నికల హామీల్లో ప్రకటించిన దాదాపు హామీలు నెరవేర్చడం జరిగింది. ధూప దీప నైవేద్యాల కింద గత ప్రభుత్వ హయాంలో 5000 ఉంటే నెలకు మా కూటమి ప్రభుత్వంలో దాదాపు 5,600 దేవాలయాలకు నెలకు పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. మరొక 300ఆలయాలకు ప్రతిపాదనలకు వచ్చాయి వాటికి కూడా పరిశీలిస్తున్నాం. సిజిఎఫ్ పథకం కింద ఆలయాల పునరుద్ధరణ కొరకు నిధులు మంజూర ప్రక్రియ కూడా కొనసాగుతుంది. రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలు, శాసనసభ నియోజకవర్గాల నుంచి వచ్చినటువంటి వినతులను క్షుణ్ణంగా పరిశీలించి ఆలయాల అభివృద్ధికి, ధూప దీప నైవేద్యాలకు నిధులు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. ప్రాంతాలవారీగా మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ ను పరిగణలోకి తీసుకొని నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం దాదాపు 100 కోట్ల రూపాయలు ఆలయాల నిర్మాణం కోసం పునరుద్ధరణ కోసం కేటాయించడం జరుగుతుంది. వేద పండితులకు ఎన్నికల హామీల్లో ప్రకటించినట్లుగా సంభవన కింద ఒక్కొక్కరికి 3000 రూపాయలు క్రింద మూడు సంవత్సరాలు పాటు ఇచ్చేందుకు ప్రభుత్వం చొరవ తీసుకుంది ఆ ప్రక్రియ గత నెలలోనే ప్రారంభమైందని అన్నారు. ఆలయాల్లో ఉన్న అర్చకులకు 15వేల రూపాయలు, ఆలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులకు 20వేల రూపాయలు ఇచ్చేందుకు ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేశాం. రాష్ట్రంలో ప్రధాన దేవాలయాలలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. ? దేవాదాయ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైంది. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆలయంలో చెట్లు కూడా నాటించేందుకు అధికారులను ఆదేశించామని అన్నారు.

ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమం కూడా ఆగమపండితుల నిర్ణయం ప్రకారమే జరుగుతోంది. ? దేవాదాయ శాఖ అధికారులకు జోక్యం లేకుండా స్వామివారి నిత్య కార్యక్రమాలలో ఆగమపండితులదే తుది నిర్ణయం అంటూ ఆదేశాలు జారీ చేశామని అన్నారు.

# హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన యస్. సదానందం:

హుస్నాబాద్

హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన యస్. సదానందం, మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కలసి పుష్పగుచ్చాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా సిపి. అభినందించి హుస్నాబాద్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు మరియు గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మరియు అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు.

ఎసిపి వ్యక్తిగత వివరాలు:

1996 బ్యాచ్, ఎస్ఐ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పనిచేయడం జరిగింది.

సీఐగా వరంగల్ పిటిసి, ఉట్నూర్, అదిలాబాద్ జిల్లాలో పనిచేయడం జరిగింది.

ఏసీపీగా ప్రమోషన్ పొంది కరీంనగర్ ఇంటలిజెన్స్ లో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని, సోమవారం హుస్నాబాద్ ఏసిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# కాలికి గాయమైందని వెళ్తే.. ప్రాణం పోయింది

సూర్యాపేట మే 12

కాలికి గాయమైందని వెళ్తే.. ప్రాణం పోయింది

తెలంగాణ : కాలుకు గాయమైందని ఆస్పత్రికి వెళ్లిన యువకుడు ప్రాణాలు పోగొట్టుకున్నాడు. సూర్యాపేట జిల్లా ఎర్కారం గ్రామానికి చెందిన పరమేష్(25) ఈ నెల 5న కుడికాలు పాదానికి రేకు గీసుకొని గాయమైంది. ఓ ప్రైవేటు ఆస్పత్రిలో అతడికి సర్జరీ చేశారు. 9న వైద్యులు అతడి మెదడులో రక్తస్రావమైందని అనడంతో కుటుంబసభ్యులు సర్జరీకి రూ.3 లక్షలు ఇచ్చారు. శనివారం పరమేష్ పరిస్థితి విషమంగా ఉందనడంతో గాంధీకి తరలించారు. అక్కడి వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు.

# తిరుపతి జిల్లాలో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

తిరుపతి మే 12

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం అగరాల హైవే రోడ్డుపై ప్రమాదం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి తమిళనాడు తిరువన్నమలై నుంచి శ్రీవారి భక్తులుతో తిరుపతికి వస్తున్న ఆర్టీసీ బస్సు అదుపుతప్పి డివైడర్ ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 30 మందికి పైగా ప్రయాణికులు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, గాయపడిన వారిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వారిలో చిన్నారులు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.

# అల్లూరి జిల్లాలో ఘోరం.. ఇద్దరు బావమర్దులను ఒకేసారి త్రిశూలంతో పొడిచి హత్య చేసిన బావ

దంపతుల మధ్య చెలరేగిన ఘర్షణ ఇద్దరు నిండు ప్రాణాలు తీసింది.తమ అక్కతో గొడవ పడుతున్నాడని.. బావపై ఇద్దరు బావమర్దులు గొడవకు దిగారు.అది పెద్ద ఘర్షణగా మారింది.చివరికి ఆ బావ, తన ఇద్దరు బావమర్దులను హత్య చేశాడు.ఈ దారుణ ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే విధి మండలం చింతపల్లి క్యాంపులో చోటు చేసుకుంది.కిముదు కృష్ణ, కిముదు రాజులను వాళ్ల బావ గెన్ను ఒకేసారి ఇద్దరినీ శూలంతో పొడిచి హత్య చేశాడు.ఈ ఘర్షణను అడ్డుకోబోయిన మరో వ్యక్తికి కూడా గాయాలు అయ్యాయి.మృతదేహాలను పోస్టుమర్టం నిమిత్తం సీలేరు ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వ్యక్తి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటనపై పోలీసుల విచారణ లో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ సిబ్బంది ధర్నా

మచిలీపట్నం మే 12

మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోసెక్యూరిటీ సూపర్వైజర్ పై అంబులెన్స్ డ్రైవర్ దాడికి దిగాడు. దాంతో




సెక్యూరిటీ సిబ్బంది విధులను బాయ్ కాట్ చేసారు. ఆసుపత్రి ముందు ధర్నాకు దిగారు. సెక్యూరిటీ సూపర్వైజర్ ఎం వెంకటేశ్వరరావు పై దాడిని ఖండిస్తూ ఆస్పత్రి ముందు ధర్నాకు దిగారు. దాడికి పాల్పడిన అంబులెన్స్ డ్రైవర్ బట్రాజు రాంబాబు. గతంలో ఇతర సిబ్బందిపై కూడా దాడి చేసిన పట్టించుకోలేదని సిబ్బంది వాపోయారు. చర్యలు తీసుకునే వరకు విధులకు హాజరుకామని తేల్చి చెప్పారు. మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపర్డెంట్ కు ఫిర్యాదు చేసారు

# రైతుల శ్రేయస్సుకే కాంగ్రెస్ ప్రభుత్వం.

కమాన్ పూర్ మే 12

రైతుల శ్రేయస్సు కే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది అని అలాగే కమాన్పూర్ వ్యవసాయ సహకార సంఘం ద్వారా 768 మంది రైతుల కు చెందిన 68,393.4 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో నాగారం 47 మంది రైతుల 4280.8 క్వింటాళ్లు గుండారం 105 మంది రైతుల 8600 జూలపల్లి 75 మంది రైతుల 6410/4 క్వింటాళ్లు గొల్లపల్లి 55 మంది రైతుల 4500క్వింటాళ్లు సిద్ది పల్లె 55 మంది రైతుల 5311.6 రొంపికుంటలో 42 మంది రైతుల 4660.6 పెంచికలపేటలో 84 మంది రైతుల 6000 క్వింటాళ్లు, కల్వచర్లలో 63 మంది రైతుల 7900 కింటాలు సుందిళ్లలో 91 మంది రైతుల 7000 కింటాలు పన్నూరులో 73 మంది రైతుల 6000 కింటలు చందనాపూర్ లో 50 మంది రైతుల 4,000 క్వింటాళు నాగేపల్లిలో 28 మంది రైతుల 3730 క్వింటాళ్లు ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రైతుల చేసుకొరి ప్రభుత్వం నేరుగా బ్యాంకుల ద్వారా రైతులకు డబ్బులు అందజేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ వర్షాలు కురిసి తడిసిన ధాన్యం ఉన్న కొనుగోలు చేయడం జరిగింది. రైతుల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని ఇది రైతు ప్రభుత్వం అని పేర్కొన్నారు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం





(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే12: కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి బొడ్డుపల్లి నాగ అక్షయ 600కు 586 మార్కులు సాధించింది.వీరితో పాటు బి హర్షవర్ధన్ 576,ఎస్ మృణాళిని 572,సిహెచ్ జాహ్నవి 562,బి.అలేఖ్య 562,పి.ఋతిక 555, బి.రామ్ చరణ్ 554, ఆర్ నిశాంత్ 554,మార్కులు సాధించారు.

అలాగే 100% ఉత్తీర్ణతతో పాటు 54 మంది విద్యార్థులకు గాను 37 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులను సాధించారు అని శ్రీ చైతన్య పాఠశాల ఆర్ఐ అన్నపూర్ణ కలెక్టర్ కు వివరించారు. అనంతర%శీ% అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాతో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ డీన్ భీరేష్, పదవ తరగతి ఇంచార్జ్ వసంత్ గౌడ్ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే12: ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ప్రజావాణి లో (76) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థినికి అభినందించిన జిల్లా కలెక్టర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే12: కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం రోజున జడ్ పి హెచ్ ఎస్ కల్వరాల్ పాఠశాల పదవ తరగతి 2024- 25 విద్యా సంవత్సరంలో జి.భావిక 581/600 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలిచినందుకు కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ కామారెడ్డి శ్రీ రాజు సార్, ఎసిఇ కామారెడ్డి బలరాం సార్, జడ్పిహెచ్ఎస్ కల్వరాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ప్రజావాణిలో ( 73 ) దరఖాస్తుల స్వీకరణ : కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, భారత శక్తి, ప్రతినిధి, మే 12:ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని కలెక్టర్ తెలిపారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లురెవెన్యూ మాధురి, చంద్ర శేఖర్,



డిఆర్ఓ పద్మజారాణి, ఇతర అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజలనుండి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రజావాణిలో మొత్తం 73 దరఖాస్తులు వచ్చాయని అట్టి వినతులను సంబంధిత శాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. తమ వినతులకు తప్పకుండ పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు ప్రజలకు కలిగించేలా ప్రత్యేక శ్రద్ధ వహించి.. క్షేత్ర స్థాయిలో త్వరగా విచారణ చేసి వివిధ సమస్య ల పైన వచ్చిన వినతులకు పరిష్కారం చూపాలన్నారు.

::బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు::

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లా అధికారులు కలెక్టరేట్ కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని కచ్చితంగా అనుసరించాలన్నారు.కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే అధికారులు సమయపాలన పాటిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చు అన్నారు.బయోమెట్రిక్ హాజరు కోసం ఇంకా రిజిస్టర్ చేసుకొని అధికారులు ఎవరైనా ఉంటే త్వరగా రిజిస్టర్ చేసుకోవాలన్నారు.బయోమెట్రిక్ హాజరు అనుసరించకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా బ్యూరో,భారతశక్తి,మే 12:ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరెట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సమావేశం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి పి ఓ యాదయ్య, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,సీపీ ఓ కిషన్, డి ఈ ఓ అశోక్, డి యమ్ హెచ్ ఓ కోటాచలం, డి ఎ ఓ శ్రీధర్ రెడ్డి,వెల్ఫేర్ అధికారులు శంకర్, దయానంద రాణి, జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, సుపారిటిడెంట్లు సాయిగౌడ్,శ్రీనివాస రాజ్, శ్రీలత రెడ్డి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడే పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష.

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మే12:రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో 3 సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటుగా, వ్యవసాయ డిప్లొమా,వెటర్నరీ డిప్లొమా ప్రవేశం కోసం జరిగే పాలీసెట్-2025ను మే 13వ తేదీ (మంగళవారం) రోజున ఉ. 11.00 గం. నుండి మ. 1.30 గం. వరకు నిర్వహించనున్నట్లు,ఇందు కోసం సకల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,06,000 మంది అభ్యర్థులు హాజరవుతున్న ఈ పరీక్షకు వరంగల్ నగరంలోని 12 కేంద్రాలనుండి 6424 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి ఒక గంట ముందుగానే, ఉదయం 10.00 గంటలకే, అనుమతిస్తారు. కావున విద్యార్థులు ఉదయం 10.00 గంటలకే పరీక్ష హాలులోకి చేరుకొని ఓ ఎం ఆర్ షీట్లోని రెండు వైపుల లోని వివరాలు పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుందన్నారు.

పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట హెచ్ బి /2బి బ్లాక్ పెన్సిల్, ఎరేసర్,బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావలన్నారు.పరీక్ష ప్రారంభమైన ఉ. 11.00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా అభ్యర్థిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడరని తెలిపారు.హాల్ టికెట్ మీద ఫోటో లేకపోతే ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో, ఐడి ప్రూఫ్ (ఆధార్ కార్డు) తప్పనిసరిగా తీసుకురావాలి. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్లు , ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు.

ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం - 60 మార్కులు, భౌతిక శాస్త్రం - 30 మార్కులు, రసాయన శాస్త్రం -





30 మార్కులు కోసం పరీక్ష రాయవలసి ఉంటుంది. వ్యవసాయ, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రం - 30 మార్కులు పరీక్ష రాయవలసి ఉంటుందన్నారు.

# ఏండ్ల నాటి భూ సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి

**-ప్రజావాణిలో నే రైతుతో తంబు (వేలిముద్ర) వేయించి భూ పట్టా పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ మాధురి**

**-సంతోషం వ్యక్తం చేసిన రైతు ,రైతు కుటుంబ సభ్యులు**



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మే 12 :సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మచ్చునూర్ గ్రామానికి చెందిన బేగరి శివయ్యకు సర్వేనెంబర్ 267/అ లో13 గుంటల పట్టా భూమి ఉంది.అయితే 2018 నుంచి ధరణిలో భూ వివరాలు పరిశీలిస్తే ఆ భూమి ధరణి సాంకేతిక నిషేధిత జాబితాలో ఉంది.ఆ రైతు సార్లు అధికారుల చుట్టూ కోట్ల చుట్టూ తిరిగి తిరిగి సమస్య పరిష్కరించక అలసిపోయాడు. గత మాసంలో ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశాడు. ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించే విధానంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రత్యేకత చొరవ చూపుతూ ఈ సమస్యను ధరణి సాంకేతిక నిషేధిత సమస్య నుండి నేటి భూభారతి చట్టం తో ఆ సమస్యను వెంటనే పరిష్కరించి నిషేధిత జాబితా నుండి రైతు సొంత భూమిగా మార్చి నేటి ప్రజావాణి కార్యక్రమంలోనే తంబు (వెలిముద్ర) వేయించి సమస్యను చాలా త్వరగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిష్కరింపజేశారు.

పరిష్కరించిన సమస్యను రైతు పట్టా భూమి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి రైతుకు అందజేశారు.2018 నుంచి ఈ సమస్య ఉందని ఎన్నోసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగానని సమస్య పరిష్కారం కాలేదని నేటి ప్రజావాణిలో తన సమస్య పరిష్కారం దొరకడంతో సంతోషంగా ఉందన్నారు జిల్లా కలెక్టర్ గారికి రైతు బేగారీ చిన్న శివయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఉటుకూరి సైదులు పితృవియోగం

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) మే 12:

సూర్యాపేట జిల్లా చివ్వేంల మండల కేంద్రం మోదింపురం గ్రామానికి చెందిన బి ఆర్ యస్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు,మాజీ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రస్తుత హైకోర్ట్ న్యాయవాది ఉటుకూరి సైదులు తండ్రి కీ. శే. ఉటుకూరి జానయ్య (85) అకాల మరణం కుటుంబనికి తీరని లోటు అని తెలిపారు.ఆయనకు భార్య ఉటుకూరి లక్ష్మమ్మ,కుమారులు సైదులు, నాగేశ్వరావు, ప్రసాద్, కూతుళ్లు యశోద, వినోద, శోభారాణి,తమ్ముడు యెసుదాసు వారిని క్రైస్తవ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ పారమర్శించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమం లో పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతకుల సునీల్, యం. ఆర్. పి.యస్ రాష్ట్ర నాయకులు దుబ్బ రమేష్,యం.ఆర్. పి. యస్.సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్, యాదాసు గోపి, కత్తి వెంకన్న పాస్టర్ ఉటుకూరి రాజు, రెవ. ఏర్పుల క్రీస్తోఫర్, పాస్టర్ బాణాల సైమన్ తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి మంచి చేసేది కమ్యూనిస్టులే: బీవీ రాఘవులు

కొణిజర్ల, దేశానికి మంచేదో.. చెడు ఏదో చెప్ప కలిగేది కమ్యూనిస్టులని.. పాకిస్థాన్, భారత్ మధ్య యుద్ధం పరిష్కారంకాదని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. శాంతియుతంగా, ప్రజాస్వామ్యయుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని కమ్యూనిస్టులు చెబితే దేశద్రోహులుగా ప్రచారం చేశారన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం లాలాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సీపీఎం నేత సంక్రాంతి మధుసూదన్‌రావు సంస్మరణ సభకు ఆయన హాజరయ్యారు. మధుసూదన్‌రావు స్తూపాన్ని ఆవిష్కరించిన అనంతరం రాఘవులు



మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా మాటవిని కాల్పుల విరమణ చేసుకుందని విమర్శించారు. మన సమస్యలు.. మన నిర్ణయాలు మనం చేసుకోగలగాలి కానీ అమెరికా మీద ఆధారపడటమేమిటని ప్రశ్నించారు. చివరకు కాల్పుల విరమణతో చివరకు కమ్యూనిస్టులు చెప్పిందే జరిగిందన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. మంచి కమ్యూనిస్టు,పోరాట యోధుడు సంక్రాంతి మధుసూదన్‌రావు అన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ప్రసంగించా. భూక్యా వీరభద్రం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు సాయిబాబా, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పెరిగిన జననాలు

, కొత్తగూడెం: ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కరోనా సమయంలో జననాల రేటు పెరిగింది. 2021లో రాష్ట్రంతో పాటు జిల్లాల్లో నమోదైన జననాల వివరాలు తాజాగా వెల్లడయ్యాయి. 2021లో జిల్లాలో జననాల సంఖ్య 26,504గా ఉంది. వీరిలో 53 శాతం మగ, 47 శాతం ఆడపిల్లలున్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. అంతకు ముందు ఏడాదితో పోల్చితే 2021లో 9,215 జననాలు అత్యధికంగా నమోదయ్యాయి. ఇదే సమయంలో 2020 కన్నా ఆ తర్వాత ఏడాదిలో 3,600 మరణాలు అధికంగా సంభవించాయి. జననాల్లో, మరణాల్లో మగవారే అధికంగా ఉండటం గమనార్హం. జనగణన విభాగం తాజాగా విడుదల చేసిన 'సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం' (సీఆర్ఎస్) నివేదిక-2021లో ఈ వివరాలు వెల్లడయ్యాయి.



పెరిగిన శిశు మరణాలు..

కరోనా సమయంలో జిల్లాలో శిశు మరణాలు(పుట్టిన ఏడాదిలోపు చనిపోయినవారు) పెరిగినట్లు తాజా నివేదిక పేర్కొంది. ఐదేళ్ల క్రితం శిశు మరణాలు ఏడాదికి సగటున ఆరు వరకు నమోదు కాగా, తాజా నివేదిక ప్రకారం అవి 64కి పెరిగాయి. వీరిలో మగ 33, ఆడ శిశువులు 31 మంది ఉన్నారు. ఇదే సమయంలో మృత శిశువుల జననాలూ పెరగడం బాధాకరం. వీరి సంఖ్య 2020లో ఒకటి మాత్రమే కాగా, ఆ తర్వాత ఏడాది ఏకంగా 11కు పెరిగింది. గర్భిణుల్లో ఎనీమియా, పోషకాహార లోపం, ఇతర అనారోగ్య సమస్యల వల్లే మృత శిశు జననాలకు కారణమని వైద్యులు చెబుతున్నారు.

నాలుగైదేళ్ల క్రితం సంభవించిన మరణాల్లో మగవారే అధికంగా ఉన్నారు. 2020లో మొత్తం 8,384 మంది మరణించగా వారిలో 4,640, ఆ తర్వాత ఏడాది 11,984 మంది చనిపోగా వారిలో 7,304 మంది పురుషులే. కొవిడ్ సమయంలో మహిళల కంటే పురుషులే ఎక్కువగా ప్రభావితమయ్యారు. మహమ్మారి విజృంభణతో తలెత్తిన ఆర్థిక సంక్షోభం అత్యధిక ఆత్మహత్యల్ని పురిగొల్పింది. పలువురు మద్యపానం, మత్తు, ఇతర వ్యసనాలబారిన పడ్డారు. మృతుల్లో 60-69 ఏళ్ల వయసువారు ఎక్కువగా ఉన్నట్లు నివేదికలో వెల్లడైంది.

ఆడపిల్లల సంఖ్య తగ్గుతోంది..

ఆకాశంలో సగం.. అంటూ కీర్తించే ఆడ శిశువుల జననాల రేటు కరోనా సమయంలో తగ్గడం గమనార్హం. జిల్లాలో 2020లో 9,010 మంది మగ, 8,279 మంది ఆడ పిల్లలు పుట్టారు. 2021లో 14,059 మంది మగ, 12,445 మంది ఆడ శిశువులు జన్మించారు. 2020లో ఆడ, మగ మధ్య వ్యత్యాసం కేవలం 731 కాగా, మరుసటి ఏడాదికి అది 1,614కి పెరిగింది. చట్టవిరుద్ధమైన లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా ఆడ శిశువులను పురిట్లోనే తుంచివేస్తున్నారనే ఆరోపణలున్నాయి. అందుకే వారి జనన నిష్పత్తి రేటు తగ్గుతోంది.

# మహిళా ఉద్యోగులకు రెండు గనులు

కొత్తగూడెం సింగరేణి, సింగరేణిలో మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వారికి ఒక ఉపరితల (ఓసీ), మరో భూగర్భగనిలో ప్రత్యేకంగా విధులు కేటాయించాలని సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఇటీవల ఆదేశించారు. రెండు గనుల్లో కనీసం ఒక షిఫ్టును ఉద్యోగినులతో నడిపించాలని సూచించారు. తగిన గనులను ఎంపిక చేసే ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో మహిళలు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లోని ఓసీని, మరో భూగర్భగనిని ఎంపిక చేసేపనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

నిబంధనల సడలింపుతో ఎంతో మార్పు

ఒకప్పుడు సింగరేణిలో ఉద్యోగమంటే పురుషులే గుర్తొచ్చేవారు. కాలక్రమేణా ఓసీలు విస్తరిస్తుండగా, మరోవైపు యువతులు ఉద్యోగాల్లో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. గతంలో మహిళల నియామకాలకు అవరోధంగా నిలిచిన నిబంధనల్ని సడలించడంతో మార్పు మొదలైంది. గనుల చట్టం-1952 ప్రకారం మహిళలు బొగ్గు గనుల్లో విధులు చేపట్టేందుకు అనర్హులని పేర్కొన్నారు. దీంతో నేరుగా కాకుండా, కారుణ్య నియామకాల్లోనే (భర్తల్ని కోల్పోయిన మహిళలకు) అవకాశం కల్పిస్తూ వచ్చారు. పాత చట్టాన్ని 2017లో సవరించారు. దీంతో గనుల్లోనూ మహిళల నియామకాలకు మార్గం సుగమమైంది. గత రెండేళ్లలో విడుదలైన నోటిఫికేషన్లకు అనూహ్య స్పందన లభించింది. దీంతో ఉద్యోగినుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం మొత్తం సింగరేణివ్యాప్తంగా 1,984 మంది మహిళా ఉ



ద్యోగులు పనిచేస్తున్నారు. గనులు, డిపార్ట్‌మెంట్లలో పలు విధులు నిర్వర్తిస్తున్నారు. మూణ్నెల్ల క్రితం భర్తీచేసిన మైనింగ్ ఇంజినీర్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఉద్యోగాల్లో అధికారిణులుగా బాధ్యతలు చేపట్టారు.

"ప్రస్తుతం రెస్క్యూ విభాగంలో ఆసక్తిగల ఉద్యోగినులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రత్యేకంగా రెండు గనుల్లో ఒక షిఫ్టును కేటాయించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఉద్యోగినుల సంఖ్య ఇంకొంచెం పెరగాల్సి ఉంది. వీరికి కొత్తగా విధులు కేటాయించేందుకు కొత్తగూడెం ఏరియాలోని పీవీకే-5 భూగర్భగని అనుకూలంగా ఉంటుంది. ఈ దిశగా అవకాశాలను పరిశీలిస్తున్నాం."

# ఊరంతా ఉపాధి బాటే

నిజామాబాద్ వ్యవసాయ పనులు పూర్తి కావడంతో కూలీలకు ఉపాధి హామీ ఆర్థిక చేయూతనిస్తోంది. ఈ నెల ప్రారంభం నుంచే కూలీల సంఖ్య పెరుగుతూ వస్తోంది. వీటిపై నిఘా పెట్టేందుకు ఇప్పటికే గ్రామ స్థాయిలో పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసింది. పైగా నూతన సాంకేతికతను అందుబాటులోకి తెచ్చింది. క్షేత్ర సహాయకులు ఉదయం పనులకు వచ్చిన వారి ఫొటో తీసి నేషనల్ మస్టర్ మానిటరింగ్ సిస్టం(ఎన్ఎంఎంఎస్) పోర్టల్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. పనులు పూర్తయిన తర్వాత మరో దఫా చరవాణిలో చిత్రం తీసి మళ్లీ అందులో పొందుపరుస్తున్నారు. ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నిత్యం 28 వేల నుంచి 31 వేల మంది కూలీలు నమోదవుతున్నారు.

రోజు కూలి రూ. 307

ఈ ఆర్థిక సంవత్సరంలో పనిచేసే కూలీలకు రేటు పెరిగింది. గతేడాది రూ. 300 ఉండగా ప్రస్తుతం రూ.307కు పెరగడంతో డిమాండ్ పెరిగింది. ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించేందుకు అధికారులు ప్రణాళికతో ముందుకెళ్తున్నారు.

ఏయే పనులు చేస్తున్నారంటే?

జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనులకు కూలీలు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

ఇది వరకు చేపట్టినవి చేయకుండా కొత్త పనులు చేస్తున్నారు.



భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు గుట్టలపై భాగం కింద ఇంకుడు గుంతలు, చిన్నచిన్న నీటి కుంటల నిర్మాణం, పొలాలకు వెళ్లేందుకు మట్టి రోడ్లు, సాగుకు యోగ్యంగా లేని బీడు భూములు చదను చేయడం, నర్సరీల నిర్వహణ తదితర రకాల పనులు చేపడుతున్నారు.

వర్షాలు కురిస్తే మొక్కలు నాటే పని తప్ప వేరేవి చేసే పరిస్థితి ఉండదు.

జాబ్ కార్డు ఉండి పని అడిగిన ప్రతి అర్హుడికి కల్పిస్తున్నాం. నీటిని ఒడిసి పట్టేందుకు అవసరమైన కుంటలు బాగు చేస్తున్నారు. ఆసక్తి ఉండి స్థానికంగా ఉండే క్షేత్ర సహాయకుడిని కలిస్తే వివరాలు నమోదు చేసి పని కల్పిస్తారు. ఎండ ఎక్కువ ఉన్నందునా ఉదయమే పనులు చేపట్టాలని ఆదేశించాం.

# సరిపోని పన్నులు.. కానరాని పనులు

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే : మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారైంది పురపాలికల పరిస్థితి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. ఇప్పటి వరకు కొత్త పనులు ప్రారంభం కాలేదు. పాత నిర్మాణాలకు బిల్లుల చెల్లింపులు లేవు. ఏ పని చేయాలన్నా డబ్బుతో ముడిపడిన వ్యవహారం. పైగా పురపాలికల ఖజానా పరిస్థితి అంతంతే. ఇప్పటికే తమ బిల్లులు చెల్లించాలని గుత్తేదారులు అధికారులను కలిసి వేడుకున్నా ఫలితం లేకుండా పోతోంది.

ప్రస్తుతం నీటి ఎద్దడిపైనే దృష్టి

పట్టణాల్లో నీటి ఎద్దడిపైనే యంత్రాంగం ప్రస్తుతం దృష్టి పెట్టింది. ఒక్కో వార్డులో మరమ్మతుల్లోనూ తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. నిధుల కొరతతో మోటార్లు బాగుచేసే పరిస్థితి లేకపోవడం గమనార్హం. 2023లో ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు పురపాలికలకు ప్రత్యేక నిధులు రాలేదు. గతంలో రూ.80 కోట్లు విడుదల కాగా వివిధ ప్రగతి పనులు చేపట్టారు. స్థానిక సంస్థల్లో ఆదాయ వనరులు సమకూరే వీలున్నా.. యంత్రాంగం ఉదాసీన వైఖరి కారణంగా ఖజానా చతికిలపడుతోంది. ఈ విషయమై కామారెడ్డి కమిషనర్ రాజేందర్‌రెడ్డి స్పందిస్తూ.. నిధుల కొరతతో కొత్త పనులు చేపట్టడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులొస్తేనే పనులు జరిగే



వీలుందన్నారు. పాత పనులకు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

నిధులు వేతనాలు, సాధారణ నిర్వహణకే...

జిల్లాలోని పురపాలికల్లో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్‌లు, భవన నిర్మాణ అనుమతుల ఛార్జీలు, వివిధ రూపేణా సమకూరుతున్న పన్నులన్నీ కార్మికుల వేతనాలకే వెచ్చించాల్సి వస్తోంది. పారిశుద్ధ్య వాహనాల మరమ్మతులు, ఇంధనానికి నిధులు సరిపోతున్నాయి. ఇక పట్టణాభివృద్ధిని కాంక్షించి కొత్త పనులు చేపట్టడానికి ఏడాదిన్నరగా సాహసించడం లేదు. జిల్లాలో పన్నుల రూపేణా ఏటా ఆశించిన మేర వసూలు కావడం లేదు. ఆర్థిక సంవత్సరం ముగింపునకు వచ్చేసరికి 78 నుంచి 80 శాతమే వసూలవుతోంది.

# రుణ లక్ష్యం.. రూ.805 కోట్లు

కామారెడ్డి మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రుణ లక్ష్యం ఖరారు చేసింది. 2025-26 వార్షిక ఏడాదిలో రూ.805 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం విధించింది. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం బ్యాంకు లింకేజీ రుణాలను సర్కారు ఏటా అందజేస్తుంది. ప్రభుత్వం నిర్దేశించిన రుణప్రణాళిక ప్రకారం ఈ వార్షిక ఏడాదిలో రుణ లక్ష్యాన్ని అధిగమించడానికి ఐకేపీ అధికారులు సన్నద్ధమవుతున్నారు.

రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు

ప్రస్తుతం జిల్లాలో 17,102 మహిళా సంఘాలు ఉన్నాయి. ఇందులో అర్హత కలిగిన సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తారు. ఒక్కో సంఘానికి రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తారు. ఆయా గ్రూపు సభ్యులు ఏర్పాటు చేసే వ్యాపారం మేరకు రుణాలు ఇస్తారు. చాలా మంది మహిళలు చిన్న, కుటీర పరిశ్రమలు, కిరాణం, పిండిగిర్ని, టైలరింగ్, వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యాపారాలు చేసుకోవడానికి రుణాలు తీసుకుంటారు. గతంలో మహిళా సంఘాలు తీసుకున్న రుణాల్లో రికవరీ శాతం సక్రమంగా ఉన్న కారణంగా ఈ వార్షిక ఏడాదిలోనూ బ్యాంకర్లు త్వరగానే రుణాలు పంపిణీ చేసే అవకాశం ఉంది. గ్రూపు రుణాలే కాకుండా మహిళ వ్యక్తిగతంగా రూ.5 లక్షల వరకు రుణం తీసుకునే అవకాశం ఉంది. వారు దేనికోసం తీసుకుంటున్నారో వివరించాలి. వ్యక్తిగతంగా తీసుకునే రుణాలకు బృందం సభ్యులు పూచీకత్తుగా ఉంటారు.

రాష్ట్ర స్థాయి పురస్కారం

2024-25 వార్షిక ఏడాదిలో జిల్లా లక్ష్యం రూ.802 కోట్లు ఉండగా ఈ మొత్తాన్ని 11,668 మంది సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. రాష్ట్ర స్థాయిలో ఇంత ఎక్కువ సంఘాలకు రుణాలను కామారెడ్డి జిల్లాలోనే పంపిణీ చేయడంతో జిల్లాకు రాష్ట్రస్థాయి పురస్కారం దక్కింది. రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా డీఆర్‌డీవో సురేందర్ అవార్డును అందుకున్నారు.

# విద్యుత్తు తీగలతో జాగ్రత్త గురూ

నిజామాబాద్ అర్బన్: వేసవి కాలంలో వాతావరణంలో మార్పులు సంభవించి అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల తీగలు, స్తంభాలు పడిపోతాయి. దీంతో విద్యుదాఘాతాలు సంభవిస్తుంటాయి. తడిసిన స్తంభాలు, సపోర్టింగ్ తీగలు, ఇతర



పరికరాలను తాకితే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది. జాగ్రత్తలు పాటించకుంటే వ్యవసాయ మోటార్లు రైతుల ప్రాణాల్ని బలి తీసుకుంటాయి. మూగజీవాలు మృత్యువాత పడుతుంటాయి.

ఏం చేయొద్దంటే?

సొంతంగా నియంత్రిక ఫ్యూజులు మార్చడం, ఏబీ స్విచ్‌లు నియంత్రించడం, కాలిన తీగలను సరి చేయడం ప్రమాదకరం.

వ్యవసాయ మోటార్లు, స్టార్టర్లను నేరుగా చేతితో తాకొద్దు. మోటారు, ఫుట్‌వాల్వ్‌లకు సర్వీసు తీగలు తగలకుండా చూడాలి.

వర్షాలు కురిసే సమయంలో స్తంభాలు, సపోర్టింగ్ తీగలను చేతితో ముట్టుకోవద్దు.

ఇళ్లలో దుస్తులు ఆరేసేందుకు ఇనుప తీగలు వాడొద్దు.

గృహాల్లో ఐఎస్ఐ నాణ్యత గల తీగలు, పరికరాలు మాత్రమే వినియోగించాలి.

వ్యవసాయ మోటార్లకు ఎర్తింగ్ చేయించడం మంచిది.

ఈదురు గాలులకు తీగలు కిందపడితే వాటిని తాకొద్దు. వెంటనే స్థానిక లైన్‌మెన్‌కు సమాచారం ఇవ్వాలి.

సొంతంగా పనులు చేసుకోవద్దు

గృహాలు, వ్యవసాయ మోటార్ల వద్ద ప్రజలు, రైతులు సొంతంగా మరమ్మతులు చేయొద్దు. తీగలు తెగిపడితే స్థానిక లైన్‌మెన్‌కు సమాచారం ఇవ్వాలి. లేదంటే 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలి. ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌తోనూ పనులు చేయించొద్దు. మా శాఖ సిబ్బందికి తెలియజేస్తే వారే పరిష్కరిస్తారు.

# ఉన్నతీకరించినా.. వేతనం పెరగలే

నిజామాబాద్ అంగన్‌వాడీల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వీటిల్లో సత్ఫలితాలు వస్తున్నాయి. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా ఉన్నతీకరిస్తూ గతేడాది జనవరిలో నిర్ణయమైంది. అప్‌గ్రేడ్ అయిన కేంద్రాల టీచర్ల వేతనాలు పెంచాలని ఆందోళన చేశారు. ఎట్టకేలకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం వీరికి ప్రధాన అంగన్‌వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నిజామాబాద్ అర్బన్, డిచ్‌పల్లి, బోధన్, ఆర్మూర్, భీమ్‌గల్ ప్రాజెక్టులున్నాయి. వీటి పరిధిలో 135 మినీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీలుగా మార్చారు. ఇందులో పనిచేస్తున్న టీచర్లను ప్రధాన అంగన్‌వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పించారు. వీరు పలుమార్లు ఆందోళనకు దిగడంతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. నెలవారీ వేతనం రూ.13,650 పెంచాలని ఆదేశించారు. ఏప్రిల్‌లో ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇప్పటికే ఖాళీగా ఉన్న టీచర్లు, ఆయాల పోస్టుల వివరాలు ప్రభుత్వానికి నివేదించారు. అనుమతి రాగానే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భర్తీ చేయనున్నారు.

# కొయ్యలకు నిప్పు.. భూసారానికి ముప్పు

ఆర్మూర్ ఉమ్మడి జిల్లా వాప్తంగా యాసంగిలో 4.32 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. కోతలు పూర్తయ్యాయి. కొనుగోళ్లు కూడా దగ్గర పడ్డాయి. పొలాల్లో మిగిలిన వరి కొయ్యలను దున్నాలంటే సమయం పడుతుందని, ఖర్చు అవుతుందని చాలా మంది తగలబెడుతున్నారు. ఒక్కసారి అగ్గి రాజేస్తే చాలు గంటలో కాలిపోతుందని భావిస్తున్నారు. ఎలాంటి కొయ్యలనైనా కొన్ని రసాయనాలు కలిపి దమ్ము చేసి ఉంచితే వారంలో సేంద్రియ కర్బనంగా మారుతుందని వ్యవసాయ, అనుబంధ శాఖలు చెప్పకపోవడం కూడా విమర్శలకు తావిస్తోంది. ఎవరో ఒకరు చేసిన తప్పునకు చుట్టూ వందలాది ఎకరాలు బుగ్గిగా మారుతున్నాయి. హరితహారం చెట్లతో పాటు, పంపుసెట్లు, కరెంటు వైర్లు, నీటిసరఫరా పైపులు కాలిపోయి రూ. లక్షల్లో ఇతర రైతులు నష్టపోతున్నారు.



# టారిఫ్ వార్‌కు బ్రేక్.. 90 రోజుల వాయిదాకు అమెరికా, చైనా ఓకే

పరస్పర ప్రతీకార సుంకాల ప్రకటనలతో ప్రపంచ దేశాలకు, స్టాక్ మార్కెట్లకు కంటి మీద కునుకులేకుండా చేసిన అమెరికా, చైనా ఓ అవగాహనకు వచ్చాయి. పోటాపోటీగా విధించుకున్న టారిఫ్‌లను తాత్కాలికంగా తగ్గించేందుకు నిర్ణయించాయి. ఇరుదేశాలు 90 రోజుల పాటు తమ టారిఫ్‌లను 115 శాతం మేర తగ్గించుకుంటాయని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా జరిగిన వాణిజ్య చర్చల్లో భాగంగా ఈ నిర్ణయం వెలువడింది.

వివిధ భాగస్వామ్య దేశాలపై ప్రతీకార సుంకాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై భారీగా టారిఫ్‌లు విధించారు. ప్రతిగా ఆ దేశం కూడా టారిఫ్ వార్‌కు దిగింది. దీంతో ట్రంప్ చైనా ఉత్పత్తులపై అమెరికా తన టారిఫ్‌లను 145 శాతానికి పెంచగా.. చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. ఆర్థిక మాంద్యం భయాలు తలెత్తాయి.

ఈ క్రమంలో అమెరికా, చైనా ప్రతినిధులు స్విట్జర్లాండ్ వేదికగా జరిపిన వాణిజ్య చర్చల్లో టారిఫ్‌లను తాత్కాలికంగా వాయిదా వేసేందుకు నిర్ణయించారు. ఇందులోభాగంగా అమెరికా దిగుమతులపై చైనా తన సుంకాలను 115 శాతం అంటే 125 శాతం నుంచి 10 శాతానికి తగ్గించనుంది. మరోవైపు చైనా దిగుమతులపై అమెరికా తన సుంకాలను 145 శాతం నుంచి 30 శాతానికి తగ్గిస్తుంది. 90 రోజుల పాటు ఈ టారిఫ్‌లు అమల్లో ఉండేలా ఇరుదేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.

# ఫుల్ జోష్‌లో స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 2500 పాయింట్లు జంప్




దేశీయ మార్కెట్లు నేడు ఫుల్ జోష్‌లో ఉన్నాయి. భారీ లాభాల్లో కదలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు, భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం వంటి పరిణామాలతో బుల్ పరుగులు తీస్తోంది. దీంతో సెన్సెక్స్ ఏకంగా 2500 పాయింట్లకు పైగా పెరగ్గా.. నిఫ్టీ 24,700 మార్క్ పైన ట్రేడ్ అవుతోంది.

మధ్యాహ్నం 12.40 గంటల సమయానికి సెన్సెక్స్ 2,532.58 పాయింట్ల లాభంతో 81,987.05 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 789.30 పాయింట్లు ఎగబాకి 24,797.30 దగ్గర కొనసాగుతోంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా మిగిలిన షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా లాభాల్లో ట్రేడవుతున్నాయి.

మార్కెట్ల ర్యాలీకి కారణాలివే..

'ఆపరేషన్ సిందూర్ తర్వాత సైనిక ఘర్షణను ఆపేందుకు భారత్-పాకిస్థాన్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కాస్త తగ్గడం మదుపర్ల సెంటిమెంట్‌ను బలపర్చింది.

ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికా-చైనా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా ముగిసినట్లు తెలుస్తోంది. వాణిజ్య యుద్ధంలో నష్టాన్ని తగ్గించే దిశగా ట్రేడ్ డీల్ )కు ఇరుదేశాలు సుముఖత చూపించినట్లు వార్తలు వస్తున్నాయి.

ఎప్పటినుంచో చర్చల దశలో ఉన్న భారత్- బ్రిటన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారైన సంగతి తెలిసిందే. అలాగే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై తదుపరి దశ చర్చలు జరిపేందుకు భారత్, ఐరోపా సమాఖ్య (ఈయూ) ప్రతినిధులు సోమవారం సమావేశం కానున్నారు. సాధ్యమైనంత త్వరగా మొదటి దశ ఒప్పందం కుదుర్చుకోవడమే లక్ష్యమని అధికార వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితుల నేపథ్యంలో.. రెండు దశల్లో ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి.




# అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్లకు ఆదరణ

దిల్లీ: స్టాక్ మార్కెట్లలో అధిక ఒడుదొడుకులు ఎదురవుతున్న నేపథ్యంలో, అగ్రెసివ్ హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్)లకు ఆదరణ పెరుగుతోంది. 2025 ఏప్రిల్‌లో ఈ విభాగం ఆస్తుల విలువ రూ.2.26 లక్షల కోట్లకు చేరడమే ఇందుకు నిదర్శనం. 2024 ఏప్రిల్‌తో పోలిస్తే ఇది 12% ఎక్కువ. గత ఏడాది కాలంలో మదుపర్ల సంఖ్య 3.5 లక్షలు పెరిగి, దాదాపు 58 లక్షలకు చేరిందని భారత మ్యూచువల్ ఫండ్స్ సంఘం (యాంఫీ) గణాంకాలు చెబుతున్నాయి. వృద్ధి, స్థిరత్వం కలిగి ఉండే హైబ్రిడ్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టడంపై మదుపర్లు దృష్టి సారిస్తున్నారనడానికి ఈ గణాంకాలే నిదర్శనం. ఈక్విటీ, డెట్ ఫండ్ల మిశ్రమంగా ఆవిర్భవించిన హైబ్రిడ్ ఫండ్లు గత ఏడాది కాలంలో 9%, రెండేళ్లలో 20%, మూడేళ్లలో 15%, అయిదేళ్లలో 21% చొప్పున ప్రతిఫలాలను అందించాయి. యాంఫీ గణాంకాల ప్రకారం..


2024 ఏప్రిల్‌లో రూ.2.02 లక్షల కోట్లుగా ఉన్న హైబ్రిడ్ ఫండ్‌ల ఆస్తుల విలువ, 2025 ఏప్రిల్‌లో రూ.2.26 లక్షల కోట్లకు చేరింది. సెబీ ఎఫ్ అండ్ ఓ నిబంధనలను కఠినతరం చేయడంతో బ్యాలెన్స్‌డ్, పన్ను మినహాయింపు కలిగిన ఫండ్లపై రిటైల్ మదుపర్ల ఆసక్తి పెరిగింది.

డీఎస్‌పీ అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్, బంధన్ అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్, మహీంద్రా మనులైఫ్ అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్, ఇన్వెస్కో ఇండియా అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్, ఎస్‌బీఐ ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్‌లు గత ఏడాది కాలంలో 12-18%, రెండేళ్లలో 19-24% లాభాలను ఇచ్చాయి. అయిదేళ్లలో చూస్తే 18.5-24% లాభాలను అందించాయి. మహీంద్రా మనులైఫ్ ఫండ్ అత్యధికంగా 23.62% ప్రతిఫలాన్ని ఇచ్చింది.

మొత్తంగా హైబ్రిడ్ విభాగ ఆస్తుల విలువ 21% పెరిగి రూ.9.15 లక్షల కోట్లకు చేరింది. ఫోలియోలు 22 లక్షలు పెరిగి 1.58 కోట్లుగా ఉన్నాయి.

# జాతీయ అత్యయిక స్థితిలో చమురు-గ్యాస్‌పై హక్కులు ప్రభుత్వానివే

దిల్లీ: దేశీయ క్షేత్రాల్లో ఉత్పత్తి చేస్తున్న చమురు-గ్యాస్‌పై, అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వానికే అధికారం ఉండేలా ముసాయిదా మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. చమురు క్షేత్రాల చట్టానికి చేస్తున్న సవరణ ప్రకారం.. జాతీయ అత్యయిక స్థితిలో దేశంలో ఉత్పత్తి అయ్యే చమురు-గ్యాస్‌పై ప్రభుత్వమే ముందస్తు హక్కుల (ప్రీ-ఎమ్షన్ రైట్స్)ను కలిగి ఉంటుంది. ఒక ఉత్పత్తి, ఆస్తి లేదా వనరును ఇతరులకు అందించే ముందు, కొనుగోలు చేయడానికి లేదా క్లెయిమ్ చేయడానికి ఒక పార్టీకి అది ప్రభుత్వం గానీ ఇప్పటికే ఉన్న వాటాదారునికి గానీ ఉండే చట్టబద్ధమైన హక్కే ప్రీ-ఎమ్షన్ రైట్స్ లేదా ప్రీఎమ్టివ్ రైట్స్. భూగర్భం లేదా సముద్ర గర్భం నుంచి వెలికితీసి.. పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలుగా శుద్ధి చేసిన ముడి చమురుపై అటువంటి హక్కులను చేర్చడంబీ విద్యుత్ ఉత్పత్తి, ఎరువుల ఉత్పత్తి, వాహనాలకు సీఎన్‌జీ, పైపుల ద్వారా వంట గ్యాస్ కోసం వినియోగించే సహజ వాయువును కూడా ఇందులో చేర్చడం జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడంగా చూడొచ్చు. అత్యవసర సమయాల్లో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారికి సాయపడటానికే ఈ హక్కులను ప్రభుత్వం కలిగి ఉంటుంది. చమురు-గ్యాస్ ఉత్పత్తిదారునికి ముందస్తు కొనుగోలు సమయంలో ఉన్న సరసమైన మార్కెట్ ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని ముసాయిదా మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.



# ఆప్షన్స్ ట్రేడింగ్‌లో.. చిన్న మదుపర్లు తగ్గేదే లే




ముంబయి: ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ)లో ట్రేడింగ్ చేస్తున్న ప్రతి 10 మంది మదుపర్లలో 9 మంది (90%) నష్టపోతున్నారని.. ముఖ్యంగా చిన్న మదుపర్లు బాగా ఇబ్బంది పడుతున్నారని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ గతంలోనే గుర్తించింది. ఈ ట్రేడింగ్‌కు చిన్న మదుపర్లను దూరంగా ఉంచేందుకు 2024 నవంబరులో కొన్ని చర్యలు తీసుకుంది. అయినా కూడా చిన్న మదుపర్లు డెరివేటివ్స్ విభాగంలో ఇండెక్స్ ఆప్షన్లలో ఎక్కువగానే ట్రేడింగ్ చేస్తున్నారని సెబీ గుర్తించింది. వీరిని రక్షించేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.

2024 డిసెంబరు నుంచి 2025 మార్చి వరకు ఇండెక్స్ ఆప్షన్స్ ట్రేడింగ్ కార్యకలాపాల గణాంకాలను సెబీ పరిశీలించింది. వార్షిక ప్రాతిపదికన చూస్తే, ట్రేడింగ్ పరిమాణం కాస్త తగ్గినా.. రెండేళ్ల క్రితం ఇదే సమయంలో పోలిస్తేకార్యకలాపాలు ఎక్కువగానే ఉన్నాయని గుర్తించింది.

2024 డిసెంబరు-2025 మార్చి మధ్య గణాంకాలు పరిశీలిస్తే, ఈక్విటీ డెరివేటివ్స్‌లో ట్రేడింగ్ చేస్తున్న వ్యక్తుల సంఖ్య వార్షిక ప్రాతిపదికన 12% తగ్గింది. రెండేళ్ల క్రితం (2022 డిసెంబరు-2023 మార్చి)తో పోలిస్తే మాత్రం 77% ఎక్కువగానే ఉంది.

ఇండెక్స్ ఆప్షన్లలో ఎక్స్‌పైరీ రోజుల్లో ఎక్కువగా స్పెక్యులేషన్ ఉండటంతో, రెండేళ్ల కిందటితో పోలిస్తే వ్యక్తుల ట్రేడ్‌లు అధికంగా ఉంటున్నాయి. వ్యక్తుల ఇండెక్స్ ఆప్షన్స్ పరిమాణం వార్షికంగా ప్రీమియం పరంగా 5%, నోషనల్‌గా 16% తగ్గాయి. అదే రెండేళ్ల కిందటితో పోలిస్తే ఇవి వరుసగా 34%, 99% పెరిగాయి.

మదుపర్ల పెట్టుబడులకు రక్షణ కల్పించడం, మార్కెట్లలో స్థిరత్వం కల్పించాలనే దృక్పథంతో.. ఇండెక్స్ ఆప్షన్స్‌లో చిన్న మదుపర్ల ట్రేడింగ్ కార్యకలాపాలు తగ్గించేందుకు సెబీ మరోసారి చర్యలు తీసుకుంటుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# బ్రిటన్ వైన్‌పై సుంకాల కోత లేదు

దిల్లీ: భారత్-బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కింద ఆ దేశ వైన్స్‌కు ఎటువంటి రాయితీలు ఇవ్వడం లేదని అధికార వర్గాలు తెలిపాయి. బ్రిటన్ బీర్లపైనా సుంకాల్లో పరిమిత రాయితీలే ఇస్తున్నట్లు వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఈ నెల 6న ఎఫ్‌టీఏ కుదిరిన విషయం తెలిసిందే. బ్రిటన్‌కు సుంకాల పరంగా ఎటువంటి తగ్గింపు ఇవ్వని వ్యవసాయ ఉత్పత్తుల్లో పాలు- పాల పదార్థాలు, యాపిల్, వెన్న, ఓట్స్, వంట నూనెలతో పాటు జంతు మాంసం కూడా ఉంది. ఇటీవల కుదిరిన ఎఫ్‌టీఏతో భారత్‌లో బ్రిటన్ స్కాచ్ విస్కీ, కార్లు చౌక కానున్నాయి. ఇదే సమయంలో మన దుస్తులు, తోళ్ల ఉత్పత్తులపై బ్రిటన్ సుంకాలు తగ్గించింది. బ్రిటన్ విస్కీపై సుంకాలను 150 శాతం నుంచి 75 శాతానికి, 10 ఏళ్ల తర్వాత 40 శాతానికి తగ్గించనున్నారు. అయితే బ్రిటన్ విస్కీ దిగుమతులు తక్కువగా ఉన్నాయని, దేశీయ విపణిపై అవి ప్రభావం చూపక పోవచ్చని అంటున్నారు.



నేటి నుంచి భారత్-ఈయూ చర్చలు

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై తదుపరి దశ చర్చలు జరిపేందుకు భారత్, ఐరోపా సమాఖ్య (ఈయూ) ప్రతినిధులు సోమవారం సమావేశం కానున్నారు. సాధ్యమైనంత త్వరగా మొదటి దశ ఒప్పందం కుదుర్చుకోవడమే లక్ష్యమని అధికార వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితుల నేపథ్యంలో.. రెండు దశల్లో ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి. 11వ విడత చర్చలు సోమవారం ప్రారంభమవుతాయని, ఈనెల 16 వరకు కొనసాగుతాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

ఎఫ్‌టీఏ సానుకూల పరిణామం: మెర్సిడెస్, బీఎండబ్ల్యూ

భారత్-బ్రిటన్ ఎఫ్‌టీఏను విలాస కార్ల కంపెనీలు మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ ఆహ్వానించాయి. ఎఫ్‌టీఏను సానుకూల పరిణామంగా అభివర్ణించాయి. బహుళ జాతీయ కంపెనీగా స్వేచ్ఛా వాణిజ్యానికి మద్దతుగా ఉంటామని, స్వేచ్ఛా వాణిజ్యంతో మెరుగైన వృద్ధికి అవకాశం ఉంటుందని మెర్సిడెస్-బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ సంతోష్ అయ్యర్ పేర్కొన్నారు. భారత్‌లో తాము విక్రయిస్తున్న కార్లలో 95% పూర్తిగా తయారై - దిగుమతి చేసుకున్నవే ఉంటున్నాయని, వీటిపై 15-16% సుంకం ఉందన్నారు.

ఈ ఒప్పందంతో కార్ల ధరలు భారీగా తగ్గే అవకాశం లేదన్నారు. వాణిజ్య ప్రతిబంధకాలను తగ్గించి, ప్రతి మార్కెట్‌లో ప్రవేశించేలా అనుమతులు కోరుకుంటామని బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా అధ్యక్షుడు, సీఈఓ విక్రమ్ పవాహ్ అన్నారు. ఎఫ్‌టీఏ నిబంధనలపై పూర్తి స్పష్టత వచ్చిన తర్వాతే, విలాస కార్ల ధరలపై ప్రభావం తెలుస్తుందని వివరించారు.

# టెస్టులకు విరాట్ కోహ్లీ గుడ్‌బై.. రిటైర్మెంట్ ప్రకటించిన స్టార్ క్రికెటర్



: ఇంగ్లాడ్ పర్యటనకు ముందు క్రికెట్ అభిమానులకు బ్యాడ్ న్యూస్. స్టార్ క్రికెటర్, మాజీ సారథి విరాట్ కోహ్లీ (%ఎఱతీష్ ఖశీష్ట్రశ్రీఱ%) టెస్టులకు వీడ్కోలు పలికాడు. కెప్టెన్ రోహిత్ శర్మ బాటలోనే అతడు కూడా సుదీర్ఘ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగభరిత పోస్ట్ పెట్టాడు. తాను కూడా టెస్టుల నుంచి రిటైరవ్వాలనుకుంటున్నట్లు ఇటీవల బీసీసీఐకి చెప్పిన కోహ్లీ.. తాజాగా దీనిపై అధికారిక ప్రకటన చేశాడు. (%ఎఱతీష్ ఖశీష్ట్రశ్రీఱ =వీఱతీవం ఛీతీశీఎ ంవర్ జతీఱఛిఐవ్)

%"14 ఏళ్ల క్రితం తొలిసారిగా టెస్టు క్రికెట్ జెర్సీ ధరించా. ఈ ఫార్మాట్ నన్ను ఇంత దూరం తీసుకెళ్తుందని నేనెప్పుడూ ఊహించలేదు. ఇది నన్ను పరీక్షించింది. తీర్చిదిద్దింది. జీవితానికి సరిపడా పాఠాలు నేర్పించింది. తెల్ల జెర్సీలో ఆడటం వ్యక్తిగతంగా నా మనసుకు చాలా ప్రత్యేకమైనది. నిశ్శబ్దమైన ఆనందం.. సుదీర్ఘమైన రోజులు.. ఎవరికీ కన్పించని చిన్న చిన్న క్షణాలు నాతో ఎప్పటికీ ఉంటాయి"

"అలాంటి ఈ ఫార్మాట్ నుంచి దూరం జరగడం అంత తేలిక కాదు. కానీ, నా నిర్ణయం సరైనదే అనిపిస్తోంది. ఈ ఫార్మాట్ కోసం నేను ఎంతో ఇచ్చా. నేను ఆశించిన దానికంటే ఎక్కువే ఇది నాకు తిరిగిచ్చింది. మనసు నిండా సంతృప్తితో, కృతజ్ఞతాభావంతో దీని నుంచి వైదొలుగుతున్నా. వెనక్కి తిరిగి నా టెస్టు కెరీర్‌ను చూసుకుంటే నా ముఖంలో చిరునవ్వు కన్పిస్తుంది. ప్రేమతో ఇక సైనింగ్ ఆఫ్.." అని కోహ్లీ తన పోస్టులో రాసుకొచ్చాడు.

కాగా.. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ, కోహ్లీ ఒకేసారి పొట్టి క్రికెట్‌కు టాటా చెప్పారు. ఈ క్రమంలోనే కొద్ది రోజుల క్రితం రోహిత్ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అభిమానులకు షాకిచ్చాడు. అతడు వైదొలగడంతో ఇంగ్లాండ్ పర్యటనకు కోహ్లీ అత్యంత కీలకమవుతాడని అంతా భావించారు. అంతలోనే తాను కూడా రిటైర్ అవ్వాలనుకుంటున్నానని విరాట్ బీసీసీఐకి సమాచారమిచ్చాడు. దీంతో అతడికి సర్దిచెప్పేందుకు బోర్డు ప్రయత్నించింది. కానీ, కోహ్లీ మాత్రం తన టెస్టు కెరీర్‌ను ముగించేందుకే సుముఖత చూపించాడు.

2011 మధ్యలో టెస్టు క్రికెట్‌లోకి అడుగుపెట్టిన కోహ్లీ.. ఇప్పటివరకు 123 టెస్టులు ఆడి 9,230 పరుగులు సాధించాడు. ఇందులో 30 శతకాలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ ఫార్మాట్‌లో విరాట్ వ్యక్తిగత అత్యధిక స్కోరు 254 పరుగులు. 2025 జనవరి 3న ఆస్ట్రేలియాతో చివరి టెస్టు ఆడాడు. టెస్టుల్లో ఎన్నో గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడిన విరాట్.. పదివేల పరుగుల మైలురాయికి కొద్ది దూరంలోనే నిలిచి.. ఈ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు.




# టీమ్‌ఇండియా ఇంగ్లండ్ టూర్... సెలక్టర్లకు కఠిన పరీక్షే

టీమ్‌ఇండియా(% ఇంగ్లండ్‌తో జూన్‌లో అయిదు టెస్టుమ్యాచ్‌లు ఆడనుంది. ఈ టూర్‌కు భారత జట్టు ఎంపిక ప్రస్తుతం సెలక్టర్లకు కఠిన సవాళ్లు విసురుతోంది. ఇటీవలే రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. తాజాగా విరాట్ కోహ్లీ (కూడా టెస్ట్ క్రికెట్‌కు తన రిటైర్‌మెంట్ ప్రకటించాడు. ఇలా దాదాపు ఒకేసారి రో-కో ద్వయం నిష్క్రమణతో ఇంగ్లండ్‌లో పర్యటించబోయే టీమ్ ఎంపిక సెలక్టర్లకు కత్తిమీద సాములా మారనుంది. దీంతో ఈసారి సీనియర్ బ్యాటర్లు లేకుండానే టీమ్‌ఇండియా, ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది.

ఎక్కువ సమయమూ లేదు

ఈ వారంలోనే సెలక్షన్ కమిటీ ఇంగ్లండ్ వెళ్లబోయే ఇండియా- ఎ జట్టును ఎంపిక చేయనుంది. సీనియర్ జట్టు ఎంపికకు కూడా పెద్దగా సమయం లేదు. గిల్‌కు కెప్టెన్సీ పగ్గాలు అందించే అవకాశాముంది. టీమ్‌ఇండియాకు సారథి ఎవరో ఇప్పటికైతే ఇంకా తేలలేదు. కానీ... ఇండియా-ఎకు మాత్రం అభిమన్యు ఈశ్వరన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తనుష్ కోటియన్, బాబా ఇంద్రజిత్, ఆకాశ్‌దీప్, కరుణ్ నాయర్ తదితరులు భారత్- ఎ జట్టుకు దాదాపు ఎంపికైనట్లే! నితీశ్ రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. ఇంగ్లండ్‌లో వీరి ఆటతీరు ఆధారంగా వీరిలోంచి పలువురు సీనియర్ జట్టులో స్థానం పొందే అవకాశమూ ఉంది.

అభిమానుల్లో ఆసక్తి!

రంజీ ట్రోఫీలో దుమ్మురేపిన శార్దూల్ ఠాకూర్ టీమ్‌ఇండియా సీనియర్ టీమ్‌లోకి తిరిగి వచ్చే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఇంగ్లాండ్ పిచ్‌లు ఫాస్ట్ బౌలర్లకు అనుకూలిస్తాయి. అందుకే సెలక్టర్ల నుంచి శార్దూల్ పిలుపు అందుకునే ఛాన్స్ ఉంది. ధ్రువ్ జురేల్, రిషభ్‌పంత్.. ఈ ఇద్దరు వికెట్ కీపర్లకు బెర్త్ ఖాయం. ఇషాన్ కిషన్ ఇటీవలే బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టు పొందినప్పటికీ ఇంగ్లండ్ టూర్‌కు మాత్రం సెలక్టర్లు ఎంపిక చేయకపోవచ్చు. టెస్టులకు విరాట్ కోహ్లీ రిటైర్‌మెంట్ నేపథ్యంలో శ్రేయస్ అయ్యర్‌కు టీమ్‌లో స్థానం దక్కే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. తాజాగా ఐపీఎల్‌లో పరుగుల వరద పారించిన సాయిసుదర్శన్ వైపు కూడా సెలక్టర్లు మొగ్గు చూపే ఛాన్స్ ఉంది. ముఖేష్ కుమార్, యశ్‌దయాళ్‌ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

ఇటీవలే గాయం నుంచి కోలుకున్న సర్ఫరాజ్‌ఖాన్‌కు పిలుపు రావడం కష్టమే. సీనియర్ సీమర్ మహ్మద్ షమీ (%వీశీష్ట్రఖఎఎవస రాష్ట్రఖఎఱ%) ఎంపికవడమూ అంత తేలికగా కనిపించడం లేదు. పునరాగమనం తర్వాత షమీ మునుపటి రిథమ్‌లో కనిపించడం లేదు. బౌలింగ్‌లో పదును కూడా తగ్గింది. వికెట్లు తీయడంలోనూ ఇబ్బంది పడుతున్నాడు. వర్క్‌లోడ్ నేపథ్యంలో బుమ్రా (%జీఖంజూతీఆ దీబఎతీఖష్ట్ర%) కూడా ఈ సిరీస్‌లో కొన్ని మ్యాచ్‌లు ఆడలేకపోవచ్చు. ఏది ఏమైనప్పటికీ ఒకేసారి ఇద్దరు దిగ్గజాల నిష్క్రమణతో ఇంగ్లండ్‌లో టీమ్‌ఇండియా ప్రదర్శన ఎలా ఉండనుందో అని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# టీమ్‌ఇండియా టెస్ట్ కెప్టెన్సీ రేసు నుంచి బుమ్రా ఔట్




టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ () రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో తదుపరి కెప్టెన్ ఎవరనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. టీమ్‌ఇండియా జూన్‌లో ఇంగ్లండ్‌లో అయిదు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. దీంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇంతకు ముందు వరకు తదుపరి కెప్టెన్‌గా బుమ్రా పేరు ఎక్కువగా వినిపించేది. గతంలో ఈ 'పేస్'గుర్రం మూడుసార్లు టెస్టుల్లో టీమ్‌ఇండియాకు సారథిగా కూడా వ్యవహరించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒకసారి, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచుల్లో రెండుసార్లు కెప్టెన్సీ బాధ్యతలు మోశాడు. రోహిత్ శర్మ గైర్హాజరీలో పెర్త్ టెస్టులో భారత్‌ను గెలిపించి చరిత్ర సృష్టించాడు. కానీ, ప్రస్తుతం బుమ్రా కెప్టెన్సీ రేసు నుంచి స్వయంగా తప్పుకొన్నట్లు తెలుస్తోంది.

వర్క్‌లోడే కారణం...

జూన్‌లో జరగనున్న ఇంగ్లండ్ సిరీస్‌లో వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా పూర్తి మ్యాచ్‌లు ఆడలేడు. ఇటీవల వెన్నెముక గాయం నుంచి కోలుకున్న బుమ్రా పూర్తి సిరీస్ ఆడే అవకాశం లేదు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సందర్భంగా గాయపడిన బుమ్రా ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ ఆడలేకపోయిన విషయం తెలిసిందే. ఐపీఎల్‌లోనూ కొన్ని ప్రారంభ మ్యాచ్‌లకు దూరంగా ఉన్నాడు. ఈ పరిస్థితిలో బుమ్రా పూర్తిస్థాయి కెప్టెన్‌గా బాధ్యతలు మోయలేడు.

శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గు..!

సెలక్షన్ కమిటీ టీమ్‌ఇండియా టెస్ట్ సారథ్యాన్ని ఇప్పటికే వన్డే ఫార్మాట్‌లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న శుభ్‌మన్ గిల్‌కు (%వాష్ట్రబఎఖఅ +ఱశ్రీశ్రీ%) అప్పగించనున్నట్లు సమాచారం. వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్‌ను (%=ఱంష్ట్రఖఎష్ట్ర ్ఖత%) నియమించనున్నట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటించడానికి కొన్ని రోజుల సమయం పట్టవచ్చు. మొత్తానికి రోహిత్ శర్మ రిటైర్‌మెంట్ తర్వాత గిల్, పంత్ నేతృత్వంలో టీమ్‌ఇండియాకు టెస్ట్ క్రికెట్‌లో కొత్త శకం ప్రారంభం కానుంది!

ఇంగ్లండ్, ఇండియా టెస్ట్‌మ్యాచ్‌ల షెడ్యూల్

మొదటి టెస్ట్: జూన్ 20 – జూన్ 24 – హెడ్డింగ్లీ

రెండో టెస్ట్: జులై 2 – జులై 6 – ఎడ్జ్‌బాస్టన్

మూడో టెస్ట్: జులై 10 – జులై 14 – లార్డ్స్

నాలుగో టెస్ట్: జులై 23 – జులై 27 – ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్

అయిదో టెస్ట్: జులై 31 – ఆగస్టు 4 – ఓవల్




# విరాట్ కోహ్లీకి టెస్టు పగ్గాలివ్వాలి: మైకేల్ వాన్

టీమ్‌ఇండియా ఇంగ్లండ్‌తో జూన్‌లో అయిదు టెస్టుమ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈనేపథ్యంలో సెలక్టర్లు భారత జట్టును ఎంపిక చేయాల్సి ఉంది. ఇటీవలే రోహిత్ శర్మ తన టెస్టు కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. దీంతో సెలక్టర్లకు జట్టు ఎంపిక కాస్త జఠిలంగా మారింది. ఇదే సమయంలో విరాట్ కోహ్లీ కూడా సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకోనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైకేల్ వాన్ (ఓ ఆసక్తికర సూచన చేశాడు.

రోహిత్ శర్మ టెస్టు ఫార్మాట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఇంగ్లండ్‌తో భారత్ ఆడే టెస్ట్ మ్యాచ్‌లకు విరాట్ కోహ్లీని కెప్టెన్‌గా నియమిస్తే బాగుంటుందని మైకేల్‌వాన్ అభిప్రాయపడ్డాడు. 'ఒక వేళ నేనే టీమ్‌ఇండియా సెలక్టర్‌ను అయితే.. ఇంగ్లండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌కు విరాట్ కోహ్లీని కెప్టెన్‌గా, శుభ్‌మన్‌గిల్‌ను ( వైస్ కెప్టెన్‌గా నియమిస్తాను' అని మైకెల్ వాన్ ఎక్స్‌లో పోస్టు చేశాడు. అయితే తన రిటైర్‌మెంట్ గురించి కోహ్లీ, బీసీసీఐకి ఇంకా ఏ విషయమూ తేల్చిచెప్పలేదు. మరోవైపు టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ . విరాట్ తన రిటైర్‌మెంట్ ఆలోచన గురించి పునఃపరిశీలన చేసుకోవాలని సూచించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో సత్తా చాటి, ఘనంగా వీడ్కోలు పలకమని సలహా ఇచ్చాడు. విరాట్ కొన్నాళ్లుగా ఆఫ్ సైడ్ బంతులతో ఇబ్బందిపడుతున్న విషయాన్నీ ప్రస్తావించాడు. ఈమేరకు కైఫ్... ఎక్స్‌లో వీడియో పోస్ట్ చేశాడు.

# మిచెల్ స్టార్క్ ఐపీఎల్‌కు తిరిగివచ్చేది అనుమానమే

దిల్లీ క్యాపిటల్స్ ( పేసర్, ఆస్ట్రేలియన్ క్రికెటర్ మిచెల్ స్టార్క్ ( ఐపీఎల్ 2025లో తిరిగి ఆడేది అనుమానమే. భారత్, పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ ( కొన్ని రోజుల పాటు వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ టోర్నీకి సంబంధించిన మ్యాచ్‌లు తిరిగి మే 16 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఫైనల్ పోరు మే 25 బదులుగా మే 30న జరగనున్నట్లు సమాచారం.

కానీ.. మిచెల్ స్టార్క్ ఇప్పటికే సిడ్నీ చేరుకున్నాడు. ఐపీఎల్‌లో తిరిగి ఆడే విషయంపై లోకల్ మీడియాతో మాట్లాడేందుకు అతడు నిరాకరించాడు. బహుశా స్టార్క్ తిరిగి ఐపీఎల్ 2025లో పాల్గొనలేకపోవచ్చని మిచెల్ మేనేజర్ తర్వాత మీడియాతో అన్నారు. అలాగే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న పాట్ కమిన్స్ ట్రావిస్ హెడ్ కూడా రాకపోవచ్చని సమాచారం. జూన్ 11 నుంచి లార్డ్స్ మైదానంలో జరగనున్న ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (%ఔజ%) ఫైనల్ నేపథ్యంలో వారు ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. న్యూజిలాండ్ ఆటగాళ్లలో కూడా చాలామంది ఇప్పటికే స్వదేశం చేరుకున్నారు. దక్షిణాఫ్రికా ఆటగాళ్ల విషయంలోనూ ఇంకా అనిశ్చితి నెలకొని ఉంది.

ఐపీఎల్ వాయిదా.. మంచి రిథమ్‌లో కనిపించిన ఆర్సీబీ (వంటి జట్లకు కాస్త ఇబ్బందిని తెచ్చిపెట్టింది. కానీ కెప్టెన్ రజత్ పటీదార్‌కుమాత్రం కాస్త ఊరట కలిగించిందనే చెప్పొచ్చు. చెన్నై సూపర్ కింగ్స్ (%జష్ట్రవఅఖఱ రాబజూవతీ ఖఱఅస్త్రం%)తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు అతడి చేతి వేలికి గాయమైంది. ఐపీఎల్‌లో ప్రస్తుత విరామం అతడు తిరిగి కోలుకుని, మ్యాచుల్లో పాల్గొనే అవకాశాన్ని ఇచ్చింది. ఈలోగా ఫిట్‌నెస్ సాధించి ప్లేఆఫ్స్‌లో పాల్గొనాలని రజత్ పటీదార్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.



# చిరంజీవి, బాలకృష్ణ 'నాటు నాటు'కు డ్యాన్స్ వేస్తే?..

'ఆర్ఆర్ఆర్'.. ప్రపంచం ముందు భారతీయ సినిమా సత్తా చాటింది. పీరియాడిక్ యాక్షన్ మూవీగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకొని ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు మరోసారి ఆ పేరు అంతర్జాతీయ స్థాయిలో ట్రెండింగ్‌లో ఉంది. లండన్‌లోని ప్రతిష్ఠాత్మక రాయల్ ఆల్బర్ట్ హాల్‌లో 'ఆర్ఆర్ఆర్ లైవ్ కాన్సర్ట్' నిర్వహించారు. రాయల్ ఫిల్ హార్మోనిక్ కాన్సర్ట్ ఆర్కెస్ట్రాతో కలిసి సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి తన ప్రదర్శనతో అతిథులను మంత్రముగ్ధుల్ని చేశారు. ఈవెంట్‌కు హీరోలు ఎన్టీఆర్ ( రామ్‌చరణ్ డైరెక్టర్ రాజమౌళి ( హాజరయ్యారు. ఇందులో ఎన్టీఆర్ మాట్లాడుతూ.. చిరంజీవి, బాలకృష్ణల గురించి ప్రస్తావించారు.

'నాటు నాటు'లో రామ్ చరణ్, ఎన్టీఆర్‌లు డ్యాన్స్‌తో ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఈ పాట గురించి తారక్ మాట్లాడుతూ.. "ఈ పాటలో నా బెస్ట్ ఫ్రెండ్ రామ్‌చరణ్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేను. చిరంజీవి ఎంతగొప్ప డ్యాన్సరో మనందరికీ తెలుసు. అలాగే మా బాబాయ్ బాలకృష్ణ కూడా మంచి డ్యాన్సర్. వీళ్లిద్దరూ కలిసి నాటునాటుకు డ్యాన్స్ వేస్తే.. అది ఒక మంచి జ్ఞాపకంగా చరిత్రలో మిగిలిపోతుంది" అని అన్నారు. దీంతో హాల్ మొత్తం కేరింతలతో మారుమోగింది. ఇక ఇదే వేదికపై తారక్‌కు ముందస్తుగా చరణ్ పుట్టినరోజు విషెస్ చెప్పి ప్రేమగా హత్తుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఈ ఈవెంట్‌లో మహేశ్ బాబు కూడా పాల్గొంటారని వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ఆయన రాజమౌళితో సినిమా చేస్తోన్న విషయం తెలిసిందే. దీంతో లండన్ వేదికపై ఈ చిత్రానికి ) సంబంధించిన అప్‌డేట్ ఏమైనా పంచుకుంటారేమోనని అభిమానులు భావించారు. అయితే, కొన్ని కారణాల వల్ల మహేశ్ ఈ ఈవెంట్‌కు హాజరుకాలేదని సమాచారం.

# బాలీవుడ్‌లో మరొకటి?

%తెరపై సహజమైన నటనతో.. అదిరిపోయే స్టెప్పులతో కుర్రకారుని ఉర్రూతలూగించే కథానాయిక శ్రీలీల . బాలీవుడ్‌లో కార్తిక్ ఆర్యన్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడామె మరో హిందీ ప్రాజెక్టుకు ఓకే చెప్పినట్లు సమాచారం. విక్రాంత్ మాస్సే, లక్ష్య ప్రధాన పాత్రల్లో 'దోస్తానా 2' 2) రూపొందుతున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. కరణ్ జోహార్ ( ) నిర్మాత. ఇప్పుడీ చిత్రంలో కథానాయికగా శ్రీలీలను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దీని గురించి ఆమెతో చర్చలు చేస్తున్నారని.. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నారని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం శ్రీలీల జాబితాలో 'మాస్ జాతర', 'పరాశక్తి' తదితర చిత్రాలు ఉన్నాయి.



# 20 ఏళ్ల 'భద్ర'.. ఈ హిట్ సినిమాను మిస్ చేసుకున్న ఇద్దరు స్టార్ హీరోలు

రవితేజ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'భద్ర'. నేటికి ఈ సినిమా విడుదలై 20ఏళ్లు పూర్తయింది రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకులను అలరించిన ఈ సినిమా కథను అల్లు అర్జున్ , ఎన్టీఆర్ ఇద్దరూ మిస్ చేసుకోవడంతో రవితేజ అకౌంట్‌లోకి వెళ్లింది.

"భద్ర' సినిమా కథను బోయపాటి మొదట నాకు చెప్పారు. నాకు ఆ కాన్సెప్ట్ చాలా నచ్చింది. కానీ, డేట్స్ కుదరకపోవడంతో దాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అప్పుడు ఆర్య సినిమా సెట్స్‌పై ఉంది. అది పూర్తి చేయడానికి చాలా సమయం పడుతుందని బోయపాటికి చెప్పాను. ఈ కథను దిల్‌రాజుకు చెప్పడంతో ఆయన ఈ సినిమాను నిర్మించారు. దిల్‌రాజుకు కథ చెప్పాను కాబట్టే ఆ సినిమాలో థ్యాంక్స్ కార్డు కూడా నాపేరు మీద పడింది" అని అల్లు అర్జున్ చెప్పారు. అప్పటినుంచి బోయపాటి - బన్నీ కాంబినేషన్‌లో ఎన్నో కథలు మధ్యలోనే ఆగిపోయాయి. చివరకు వీరిద్దరి కాంబోలో 'సరైనోడు' వచ్చింది.



అలాగే ఈ సినిమా కథ చేయడానికి ఎన్టీఆర్‌కుకూడా కుదరకపోవడం గమనార్హం. ఈ విషయాన్నే ఆయనే స్వయంగా చెప్పారు. "భద్ర' సినిమా కథను బోయపాటి నాకు వినిపించినప్పుడు నిజంగా భయపడ్డాను. ఆయన కథ చెప్పే విధానం కూడా నన్ను భయపెట్టింది. ఆరోజు ఆయన వివరించిన తీరుకో లేదంటే కథకు నేను కనెక్ట్ కాలేకనో భద్రను వదులుకున్నాను. కానీ.. ఆ సినిమా చేయలేకపోయినందుకు ఇప్పటికీ బాధపడుతుంటాను. ఈ విషయం చెప్పడానికి నేనేం మొహమాటం పడడం లేదు'' అని ఎన్టీఆర్ ఓ సందర్భంలో చెప్పారు. వీరిద్దరి కాంబినేషన్‌లో 'దమ్ము' సినిమా వచ్చి హిట్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

# నయన్ భర్త కొత్త చిత్రం.. రిలీజ్ డేట్ ఎప్పుడంటే..?

నటి నయనతార భర్త విఘ్నేశ్ శివన్ (దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'ఎల్ఐకే' (లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ). ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి హీరోహీరోయిన్స్‌గా నటిస్తున్నారు. 2023లో పట్టాలెక్కిన ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తాజాగా చిత్రబృందం రిలీజ్ డేట్‌ను ప్రకటించింది. ఈ ఏడాది సెప్టెంబర్ 18న దీనిని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపింది. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు సమాచారం. అనిరుధ్ స్వరాలు అందిస్తున్నారు.



వివాదాలు ఎదుర్కొని..!

ఈ సినిమా విషయంలో విఘ్నేశ్ శివన్ పలు వివాదాలు ఎదుర్కొన్నారు. తొలుత ఈ చిత్రాన్ని నటుడు శివకార్తికేయన్‌తో లైకా ప్రొడక్షన్స్ పతాకంపై చేస్తున్నట్లు 2019లో వార్తలు వచ్చాయి. అనివార్య కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలోనే 2023లో ప్రదీప్ రంగనాథన్ హీరోగా విఘ్నేశ్ శివన్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. మొదట ఈ చిత్రానికి 'ఎల్ఐసీ' (లవ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్) ) అనే టైటిల్ పెట్టారు. దీంతో ఎల్ఐసీ సంస్థ చిత్రబృందానికి నోటీసులు జారీ చేసింది. తమ సంస్థకు ప్రజల్లో మంచి పేరు ఉందని.. సినిమా కోసం ఈ టైటిల్‌ను ఉపయోగిస్తే సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగే అవకాశం ఉందని పేర్కొంది. వారం రోజుల్లోగా పేరు మార్చకపోతే లీగల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈనేపథ్యంలోనే తమ సినిమా టైటిల్‌ను 'ఎల్ఐసీ' నుంచి 'ఎల్ఐకే'గా మార్చారు. ప్రస్తుతం ఇది సెవెన్ స్క్రీన్ స్టూడియో పతాకంపై నిర్మితమవుతోంది.

# యాక్టింగ్ మానేసి.. ఇడ్లీలు అమ్ముకోమన్నారు: నటుడు

ముంబయి: కెరీర్ తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి తాను నటించిన తొలి చిత్రం 'బల్వాన్' విడుదలైనప్పుడు ఒక వ్యక్తి తనని ఎంతో విమర్శించాడని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అతడి మాటలకు తాను ఏమాత్రం బాధపడలేదని తెలిపారు. హెూటల్ బిజినెస్ వల్లే తాను ఎంతో ఎదిగానని ఆయన గుర్తు చేసుకున్నారు.



"1992లో నా తొలి చిత్రం 'బల్వాన్' విడుదలైంది. బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఆ రోజుల్లో సినిమా రివ్యూలు రాసేవారు చాలా తక్కువమందే ఉండేవారు. సీనియర్ సినీ విమర్శకుడు ఒకాయన మా సినిమా గురించి రివ్యూ రాశాడు. సినిమా అయితే బాగుంది కానీ, హీరో యాక్టింగ్ దారుణంగా ఉందన్నాడు. ఆ హీరోకి యాక్టింగ్ కూడా తెలియదు. స్క్రీన్‌పై అలా నిల్చొనే ఉన్నాడు. ఇలాంటి వాళ్లు సినిమాల్లో ఉండటం కంటే రెస్టరంట్‌లో ఇడ్లీ, వడ అమ్ముకోవడం మంచిది అని ఆయన రాసిన రివ్యూలో పేర్కొన్నాడు. అతను నన్ను అవమానించానని అనుకోవచ్చు. నిజం చెప్పాలంటే, ఇడ్లీ, వడ అమ్ముకోవడం వల్లే మా జీవనం సాగింది. ఆ హెూటల్ వల్లే నేను, నా సోదరీమణులు చదువుకున్నాం. మిగిలినవారితో పోలిస్తే మా కుటుంబం మంచి స్థితిలోకి వచ్చింది. 35 ఏళ్లు అయినా నేనింకా సినీ రంగంలోనే రాణిస్తున్నా అంటే దానికి కారణం నా రెస్టరెంట్, అక్కడ నేనిచ్చే ఆతిథ్యమే. మా హెూటల్‌లో నేను అన్ని పనులు చేసేవాడిని. టేబుల్స్ శుభ్ర పరిచేవాడిని. కౌంటర్‌లో ఉండేవాడిని. కిచెన్‌లో వర్క్ చేసేవాడిని. అయితే, అదేం పెద్ద విషయం కాదు కదా? ఆ రోజుల్లో నేను అలా ఉండేవాడిని. ఈరోజు ఈ స్థాయిలో ఉన్నా" అని ఆయన పేర్కొన్నారు.

సునీల్‌శెట్టి ప్రధాన పాత్రలో నటించిన 'కేసరి వీర్' విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రిన్స్ ధీమాన్, కనుభాయ్ చౌహాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మే 16న ఈ సినిమా విడుదల కానుంది. దీనితోపాటు ఆయన 'వెల్‌కమ్ టు ది జంగిల్' కోసం వర్క్ చేస్తున్నారు.

# ఈ సినిమా నచ్చకుంటే టికెట్ డబ్బులు వెనక్కి అడగొచ్చు: నవీన్ చంద్ర

''నేను చేసే కథలు, పాత్రలు బాగుంటాయని ప్రేక్షకులు మొదటి నుంచి ప్రశంసిస్తున్నారు. ఆ గౌరవానికి బదులుగా ఈ 'లెవెన్' చిత్రాన్ని అందించనున్నా. ఇప్పటి వరకు ఏ థ్రిల్లర్‌లోనూ చూడని ఓ వినూత్నమైన కాన్సెప్ట్ ఈ సినిమాలో ఉంది'' అన్నారు హీరో నవీన్ చంద్ర. ఆయన.. రియా జంటగా నటించిన ఈ తెలుగు, తమిళ ద్విభాషా చిత్రాన్ని లోకేశ్ అజ్ల్స్ తెరకెక్కించారు. ఇది రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా ఈనెల 16న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో ఇటీవల ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. హీరో సందీప్ కిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్ర బృందమంతా దేశం కోసం సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు సెల్యూట్ తెలిపింది. అనంతరం సందీప్ కిషన్ మాట్లాడుతూ.. ''అదృష్టాన్ని కాకుండా కేవలం కష్టాన్ని మాత్రమే నమ్ముకున్న నటుడు నవీన్. ఈ చిత్రంతో తనకు మంచి విజయం దక్కాలని కోరుకుంటున్నా. ట్రైలర్ చూశా. ఆద్యంతం ఆసక్తిరేకెత్తించేలా ఉంది. ఇది కథను నమ్ముకొని చేసిన చిత్రమనిపించింది" అన్నారు.



''ఇది చాలా నిజాయతీతో తీసిన సినిమా. తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుంది" అన్నారు దర్శకుడు లోకేశ్ . హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. "ఇప్పటి వరకు ఈ సినిమా చూసిన వాళ్లంతా బాగుందని మెచ్చుకున్నారు. ఈనెల 15న పెయిడ్ ప్రీమియర్స్ వేయనున్నాం. అవి చూసి ప్రేక్షకులు థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు నేను అక్కడే నిల్చొని ఉంటా. ఒకవేళ మీకు సినిమా నచ్చకపోయి ఉంటే మీ టికెట్ డబ్బులు వెనక్కి అడిగే హక్కు మీకుంది. ఈ సినిమాకి కథే బలం. దీంట్లో ఓ 30నిమిషాలు చాలా బ్రహ్మాండంగా అనిపిస్తాయి.. ఇది తప్పకుండా అందరికీ నచ్చుతుంది'' అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణ కుమార్, రియా, అభిరామి, డి.ఇమాన్, అనిల్ విశ్వనాథ్, రాకేందు మౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఉబ్బసాన్ని విరిచేద్దాం

ఉబ్బసం (ఆస్థమా) మరీ అంత ప్రమాదకరమైందేమీ కాదు. దీనికిప్పుడు సమర్థ చికిత్సలున్నాయి. అయినా ప్రపంచవ్యాప్తంగా ఏటా 4.5 లక్షల మంది దీంతో మరణిస్తుండటం.. వీరిలో దాదాపు సగం మంది (46%) మనదేశానికే చెందినవారు కావటం దురదృష్టకరం. నోటి ద్వారా పీల్చుకునే ఇన్‌హేలర్ మందులను సరిగా వాడుకుంటే ఉబ్బసాన్ని చాలావరకూ అదుపులో ఉంచుకోవచ్చు. రోజువారీ పనులు హాయిగా, ఆనందంగా చేసుకోవచ్చు. మరణాలను దాదాపు పూర్తిగా అరికట్టొచ్చు. అందుకే 'ఇన్‌హేలర్ చికిత్సలను అందరికీ అందుబాటులోకి తేవాలి' అని ప్రపంచ ఆస్థమా దినం నినదిస్తోంది.



ఆస్థమా శిశువుల దగ్గరి నుంచి పండు ముదుసలి వరకూ ఎవరికైనా రావొచ్చు. ఇదో దీర్ఘకాల జబ్బు. ప్రత్యేకించి ఊపిరితిత్తుల్లోని గాలిగొట్టాల సమస్య. మనం దుమ్ము, ధూళిలోకి వెళ్లినప్పుడు దగ్గు రావటం మామూలే. అయితే ఆస్థమా వచ్చే స్వభావం (అటోపీ) గలవారికి ఇలాంటి చిన్న విషయాలే పెను సమస్యగా మారతాయి. లోపల అలర్జీ ప్రేరేపితమై గాలిగొట్టాలు అతిగా స్పందిస్తాయి. ఇదే ఉబ్బసానికి మూలం. దీంతో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) మొదలై.. గాలిగొట్టాల గోడలు ఉబ్బి, లోపలి మార్గం సన్నబడుతుంది. మరోవైపు జిగురుద్రవం ఉత్పత్తి ఎక్కువై, లోపలే చిక్కుకుంటుంది. ఫలితంగా శ్వాస తీసుకోవటం, వదలటం కష్టమైపోతుంది. దగ్గు, ఆయాసం, పిల్లికూతల వంటి లక్షణాలు తలెత్తుతాయి.

### ఇన్‌హేలర్ల అండ

ఉబ్బసం లక్షణాలు కొందరిలో కొద్దిసేపే ఉండొచ్చు. ఒకట్రెండు లక్షణాలే ఉండొచ్చు. కొందరికి ప్రత్యేకించి కొన్ని సమయాల్లోనే తలెత్తొచ్చు. ఎప్పుడెలా మొదలైనా తీవ్ర అసౌకర్యం కలిగిస్తాయి. నిద్ర సరిగా పట్టకపోవటం, పగటిపూట అలసట, ఏకాగ్రత కొరవడటం మూలంగా పిల్లల్లో చదువులు దెబ్బతినొచ్చు. పెద్దవారిలో ఉద్యోగాలు, పనులకు, వ్యాపారాలకు ఆటంకం కలగొచ్చు. సమస్య మరీ తీవ్రమైతే ఆసుపత్రిలో చేర్చి, చికిత్స చేయాల్సి రావొచ్చు. కొందరికిది ప్రాణాంతకంగానూ పరిణమించొచ్చు. ఇక్కడే ఇన్‌హేలర్ చికిత్సలు సంజీవనిగా ఆదుకుంటున్నాయి. వీటిల్లోని బ్రాంకోడైలేటర్ (రిలీవర్) ఉన్నట్టుండి ఆస్థమా ఉద్ధృతం కాకుండా చూడటానికి, లక్షణాలు సత్వరం ఉపశమించటానికి తోడ్పడతాయి. కార్టికోస్టెరాయిడ్ మందేమో (కంట్రోలర్) వాపు ప్రక్రియను అదుపులో పెడుతూ ఆస్థమా దీర్ఘకాలం నియంత్రణలో ఉండటానికి తోడ్పడుతుంది. ఇలా జబ్బు తగ్గటానికి, పనులకు ఆటంకం కలగకుండా చూసుకోవటానికి, మరణాలను నివారించటానికి ఇన్‌హేలర్లు ఎంతగానో దోహదం చేస్తాయి. కాకపోతే వీటిని సరిగ్గా వాడుకోవటం, అపోహలు తొలగించుకోవటం చాలా ముఖ్యం.

### అపోహలు వద్దే వద్దు

ఇన్‌హేలర్ల మీద మనదగ్గర అపోహలు, భయాలు నెలకొని ఉన్నాయి. వీటిని తొలగించుకోవటం తప్పనిసరి.

ఇన్‌హేలర్లను చివరి దశలోనే వాడతారనేది కొందరి అపోహ. ఇది నిజం కాదు. జబ్బు నిర్ధరణ అయినప్పటి నుంచే వీటి వాడకం మొదలెట్టాలి.

ఇన్‌హేలర్లు అలవాటవుతాయనేది మరొక అపోహ. వీటిల్లో మాదకద్రవ్యాలేవీ ఉండవు. శరీరానికి మేలు చేసే మందులే ఉంటాయి. ఇవేవీ వ్యసనానికి దారితీయవు. కాబట్టి భయాలు అక్కర్లేదు. సిగరెట్లు కాల్చటం వంటి దురలవాట్లు హాని చేస్తాయే గానీ వ్యాయామం లాంటి అలవాట్లు మంచే చేస్తాయి కదా. ఇన్‌హేలర్ల వాడకాన్ని మంచి అలవాటుగానే భావించి దీర్ఘకాలం పాటించాలి.

ఎక్కువ ఖర్చవుతుందనేది ఇంకొందరి అభిప్రాయం. కానీ ఆస్థమా నియంత్రణలో లేకపోవటం వల్ల ఒకసారి ఆసుపత్రిలో చేరి, చికిత్స తీసుకోవటానికయ్యే ఖర్చుతో పది సంవత్సరాలకు సరిపడా ఇన్‌హేలర్ మందులు కొనుక్కోవచ్చు. వీటికయ్యే ఖర్చును ఆరోగ్యం మీద పెట్టుబడిగా భావించాలి. ప్రభుత్వాలు కూడా పేదలకు ఉచితంగా అందించే ఏర్పాట్లు చేయాలి.

పిల్లల్లో ఆస్థమా పెద్దయ్యాక అదే తగ్గుతుందని, ఇన్‌హేలర్లు దండగని కొందరు భావిస్తుంటారు. ఇది పెద్ద అపోహ. పరిసరాల్లో అలర్జీ కారకాలు, వీటికి ఎంతవరకు గురవుతున్నామనే దాన్ని బట్టి ఆస్థమా దాడి చేయటం ఆధారపడి ఉంటుంది. కొందరు పిల్లల్లో లక్షణాలు క్రమంగా తగ్గుముఖం పట్టినా నయమైనట్టు కాదు. వయసుతో పాటు ఊపిరితిత్తులు పెరగటం వల్ల జబ్బు తీవ్రత తగ్గుతుండొచ్చు గానీ పూర్తిగా పోయిందనుకోవటం తగదు.

స్టెరాయిడ్ మందులతో పిల్లల్లో ఎదుగుదల తగ్గుతుందనీ కొందరు భయపడుతుంటారు. ఇది తగదు. 800 మైక్రో గ్రాముల కన్నా ఎక్కువ మోతాదులో మందు తీసుకుంటేనే రక్తంలో కలుస్తుంది. కానీ ఇన్‌హేలర్ రూపంలో 200 మైక్రోగ్రాముల మోతాదులోనే మందు తీసుకుంటారు. ఇది ఊపిరితిత్తుల్లోకి వెళ్లి, అక్కడే పనిచేస్తుంది. అక్కడి నుంచే శ్వాస ద్వారా బయటకు వస్తుంది. రక్తంలో కలవదు. కాబట్టి సురక్షితం. ఎలాంటి అనర్థాలూ ఉండవు.

### సరిగ్గా.. విధిగా

రోటాహేలర్, మీటర్ డోస్ ఇన్‌హేలర్, బ్రెత్ యాక్టివేటెడ్ డివైస్.. ఇలా రకరకాల రూపాల్లో ఇన్‌హేలర్లు వస్తున్నాయి. వీటిని సరైన పద్ధతిలో వాడుకోవటం ముఖ్యం. అప్పుడే మందు తగినంత మోతాదులో లోపలికి వెళ్తుంది. కానీ 70% మంది ఇన్‌హేలర్‌ను సరిగా వాడుకోవటం లేదని అనుభవాలు చెబుతున్నాయి. కాబట్టి సరిగ్గా వాడుకోవటం నేర్చుకోవాలి.

ముందు ఇన్‌హేలర్ మూత తీయాలి. తలను కాస్త వెనక్కి వంచి, గట్టిగా శ్వాస తీసుకొని, వదలాలి. నోట్లో పెట్టుకునే భాగాన్ని నాలుక, పళ్ల మధ్యలో పట్టుకోవాలి. మందును వదిలే పైభాగాన్ని కిందికి నొక్కుతూనే నెమ్మదిగా, గాఢంగా శ్వాస తీసుకోవాలి. పది సెకండ్ల పాటు శ్వాసను అలాగే పట్టి ఉంచి, నోటి ద్వారా గాలి వదలాలి. ఇప్పుడు ఇన్‌హేలర్ల డబ్బాల మీద క్యూఆర్ కోడ్ ముద్రిస్తున్నారు. దీన్ని స్కాన్ చేసి, ఎలా వాడుకోవాలో అన్ని భాషల్లో సవివరంగా తెలుసుకోవచ్చు.

పార్కిన్సన్స్ వంటి జబ్బులు గలవారికి, వేళ్లు సరిగా కదిలించలేని వారికి, పిల్లలకు ఇన్‌హేలర్ మీటను నొక్కటం, వెంటనే మందును లోపలికి పీల్చుకోవటం మధ్య సమన్వయం లోపించొచ్చు. ఇలాంటివారికి స్పేసర్, బ్రెత్ యాక్టివేటెడ్ డివైస్‌లు ఉపయోగపడతాయి.

కొందరికి వ్యాయమం చేసినప్పుడు ఆస్థమా రావొచ్చు. ఇలాంటివారు ముందే ఇన్‌హేలర్ వాడుకొని వ్యాయామం చేయాలి.

ఆస్థమా గల గర్భిణులు కూడా డాక్టర్ సూచించినట్టుగా తప్పనిసరిగా ఇన్‌హేలర్లు వాడుకోవాలి.

నోట్లో స్టెరాయిడ్ నిల్వ ఉంటే ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు తలెత్తే ప్రమాదముంది. కాబట్టి ఇన్‌హేలర్‌తో మందును పీల్చుకున్న తర్వాత తప్పనిసరిగా నోటిని నీటితో పుక్కిలించి శుభ్రం చేసుకోవాలి.

పీక్ ఫ్లో పరికరం ఇంట్లో ఉంచుకోవాలి. దీని ద్వారా ఎవరికి వారే జబ్బు నియంత్రణలో ఉందో లేదో పరీక్షించుకోవచ్చు. ఇది ఎంత బలంగా శ్వాస బయటకు వస్తుందో చూపిస్తుంది. రోజూ ఇందులో గాలిని ఊది పరీక్షించుకోవాలి. ఎంత బలంగా ఊదుతున్నారనేది వయసును బట్టి ఆధారపడి ఉంటుంది. ఆకుపచ్చ రంగు వరకూ గాలిని ఊదగలిగితే నార్మల్ అనుకోవచ్చు. అప్పుడు అదే మోతాదులో మందును కొనసాగించొచ్చు. పసుపు లేదా నారింజ రంగు వరకే ఊదితే మందు మోతాదు పెంచుకోవాల్సి ఉంటుంది. అదే ఎరుపు రంగు వరకే ఊదితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలనే అర్థం.

### ఏంటీ వీటి ప్రాధాన్యం?

ఉబ్బసం ఊపిరితిత్తుల సమస్య కాబట్టి నేరుగా అక్కడే ప్రభావం చూపే మందులైతే బాగా ఉపయోగపడతాయి కదా! ఇన్‌హేలర్ల గొప్పతనం ఇదే. గాలిగొట్టాలను విప్పార్చే బ్రాంకో డైలేటర్లు, వాపును తగ్గించే కార్టికోస్టెరాయిడ్ మందులను నోటితో పీల్చుకునే రూపంలో (ఇన్‌హేలర్) తీసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది, అదీ అతి తక్కువ మోతాదులోనే. మాత్రల రూపంలోనైతే ఎక్కువ మోతాదు మందు కావాలి. ఇది జీర్ణమై, రక్తంలోకి.. అక్కడి నుంచి ఊపిరితిత్తుల్లోకి చేరుకోవటానికి ఎక్కువ సమయం పడుతుంది. ఈ క్రమంలో శరీరంలోని ఇతర భాగాల మీదా దుష్ప్రభావం చూపుతుంది. మందు కూడా ఊపిరితిత్తులకు తక్కువగానే చేరుకుంటుంది. అదే ఇన్‌హేలర్ రూపంలోనైతే అతి తక్కువగా.. 200 మైక్రోగ్రాముల మోతాదు మందే సరిపోతుంది. ఊపిరితిత్తుల్లో సమస్య ఉన్నచోటే నేరుగా ప్రభావం చూపటం వల్ల వెంటనే గాలిగొట్టాలు విప్పారతాయి. వాపూ తగ్గుముఖం పడుతుంది. సత్వరం ఉపశమనం లభిస్తుంది.

### రెండూ తప్పనిసరి

చాలామంది రిలీవర్ ఒక్కటే వాడుతుంటారు. ఇవి అప్పటికి ఉపశమనం కలిగిస్తుండొచ్చు గానీ దీర్ఘకాలంలో జబ్బు నియంత్రణలో ఉండటానికి తోడ్పడవు. ఎందుకంటే వాపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతూ వస్తుంటుంది. దీన్ని అదుపులో ఉంచటానికి కంట్రోలర్ తప్పనిసరి. కాబట్టి విధిగా రెండు మందులనూ వాడుకోవాలి. ఇప్పుడు ఇవి రెండూ కలిసి వస్తున్నాయి కూడా. కొన్నింటిలో యాంటీకోలినెర్జిక్ అనే ఇంకో మందునూ కలుపుతున్నారు. ఆస్థమా బాధితుల్లో కొందరికి ఇదీ అవసరమవుతుంది.

# శుభ్రం శుభ్రం పేగులు స్వచ్ఛం



జీర్ణకోశ వ్యవస్థ బాగుంటేనే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. తిన్న ఆహారం జీర్ణం కావటం, పోషకాలను గ్రహించుకోవటం, మలినాలను బయటకు పంపటంలో జీర్ణాశయం, చిన్న, పెద్ద పేగులే కీలక పాత్ర పోషిస్తాయి మరి. ఏది పడితే అది తినటం, మానసిక ఒత్తిడి, బద్ధకం వంటివి పొట్టలో వ్యర్థాలు పోగుపడేలా చేస్తాయి. ఫలితంగా కడుపుబ్బరం, అజీర్ణం, మలబద్ధకం వంటివి తలెత్తుతుంటాయి. మంచి విషయం ఏంటంటే- తేలికైన, సహజ అలవాట్లతోనే జీర్ణాశయాన్ని, పేగులను శుభ్రంగా ఉంచుకునే వీలుండటం. అవేంటో చూద్దాం.

### గోరువెచ్చటి నీరు, నిమ్మరసం

గోరువెచ్చటి నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగటం ద్వారా రోజును ఆరంభించొచ్చు. ఇది కాలేయాన్ని ఉత్తేజితం చేసి, పైత్యరసం విడుదలను ప్రేరేపిస్తుంది. దీంతో తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. పేగుల్లోంచి వ్యర్థాలు, విషతుల్యాలు తేలికగా బయటకు వెళతాయి. జీవక్రియలు పుంజుకోవటం వల్ల శరీరానికి మరింత శక్తి లభిస్తుంది. గోరువెచ్చటి నీటిలో నిమ్మరసంతో పాటు కాసింత సైంధవ లవణాన్నీ కలిపితే ఇంకాస్త ఎక్కువగా పేగులు శుభ్రపడే వీలుంది.

### రోజంతా నీరు

ఒంట్లో నీటిశాతం తగ్గకుండా చూసుకోవటం ముఖ్యం. జీర్ణకోశం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండటానికిది తప్పనిసరి. మలం మృదువుగా ఉండేలా, అది పేగుల్లోంచి తేలికగా ముందుకు కదలటానికి నీరు తోడ్పడుతుంది. కాబట్టి రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తాగాలి. దాహం వేసినప్పుడే కాకుండా రోజంతా అప్పుడప్పుడూ గొంతు తడుపుకోవాలి. నీటిలో దోసకాయ ముక్కలు, పుదీనా, అల్లం ముక్కలూ కలిపితే ఇంకా మంచిది. ఇవి జీర్ణకోశ వ్యవస్థను ఉపశమింపజేస్తాయి.

### పీచు పదార్థాలు తగినంత

జీర్ణాశయం, పేగులు శుభ్రంగా ఉండటంలో పీచును మించింది లేదని చెప్పుకోవచ్చు. ఇది మలం ఏర్పడేలా చేయటంతో పాటు దాన్ని జీర్ణకోశ వ్యవస్థలో తేలికగా కదిలిస్తుంది. విసర్జన సాఫీగా అయ్యేలా చూడటం ద్వారా మలబద్ధకాన్ని నివారిస్తుంది. యాపిల్, జామ, బత్తాయి, నారింజ, బొప్పాయి, అరటి వంటి పండ్లు.. పాలకూర, తోటకూర, క్యారెట్లు, గోబీపువ్వు, చిక్కుళ్లు, క్యాబేజీ వంటి ఆకుకూరలు, కూరగాయలు.. కందులు, పెసర్లు, మినుములు, శనగలు, ఉలవల వంటి పప్పులు.. దంపుడు బియ్యం, ఓట్స్, క్వినోవా వంటి నిండుగింజ ధాన్యాలు.. ఇవన్నీ పీచుతో కూడినవే. మెంతుల్లోనూ పీచు దండిగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారించటంతో పాటు పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధినీ ప్రోత్సహిస్తుంది.

### బ్యాక్టీరియా వృద్ధి కారకాలు

పేగుల్లో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసే ప్రొబయాటిక్స్ తీసుకోవటం మరో మంచి మార్గం. వీటిల్లో బ్యాక్టీరియా సజీవంగా ఉంటుంది. ఇవి చెడు, మంచి బ్యాక్టీరియా మధ్య సమతుల్యత దెబ్బతినకుండా చూడటం ద్వారా జీర్ణకోశాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. జీర్ణక్రియ మెరుగ్గా సాగటానికి, పోషకాలను శరీరం బాగా గ్రహించుకునేలా చూడటానికి, హానికర బ్యాక్టీరియా పేగుల్లోంచి బయటకు వెళ్లిపోవటానికి తోడ్పడతాయి. కాబట్టి సజీవ బ్యాక్టీరియాతో కూడిన పెరుగు, మజ్జిగ వంటివి తరచూ తీసుకోవాలి. ఇడ్లీ, దోశ, పచ్చళ్లు, పన్నీరు, కంజి, ఢోక్లా వంటివీ మంచి ప్రొబయాటిక్స్‌గా ఉపయోగపడతాయి. బ్యాక్టీరియా వృద్ధి కావటానికి తోడ్పడే అరటి, వెల్లుల్లి, ఉల్లిగడ్డ వంటి వాటితో కూడా వీటిని తీసుకుంటే మరింత మేలు కలుగుతుంది.

### ఔషధ తేనీరు

పుదీనా, అల్లం వంటి ఔషధ గుణాలతో కూడిన దినుసులతో చేసుకునే తేనీరూ బాగా ఉపయోగ పడుతుంది. ఇది జీర్ణకోశ వ్యవస్థకు ఉపశమనం కలిగించటం ద్వారా శుభ్రంగా ఉంచుతాయి. విషతుల్యాలు బయటకు వెళ్లేలా చేస్తాయి. వాపు ప్రక్రియనూ అదుపులో ఉంచుతాయి. నీటిలో కాస్త పుదీనా ఆకులు వేసి, మరిగించి తేనీరులా తాగితే కడుపుబ్బరం, అజీర్ణం తగ్గుముఖం పడతాయి. అల్లం తేనీరు జీర్ణక్రియను ఉద్దీప్తం చేస్తుంది. వాపును నియంత్రించే కారకాలను ప్రోత్సహిస్తుంది. ఇలా తేనీరుగా తీసుకోదగిన ఓషధులు చాలానే ఉన్నాయి. వీటిని భోజనం చేసిన తర్వాత తాగితే జీర్ణశక్తి పెంపొందటంతో పాటు పెద్దపేగూ శుభ్రపడుతుంది.

### బద్ధకం వీడాలి

శరీరం ఫిట్‌గా ఉండటం అందం, ఆరోగ్యానికే కాదు.. పేగులు సజావుగా పనిచేయటానికీ వ్యాయామం తోడ్పడుతుంది. కాబట్టి బద్ధకాన్ని విడిచిపెట్టి శారీరక శ్రమ చేయటం మంచిది. వ్యాయామంతో పేగుల్లోని కండరాల సహజ కదలికలు మెరుగవుతాయి. దీంతో మల విసర్జన సాఫీగా అవుతుంది. ఫలితంగా వ్యర్థాలు, విషతుల్యాలు పోగుపడటం తగ్గుతుంది. ముందుకు వంగే, పక్కలకు తిరుగుతూ చేసే యోగాసనాలు కడుపులోని పేగులను సున్నితంగా మర్దన చేస్తాయి. నడక, పరుగు, సైకిల్ తొక్కటం వంటివి రక్త ప్రసరణ పుంజుకోవటానికి.. బరువులు ఎత్తటం, మెట్లు ఎక్కటం వంటివి జీవక్రియలు పుంజుకోవటానికి తోడ్పడతాయి. రోజుకు కనీసం 30 నిమిషాల సేపు వ్యాయామం చేసినా జీర్ణకోశ వ్యవస్థ మెరుగవుతుంది. సహజంగా పేగులు శుభ్రపడే ప్రక్రియ ఉత్తేజితమవుతుంది.


### చిట్కాల మేలు

మరింత ఎక్కువగా పేగులను శుభ్రం చేసుకోవాలంటే కొన్ని సహజ చిట్కాలు పాటించొచ్చు. ఉదాహరణకు- గ్లాసు నీరు లేదా పండ్ల రసంలో చెంచాడు ఇసబ్‌గోల్ పొట్టు (సిలియం హస్క్) కలిపి తాగొచ్చు. ఇది విరేచనం సాఫీగా అయ్యేలా చేయటం ద్వారా పేగులను శుభ్రం చేస్తుంది. విషతుల్యాలు పోగుపడకుండా నివారిస్తుంది. అవిసె గింజలు కూడా మేలు చేసేవే.

జంక్‌ఫుడ్, వేపుళ్లు, మిఠాయిలు, తీపి పానీయాలు, మద్యం వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇవి ఒంట్లోంచి విషతుల్యాలు బయటకు వెళ్లకుండా అడ్డుకుంటాయని గుర్తించాలి.

# కుంగుబాటుకు కొత్త శబ్ద చికిత్స

కుంగుబాటు, ఆందోళన, గాయాల అనంతరం తలెత్తే ఒత్తిడి (పీటీఎస్‌డీ) వంటి సమస్యలకు వినూత్న శబ్ద తరంగ చికిత్స బాగా తోడ్పడుతున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ అధ్యయనంలో వెల్లడైంది. కుంగుబాటు, ఆందోళన, మూడ్ మారటం వంటి సమస్యలు గలవారిలో మెదడులోని అమిగ్దల అనే భాగం అతిగా ప్రేరేపితమవుతుంటుంది. శస్త్రచికిత్స, మందులతో పనిలేకుండా దీన్ని శబ్ద తరంగాలతో శాంతింపజేస్తే? కొత్త చికిత్సలో ఇదే కీలకాంశం. ఇందులో తలకు ఎలాంటి కోత పెట్టకుండా, చిన్న పరికరంతో పైనుంచే తక్కువ తీవ్రతతో కూడిన అల్ట్రాసౌండ్ తరంగాలను మెదడులోకి పంపిస్తారు. ఇవి అమిగ్దల భాగాన్ని చేరుకొని, అతిగా ప్రేరేపితం కాకుండా నిలువరిస్తాయి. ఈ చికిత్స తీసుకున్నవారిలో కేవలం మూడు వారాల్లోనే లక్షణాలు తగ్గుముఖం పట్టాయని అధ్యయనానికి నేతృత్వం వహించిన గ్రెగరీ ఫొంజో చెబుతున్నారు. మందులు, శస్త్రచికిత్స పద్ధతులేవీ లేకుండా తొలిసారిగా మెదడు పనితీరును నేరుగా మార్చగలిగామని వివరిస్తున్నారు. ఈ పరిజ్ఞానం మానసిక చికిత్సలో కొత్త మార్గాలను తెరచిందని, సంప్రదాయ చికిత్సలు పనిచేయనివారికి మంచి ఉపశమనం కలిగించగలదని ఆశిస్తున్నారు.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy